ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..
14.6.2025
శనివారం Saturday
సంపుటి (volume): 1
సంచిక (Issue): 16
పేజీలు : 8
Pages : 8
వెల రూ. 2.00
Published from : Hyderabad
Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789

త్వరలో నోటిఫికేషన్ జారీ చేస్తాం

# వచ్చే జూలైలో 'పంచాయతీ'!

**సర్పంచ్ ఎన్నికలపై మంత్రి సీతక్క క్లారిటీ!**

ఎన్నికల ప్రక్రియ ఆలోపే పూర్తి.. ముహూర్తం కూడా ఫిక్స్..

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి

మహబూబాబాద్‌లో వెల్లడి



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి రాజుకుంది.! జూలైలో సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని మంత్రి సీతక్క ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ పంచాయతీలను కైవసం చేసుకోవడానికి సమాయత్తమవుతున్నారు. ఎన్నికల సంఘం కసరత్తులు చేస్తుండగా, పంచాయతీ కార్యదర్శుల సమస్యలు ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగిస్తాయా.? అనేది చూడాలి. ఈ ఎన్నికలు గ్రామీణ రాజకీయాల్లో ఎలాంటి మార్పులు తెస్తాయో వేచి చూడాల్సిందే. 05



# చలించిపోయా!

## పెను విషాదం.. విమాన ప్రమాదం

బాధిత కుటుంబాల బాధ భరించలేనిది

విమాన ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మోదీ

ఆస్పత్రిలో క్షతగాత్రులకు ప్రధాని పరామర్శ

అహ్మదాబాద్ ఎయిర్ పోర్టులో అధికారులతో సమీక్ష



04

గుజరాత్ అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన ఊహకందని ఉప్పెనలా పెనువిషాదంగా అవతరించిందని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బాధిత కుటుంబాల బాధ భరించలేనిదని విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం అహ్మదాబాద్ ప్రమాద ఘటనా స్థలానికి చేరుకుని అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ఎయిర్ పోర్టులో ఉన్నతాధికారుల తో సమీక్ష నిర్వ హించారు.

# విద్యాప్రమాణాల పెంపే ప్రధాన లక్ష్యం



**ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం**

అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం రేవంత్




04

## బోయింగ్ విమానాల్లో భద్రతా తనిఖీలు

పరిశీలించి సమగ్రనివేదిక ఇవ్వండి

ఎయిర్ ఇండియాకు డిజిసిఎ ఆదేశాలు

# ఏసీబీ కేసుల్లో నిజాలు తేలుద్దామా

**లై డిటెక్టర్ పరీక్షకు సీఎం రేవంత్ సిద్ధమా**

**ఎక్స్ వేదికగా సవాల్ విసిరిన బీఆర్ఎస్ నేత కేటీఆర్**

**హైదరాబాద్, జూన్13 :** సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైరయ్యారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రి ప్రజల దృష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నాడు.. రోజుకో కుట్ర చేస్తున్నాడు.. ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గత బీఆర్ఎస్

మిగతా 2 లో

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

కక్షసాధింపు చర్యగా కవిత విమర్శలు





03

# రైతుభరోసా ఆగదు


రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి

కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన రేవంత్ రెడ్డి

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది

ఖమ్మం పర్యటనలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు.



04

## ఇరాన్‌పై ఇజ్రాయిల్ బాంబుల వర్షం

మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి మృతి

ఇరాన్ అణు శాస్త్రవేత్తలు కూడా మరణించినట్లు వెల్లడి



## నగరంలో పలుచోట్ల వర్షం

చురుకుగా కదులుతున్న రుతుపవనాలు

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి సూచన

02

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఏసీబీ కేసుల్లో నిజాలు తేలుద్దామా

మొదటి పేజీ తరువాయి



ప్రభుత్వం, బ్యాంకు ద్వారా పంపిన 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్ లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఏసీబీ నోటీసులు పంపాడు. చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఏసీబీ విచారణకు హాజరవడంతోపాటు-.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని మాటిస్తున్నాను. అయితే, పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఏసీబీ పరిధిలో పెండింగ్‌లో ఉంది. ఇద్దరిపై కూడా ఏసీబీ కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్ము, ధైర్యం ఈ పిరికి ముఖ్యమంత్రికి ఉన్నదా? అని ప్రశ్నించారు. ఓవైపు మీ దివాళాకోరు విధానాలతో రాష్ట్ర ఖజానా ఖాళీ అని ఓ ముఖ్యమంత్రిగా నిస్సిగ్గుగా మీ అసమర్థతను చాటుకుంటున్న ఈ తరుణంలో.. విచారణల కోసం ప్రజాధనాన్ని వృధా చేయడం మానుకుని, వెంటనే లై డిటెక్టర్ టెస్టుకు సీఎం రేవంత్ సిద్ధం

కావాలని పేర్కొన్నారు. కేటీఆర్‌కు తాజాగా ఏసీబీ నోటీ-సులు జారీ చేసింది. ఫార్ములా ఈ కారు రేసు కేసులో జూన్ 16న విచారణకు హాజరు కావాలంటూ నోటీసుల్లో పేర్కొంది. ఆ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌పై దుయ్యబట్టారు.

# 16న విచారణకు రండి

## కేటీఆర్‌కు మరోమారు ఏసిబి నోటీసులు

**హైదరాబాద్,జూన్ 13 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోమారు నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న సోమవారం ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీ-ఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

# కేటీఆర్‌కు ఎసిబి నోటీసులు

## కక్షసాధింపు చర్య అని కవిత విమర్శలు



**హైదరాబాద్,జూన్ 13 :** ఫార్ములా-ఈ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మ-రోసారి నోటీసులు జారీ చేయడాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఖండించారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే మా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. కాంగ్రెస్ సర్కార్ మళ్లీ నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతాం అని పేర్కొన్నారు. ఫార్ములా ఈ కేసులో ఈనెల 16న విచారణకు రావాలని అవినీతి నిరోధక శా(ఏసీబీ) మరోసారి కేటీ-ఆర్‌కు నోటీ-సులు జారీ చేసింది. మే 26నే ఈ కేసులో విచారణకు హాజరు కావాలని గతంలో ఏసీబీ నోటీ-సులు ఇచ్చింది. విదేశీ పర్యటన షెడ్యూల్ ఉందని.. తిరిగి వచ్చాక హాజరవుతానని కేటీ-ఆర్ సమాధానం ఇచ్చారు. దీంతో తాజాగా ఇప్పుడు విచారణకు హాజరు కావాలని కేటీ-ఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు ఇచ్చింది.

# సత్యనారాయణ వ్రత టిక్కెట్ల ధర 200 పెంపు

## యాదగిరిగుట్ట ఈవో వెంకట్‌రావు ఉత్తర్వులు



**యాదగిరిగుట్ట,జూన్ 13 :** ప్రఖ్యాత పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామిని దర్శనం కోసం నిత్యం వేల మంది భక్తులు తరలి వస్తుంటారు. ఇక, పండుగలు, ప్రత్యేక పర్వదినాలు, వారాంతాల్లో యాదగిరిగుట్టలో రద్దీ భారీగా ఉంటుంది. అయితే, యాదాద్రి ఆలయానికి వచ్చే భక్తుల్లో ఎక్కువ మంది ఇక్కడ సత్యనారాయణ స్వామి వ్రతం చేయించుకోవడానికి ఆసక్తి చూపిస్తారు. ఈ క్రమంలో ఆలయ దేవస్థానం అధికారులు నరసింహస్వామి భక్తులకు షాక్ ఇచ్చారు. వ్రతం టికెట్ ధరను భారీగా పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. యాదగిరిగుట్ట దేవాలయంలో నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతం టికెట్ ధరలను పెంచుతూ ఈవో వెంకట్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు యాదాద్రిలో వ్రతం టికెట్ ధర రూ. 800గా ఉండగా.. దాన్ని ఇప్పుడు రూ. 1000కి పెంచారు. సత్యనారాయణ స్వామి వ్రతం విషయానికి వస్తే.. అన్నవరం తర్వాత ఎక్కువగా యాదగిరిగుట్టలోనే వ్రతాలు చేయించుకుంటారు. ఇప్పుడీ టికెట్ రేటు పెంచడంపై భక్తులు ఆగ్రహంచెందారు. ఇప్పటివరకు టికెట్ తీసుకుంటే.. భక్తులకు పూజా సామగ్రిని ఇచ్చేవారు.. ఇక, ఇప్పటి నుంచి ఈ టికెట్ మీద భక్తులకు పూజ సామగ్రితో పాటుగా స్వామివారి శేష వస్త్రాలు అలాగే, సత్యనారాయణస్వామి విగ్రహ ప్రతిమ కూడా అందజేయనున్నారు. పెరిగిన టికెట్ ధరలు వెంటనే అమల్లోకి రానున్నాయి.

# విద్యాప్రమాణాల పెంపే ప్రధాన లక్ష్యం



మొదటి పేజీ తరువాయి

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సీఎం రేవంత్ సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యా శాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్దీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కూ ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు- కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు- బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అందరికీ విద్యనుచేరువ చేయాలన్న లక్ష్యంతో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు- నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్లలో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

### 9 ఏళ్ల క్రితం కేసు కొట్టేయండి

తొమ్మిదేళ్ల క్రితం గచ్చిబౌలి పీఎస్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. తొమ్మిదేళ్ల క్రితం గోపన్‌పల్లిలోని వివాదాస్పద భూమిలో ఉన్న సొసైటీ- గదిని జేసీబీతో కూల్చివేశారని, కులం పేరుతో దూషించారని రేవంత్‌రెడ్డితో పాటు- ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మణ్‌పై పెద్ది రాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. దీనిపై అప్పట్లో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై పెద్దిరాజుకు నోటీ-సులు జారీ చేసిన హైకోర్టు.. తదుపరి విచారణను ఈనెల 20కి వాయిదా వేసింది.

### సిఎం రేవంత్‌ను కలిసిన సిపిఆర్‌వో మల్సూర్

సిఎం రేవంత్ రెడ్డికి కొత్తగా సీపీఆర్వో గా గుర్రం మల్సూర్ నియమితులయ్యారు. గతంలో అనేక కీలక పదవులు నిర్వహించిన మల్సూర్ నాటి కేంద్రమంత్రి వేణుగోపాలాచారి వ్వద పిఎస్‌గా కూడా పని చేశారు. తనను సిపిఆర్‌వోగా నియమించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం మల్సూర్‌ను అభినందించారు. ఇప్పటి వరకు సిపిఆర్‌వోగా పనిచేసిన అయోధ్యారెడ్డి సమాచార కమిషనర్‌గా నియమితులయ్యారు.



# సీఎంను కలిసిన కొత్త మంత్రులు

## అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిల కృతజ్ఞతలు


మాదిగ సామాజిక వర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు సిఎం రేవంత్‌ను కలిసిన పలువురు కృతజ్ఞతలుతెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఆ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవలి మంత్రివర్గ విస్తరణలో అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలకు చోటు దక్కింది. అలాగే శాఖలను కూడా కేటాయించారు.

# నగరంలో పలుచోట్ల వర్షం

## చురుకుగా కదులుతున్న రుతుపవనాలు

## అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి సూచన

**హైదరాబాద్,జూన్ 13 :** నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం భారీ వర్షం కురిసింది. దీంతో వాహనాలపై వెళ్తున్న వాహనదారులు తడిసి ముద్దయ్యారు. నగరంలోని బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్ బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణగూడ, లక్డీకాపుల్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై వరద చేరడంతో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నైరుతి రుతుపవనాలు మరింత విస్తరించడంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి.. దీని ప్రభావంతో రాష్ట్రంలో ఐదు రోజులపాటు- మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ విభాగం వెల్లడించింది. దక్షిణ, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురవచ్చని.. గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని తెలిపింది. ఇవాళ ఉమ్మడి మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండతో పాటు- వికారాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. రుతుపవనాల ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం కురిసింది. ఈ ఏడాది రాష్ట్రంలో సాధారణ కంటే ఎక్కువ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో గోదావరి కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల్లో వీలైనంత వరకు ప్రాణ, ఆస్థి, ఆర్థిక నష్టం జరగకుండా ఇప్పటి నుండే పకడ్బందీ చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి, కృష్ణా నదీ పరీవాహక ప్రాంతా ల్లో వరద నిర్వహణపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల నష్టం జరిగిన తర్వాత స్పందించే దానికంటే నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. హైదరాబాద్ తరహాలోనే రాష్ట్ర స్థాయిలో ప్రధానంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టాల్సిన చర్య లు, విపత్తుల నిర్వహణా విభాగం బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై హైడ్రా కమిషనర్, అగ్నిమాపక డిజీ, విపత్తుల నిర్వహణ కమిషనర్, కమాండ్ కంట్రోల్ సెంట ర్ డైరెక్టర్, నీటిపారుదల, ఆర్ అండ్ బి, ఆరోగ్య శాఖల కమిషనర్లతో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ- వారం రోజుల్లో నివేదిక ఇస్తుందని కమిటీ- నివేదిక ప్రకారం చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.



# బీఆర్ఎస్ చేసిన తప్పులను మీరు చేయకండి

## కాంగ్రెస్ ప్రభుత్వానికి కూనంనేని సలహా



**సిద్దిపేట,జూన్ 13 :** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంపన్నమైన తెలంగాణ రాష్ట్రాన్ని కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి అప్పుల రాష్ట్రంగా మార్చారని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. తెలంగాణలో కాళేశ్వరంపై విచారణ జరుగుతోందని అన్నారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో ఇంజనీర్స్‌దే పాత్ర ఉందని తమకు ఏం తెలియదని అనడం సరికాదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చలేక కుంగిపోతోందని విమర్శించారు. బీఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయొద్దని కూనంనేని సాంబశివరావు కోరారు. సిద్దిపేట మాజీ ఎమ్మెల్యే ఎడ్ల గురువారెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా చాలా అంశాలపై చర్చ జరుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రజలకు హామీలు నెరవేరుస్తామని పార్టీలు మభ్య పెట్టవద్దని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రుణమాఫీ పూర్తిగా ఇచ్చినట్లు చెబుతూ చేతులు ఎత్తేస్తున్నారని మండిపడ్డారు. జర్నలిస్టుల కోసం ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ఎయిర్ ఇండియా ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై కేంద్రం ప్రభుత్వం పెయిల్ అయిందని విమర్శించారు. మాజీ సీఎం ఈ ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని అన్నారు. ఆర్థికంగా జర్మనీని దాటినట్లు- చెబుతూ కేంద్రం అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతోందని ధ్వజమెత్తారు. అనేక మంది చాలీచాలని జీతాలతో అర్ధాకలితో చాలామంది ఉన్నారని చెప్పారు. విద్య, వైద్యపరంగా మనం 126వ స్థానంలో ఉన్నామని కూనంనేని సాంబశివరావు వివరించారు. ప్రజలను చైతన్యం చేయడంలో సీపీఐ తన కర్తవ్యాన్ని నిర్వహిస్తోందని ఉద్ఘాటించారు. డిసెంబర్ 26వ తేదీన ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాలను 5లక్షల మందితో నిర్వహిస్తామని ప్రకటించారు. కేందప్రభుత్వం ఉగ్రవాదులతో చర్చల కోసం సిద్ధంగా ఉన్నది కానీ నక్సలైట్లతో చర్చలకి ఎందుకు ముందుకు రావడం లేదని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రశ్నల వర్షం కురిపించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం 14 జూన్ 2025 హైదరాబాద్



# ఆర్థిక పరిస్థితి ఎలా ఉన్నా రైతుభరోసా ఆగదు

**రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి**
**కులగణన చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిన రేవంత్ రెడ్డి**
**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుంది**
**ఖమ్మం పర్యటనలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం,జూన్13 :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా రైతు భరోసా విషయంలో వెనుకడుగు వేయబోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరేలా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రచారం చేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు. రేగులచలక, కోయచెలక గ్రామాల్లో సీసీ రోడ్లు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రఘునాథపాలెం మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తుమ్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కులగణన చేసిన దమ్మున్న నాయకుడు రేవంత్‌రెడ్డి అని అభివర్ణించారు. దేశమంతా పాదయాత్ర చేసి కులగణనకు ఆలోచన చేసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని ఉద్ఘాటించారు. దివంగత ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పాలనలో దేశమంతా రూ. 70 వేల కోట్లు రుణమాఫీ చేస్తే.. తెలంగాణలో రూ. 21 వేల కోట్లు- రుణమాఫీ చేశారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తుచేశారు. ఇతర జిల్లాల వారు ఖమ్మంలో నివసించాలనే ఆలోచనలు వచ్చేలా ఖమ్మం నగరాభివృద్ధి జరుగుతోందని తెలిపారు.



అధికార పార్టీ వారు సర్పంచ్‌లు.. ఎంపీటీసీ జెడ్పీటీసీలుగా ఎన్నికైతే ప్రజలకు చేరువ కావొచ్చని మంత్రి చెప్పారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడం తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. రైతు సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని చెప్పారు. పనిచేసే కార్యకర్తలకు పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని అన్నారు. ప్రజాభిమానం ఉంటే పదవులు అవే దక్కుతాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతుల రుణభారం తగ్గించేందుకు పాత రుణాల మాఫీ పూర్తయ్యిందని మంత్రి తెలిపారు. రైతు బంధు పేరుతో గతంలో అన్ని పథకాలు ఆపేశారు. కానీ ఇప్పుడు అన్నింటినీ ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ వస్తున్నాం. ఇప్పటి వరకు రైతుల ఖాతాల్లోకి నేరుగా వెళ్లింది రూ.36,000 కోట్లని వెల్లడించారు. విత్తనాల విషయంలో నకిలీ విత్తనాలను అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నకిలీ విత్తనాల విషయంలో పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల విషయంలో షిప్ రాకపోవడం వల్ల ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. అన్ని జబ్బులకూ కారణం యూరియా. కేంద్రానికి కూడా సలహా ఇచ్చాను. యూరియా తగ్గిస్తే మన పంటలకు ప్రపంచ మార్కెట్ లో విలువ పెరుగుతుందని అన్నారు. డ్రై ల్యాండ్ పంటలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్టు-, గతంలో ఇచ్చినట్లే ఇప్పుడు కూడా మద్దతు ఇస్తామని చెప్పారు. తోటలు వేసిన రైతులకు కూడా రైతు భరోసా ఇచ్చే యోచనలో ఉన్నామన్నారు. పెంచిన మద్దతు మొత్తం రూ.6,000. మునుపు రూ.5,000 ఇస్తే, ఇప్పుడు పెంచాం అని తెలిపారు. పామాయిల్ ఉత్పత్తిపై ప్రాముఖ్యత పెరుగుతోంది. కొణిజర్లలో రిఫైనరీ, సీడ్ గార్డెన్ ఏర్పాటు- అవుతుంది. ఇది దేశంలో ఎక్కడా లేనిది. వచ్చే సీజన్‌కు వెంసూర్, కొణిజర్ల ఫ్యాక్టరీలు సిద్ధం చేస్తాం అని వెల్లడించారు. తెలంగాణలో మినిమం గ్యారెంటీ-ప్రైస్ ఉండాలని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి ప్రధానిని కలిసి ఒత్తిడి తీసుకురాగలమని భావిస్తున్నాం అని తెలిపారు. తెలంగాణ వరి ఉత్పత్తిలో టాప్ లో ఉందని గుర్తుచేశారు. కాళేశ్వరంపై ఈటల రాజేందర్ ఆరోపణలపై స్పందిస్తూ, కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రజాధనం దుర్వినియోగం కాకూడదు, కానీ అభివృద్ధి జరగాలని అన్నారు. అలాగే మార్కెట్ చైర్మన్ నియామకం ఎమ్మెల్యే పరిధిలో జరిగిందని పేర్కొన్నారు.

## మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్

**అమృత సంకల్ప్ క్లినిక్ ప్రారంభించిన కెటిఆర్**

**హైదరాబాద్,జూన్ 13 :** మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్ సరైన మార్గమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లో అమృత సంకల్ప్ పేరుతో ఏర్పాటు చేసిన క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మానసిక అనారోగ్యాన్ని కేవలం అనారోగ్య సమస్యగా మాత్రమే కాదని, వెల్‌నెస్ లెన్స్ ద్వారా కూడా చూడాలని అన్నారు. ఈ మార్పునకు నాయకత్వం వహించడానికి డాక్టర్ సురేంద్ర ముందుకు రావడం ప్రశంస నీయమని కొనియాడారు. దీర్ఘకాలిక భావోద్వేగ స్థితిస్థాపకతను పెంపొందించడంతో పాటు- మానసిక అనారోగ్యానికి చికిత్స చేసే క్లినిక్ సమగ్ర విధానాన్ని ఆయన ప్రశంసించారు. మీ క్లినిక్ పిల్లలు, పెద్దలు, వృద్ధులకు క్రమబద్ధమైన సంరక్షణను అందిస్తుందని పేర్కొన్నారు. దీంతో ఒత్తిడి, ఆందోళన, నిరాశ, సంబంధ సమస్యలు, ఓసీడీ, వ్యసనంతో పాటు- మరింత తీవ్రమైన పరిస్థితులతో సహా విస్తృతశ్రేణి సమస్యలను పరిష్కరిస్తుందని అన్నారు. మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యంతో పాటు- ముఖ్యమైనదని కేటీ-ఆర్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవనశైలి వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు- మానసిక ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమైనదిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడుతోంది. కేవలం శారీరక బాధలు మాత్రమే కాకుండా, మానసిక రుగ్మతలు, సమస్యల విషయంలో కూడా ప్రజలు అవసరమైన వైద్యుల సహాయాన్ని పొందాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సందర్భంలో ఈ రోజు ప్రారంభించిన ఈ తరహా సౌకర్యాలు అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అనేక మానసిక సమస్యలను తల్లిదండ్రులకు, స్నేహితులకు చెప్పుకునే పరిస్థితి లేకపోవడం వల్ల... మానసిక నిపుణులు, మానసిక వైద్యుల సహకారంతో స్వాంతన పొందే అవకాశం కలుగుతుంది. మానసిక సమస్యలకు చికిత్స తీసుకోవడం అనేది అవమానకరం కాదనే విషయాన్ని సమాజం అర్థం చేసుకోవాలి. దీనిపై ఉన్న నెగటివ్ అభిప్రాయం మారాల్సిన అవసరం ఉంది.' అని కేటీఆర్ అన్నారు. మానసిక సమస్యల కారణంగా చాలామంది ఆత్మహత్య లాంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని.. ప్రాణం కోల్పోవడం కంటే మానసిక చికిత్స తీసుకోవడం ఎంతో సులభమనీ విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచించారు. అమృత సంకల్ప్ మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం, సమాజానికి తిరిగి ఇవ్వడం నా మార్గం అని డాక్టర్ సురేంద్ర అన్నారు. అమృత సంకల్ప్ అనేది కేవలం ఒక క్లినిక్ మాత్రమే కాదని, మానసిక ఆరోగ్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి, ఎలా పరిష్కరించాలి అనే దానిని పునర్నిర్మించడానికి ఇది ఒక ఉద్యమం అని తెలియజేశారు.

## ఇక్రిశాట్ స్కూల్‌ను సందర్శించిన పవన్

**మార్క్ శంకర్ అడ్మిషన్ కోసమేనని సమాచారం**

**పటాన్‌చెరు,జూన్ 13 :** ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ హైదరాబాద్ శివారు సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరు వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన ఇక్రిశాట్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్‌ను సందర్శించారు. ఒక తండ్రిగా తన విధి నిర్వహణ కోసం డిప్యూటీ- సిఎం సెలవు తీసుకున్నారని, కుమారుని అడ్మిషన్ కోసం ఆయన అక్కడికి వెళ్లారని సమాచారం. అడ్మిషన్‌కు సంబంధించి వివరాలను సేకరించారని, పాఠశాలలో సౌకర్యాలను కూడా తనిఖీ చేసినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక వార్త వెలువడలేదు. ఇటీవల సింగపూర్‌లో మార్క్ శంకర్ చదువుతున్న పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. మార్క్ శంకర్‌ను తీసుకువచ్చేందుకు చిరంజీవి, ఆయన భార్య సురేఖలతో కలిసి డిప్యూటీ- సిఎం పవన్ కళ్యాణ్ సింగపూర్ వెళ్లారు. మార్క్ శంకర్‌ను ఇక్కడికి తీసుకుని వచ్చేందుకు నిర్ణయించి ఇక్రిశాట్ ఐఎస్‌హెచ్‌ను సందర్శించి.. అక్కడి టీచర్లతో మాట్లాడారు. కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌ను ఇక్రిశాట్‌లో చేర్పించేందుకే పవన్ అక్కడకు వెళ్లినట్లు- తెలుస్తోంది. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన ప్రమాదంలో పవన్, అన్నా లెజినోవా కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డారు. ఈ ఘటనలో మార్క్ కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. అంతేకాకుండా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో ఇబ్బందిపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే మార్క్ శంకర్‌ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. కుమారిడికి ప్రమాదం జరిగిన సమయంలో పవన్ కళ్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు పర్యటనలో ఉన్నారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే డిప్యూటీ- సీఎం హుటాహుటిన సింగపూర్‌కు వెళ్లారు. అక్కడ చికిత్స తరువాత మార్క్ శంకర్‌ను ఇండియాకు తీసుకుని వచ్చేశారు. అనంతరం ఇక్కడ కూడా కొద్దిరోజుల పాటు- చిన్నారికి చికిత్స చేయించారు. ఇప్పుడు మార్క్ శంకర్ పూర్తిగా కోలుకున్నారు. ఈ ఘటన తర్వాత కుమారుడు మార్క్ శంకర్‌ను ఇండియాలోనే చదవించాలని పవన్ నిర్ణయించినట్లు- సమాచారం. అందులో భాగంగానే పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లో మార్క్‌ను చేర్చించేందుకే అడ్మిషన్ కోసం పవన్ అక్కడకు వెళ్లినట్లు- తెలుస్తోంది.



## అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి

**వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్**

**హైదరాబాద్,జూన్ 13 :** తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడేషన్ల విధివిధానాలను వెంటనే ప్రకటించి, అర్హులైన వారందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్, ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు- తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు- సంజయ్ పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలను ప్రధాని నరేంద్ర మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో తమ పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు. జాతీయ స్థాయిలో బీఎంఎస్‌కు అనుబంధంగా పనిచేస్తున్నామని, త్వరలో నేపాల్‌కు కూడా విస్తరించబోతున్నట్లు- వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్, ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అనిల్ దేశాయ్, సిద్ధిరెడ్డి శ్రీనివాసరెడ్డి , కార్యదర్శి క్రాంతి, హైదరాబాద్ సిటీ- అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం-2020, మీడియా పాత్ర అనే అంశంపై డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీలో జాతీయ సెమినార్ నిర్వహించనున్నట్లు- డబ్ల్యూజేఐ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నందనం కృపాకర్ తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఉత్తమ జర్నలిస్టులకు పురస్కార ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు- చెప్పారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## ఎసిబి నోటీసులు ముమ్మాటికీ కక్షసాధింపే

**యథేచ్ఛగా దర్యాప్తు సంస్థల దుర్వినియోగం**
**డైవర్షన్ పాలిటిక్స్ అమలుచేస్తున్న రేవంత్**
**ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్,జూన్ 13 :** ఫార్ములా ఈ కార్ల రేసింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మరోసారి విచారణకు రావాలని నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష సాధింపే తప్ప మరొకటి కాదని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎంఎల్ఎ హరీష్‌రావు ఎక్స్ వేదికగా ఆరోపించారు. తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ రెడ్డి దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా దుర్వినియోగం చేస్తున్నారని అనడానికి కెటిఆర్‌కు ఇచ్చిన తాజా నోటీసులే నిదర్శనం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయాలని నిరంతరం ప్రశ్నిస్తున్న



కెటిఆర్ నైతిక స్థయిర్యాన్ని దెబ్బతీసేందుకే రేవంత్ రెడ్డి నోటీసులు పంపించారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 18 నెలల పాలనలో డైవర్షన్ పాలిటిక్స్‌ను అమలు చేస్తూ బిఆర్ఎస్‌ను బద్నామ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా రేవంత్ రాజకీయ అరాచకత్వం గెలిచే ప్రసక్తే లేదని, రేవంత్ రెడ్డి డ్రామా, డైవర్షన్ రాజకీయాలు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యాయని పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేసింగ్‌తో తెలంగాణ ప్రతిష్ట పెరిగిందని, పెట్టు-బడులు కూడా వచ్చాయని తెలిపారు. తెలంగాణ ప్రతిష్ట పెంచినందుకా కెటిఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం నోటిసుల ప్రతాపం..? అని ప్రశ్నించారు. 2000లో చంద్రబాబు ఫార్ములా వన్ కోసం కృషిచేసి నిర్వహించలేకపోయారని, అలాంటిది బిఆర్ఎస్ ప్రభుత్వం,కెటిఆర్ కృషి వల్ల ఫార్ములా వన్ వంటి ప్రతిష్టాత్మక రేస్‌ను భారతదేశానికి అందులోనూ హైదరాబాద్‌కి తీసుకొని వచ్చారని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణను మార్చేందుకు ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబాద్‌లో నిర్వహించి పెట్టు-బడులను ఆకర్షించారని, అమర్ రాజా వంటి కంపెనీలు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందాల పోటీలు నిర్వహించి రాష్ట్ర పరువును, దేశ పరువును మంటకలిపిందని మండిపడ్డారు. అందాల పోటీతో లాభం లేదు కానీ రాష్ట్ర పరువు మాత్రం తీశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు, రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నందుకు కెటిఆర్‌కి ఎసిబి నోటీసులు ఇచ్చిందని స్పష్టమవు తున్నదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని రకాలుగా వేధించినా ఆయన వైఫల్యాలను ఎండగట్టడం మాత్రం బిఆర్ఎస్ ఆపదు అని హరీష్‌రావు స్పష్టం చేశారు.

## బిడ్డ కోసం కలలు కన్న యువకుడు

**పురిట్లోనే బిడ్డ మరణం తట్టుకోలేక ఆత్మహత్య**

**నిజామాబాద్,జూన్13 :** జిల్లాలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఓ యువకుడు ఆత్మహత్య కలకలం రేపుతోంది. సాయిలు అనే యువకుడు ఆస్పత్రి ఆవరణలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే సాయిలు బలవన్మరణానికి గల కారణాలు తెలిసి అంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భర్త మరణంతో భార్య కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. అప్పుడే పుట్టిన బిడ్డ అనారోగ్యంతో మరణించడంతో ట్టుకోలేక పోయిన సాయిలు అనే యువకుడు ఉరేసుకుని ఆస్పత్రి ఆవరణలో మృతి చెందాడు. జిల్లాలోని జుక్కల్ మండలం మాహమ్మదా బాద్ గ్రామానికి చెందిన పానుగంటి సాయిలుకు కొద్ది నెలల క్రితం వివాహం జరిగింది. భార్య గర్భవతి కావడం, భార్యకు పురిటి నొప్పులు రావడంతో డెలివరీ కోసం ఆస్పత్రికి తీసుకొచ్చాడు. మరికొద్ది గంటల్లో తమకు బాబో, పాపో పుట్టబోతున్నారని ఆ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. కానీ వారి ఆనందం ఎంతో సేపు నిలవలేదు. డెలివరీ తర్వాత వైద్యులు చెప్పిన విషయంతో సాయిలు తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. సాయిలు భార్యకు పండంటి మగ బిడ్డ జన్మించాడు. దీంతో కుటుంబసభ్యులతో పాటు సాయిల ఆనందం అంతా ఇంతా కాదు. కానీ బాబు పుట్టిన వెంటనే అనారోగ్య సమస్యతో మరణించాడు. ఈ విషయాన్ని సాయిలుకు చెప్పారు ఆస్పత్రి సిబ్బంది. పుట్టిన బిడ్డను చూడాలని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న యువకుడికి కుమారుడి మరణవార్త విని చలించిపోయాడు. తీవ్ర మనస్థాపానికి గురైన సదరు యువకుడు ఆస్పత్రి ఆవరణలోనే ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. దీంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. విషయం తెలిసిన భార్య తీవ్రంగా విలపించింది. ఓ వైపు అప్పుడే పుట్టిన బిడ్డ, మరోవైపు కట్టుకున్న భర్త ఇలా బలవన్మరణం చెందడంతో ఆ భార్య బాధ వర్ణణాతీతం. విషయం తెలిసిన పోలీసులు అక్కడకు చేరుకుని యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాయిలు మృతితో మహహ్మదాబాద్ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## దళితులపై అక్రమకేసులు దారుణం

**జైలులో పరామర్శించిన ఎంపి కొండా**



**హైదరాబాద్,జూన్ 13 :** దళితులపై రేవంత్‌రెడ్డి సర్కారు అక్రమ కేసులు నమోదు చేసి జైళ్లకు తరలించడం అన్యాయమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగర శివారు మైలార్‌దేవ్‌పల్లి పరిధి అత్తాపూ-ర్‌లోని స్థానికులపై పెట్టిన అక్రమ కేసులపై పార్లమెంటు-లో ప్రస్తావించనున్నట్లు- తెలిపారు. మూడు రోజుల క్రితం జంతు కళేబరాలను వాంబే కాలనీలోని దళిత వాడకు తరలిస్తుండగా కొందరు యువకులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో పోలీసులు సుమారు 21 మందిని అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈక్రమంలో చంచల్‌గూడ జైలులో ఉన్న హిందూ దళిత కార్యకర్తలను కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ములాఖత్ ద్వారా పరామర్శించారు. దళిత వాడలో జంతు వ్యర్థ పదార్థాలను వేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులపై పార్లమెంటులో ప్రస్తావించడమే కాకుండా జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను కలుస్తామన్నారు

# పెనువిషాదం.. విమాన ప్రమాదం



## విమాన ప్రమాదంతో అంటుకున్న ఇంధనం

**ఒక్కసారిగా వేయి డిగ్రీల ఉష్ణోగ్రత విడుదల**

**సహాయక చర్యలకు తీవ్ర విఘాతం**

**సహాయక చర్యలు పర్యవేక్షించిన అధికారుల వెల్లడి**

**అహ్మదాబాద్,జూన్ 13 :** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిరిండియా విమాన ప్రమాదం వందల కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. టేకాఫ్ అయిన కొన్ని క్షణాలకే ఈ విమానం కుప్పకూలి మంటల్లో దగ్ధమైంది. ప్రమాదానికి కారణమేంటనే దానిపై స్పష్టత రానప్పటికీ.. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ విమానం కూలిన తర్వాత ఘటనా స్థలంలో 1000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో మంటలు చెలరేగినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక చర్యలు అత్యంత క్లిష్టంగా మారినట్లు- పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన విమానంలో 1.25 లక్షల లీటర్ల ఇంధనం ఉందని, మంటలు వ్యాపించడంతో ఎవరినీ కాపాడే పరిస్థితి లేకుండా పోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై ఎస్‌డీఆర్‌ఎఫ్ అధికారి ఒకరు స్పందించారు. ప్రమాదం గురించి సమాచారం రాగానే మధ్యాహ్నం 2-2.30 గంటల ప్రాంతంలో మా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. అంతకుముందే హాస్టల్‌లో శిథిలాల కింద చిక్కుకున్న కొంతమందిని స్థానికులు కాపాడారు. మంటలు వ్యాపించడం ఎక్కువైన తర్వాత పరిస్థితి చేదాటిపోయిందని ఆ అధికారి వివరించారు. గతంలో మేం ఎన్నో సహాయక చర్యలు చేపట్టాం. కానీ, ఇలాంటి విపత్తును ఇంతకుముందెప్పుడూ చూడలేదు. విమానంలోని ఇంధన ట్యాంక్ పేలిపోవడంతో అగ్నిగోళం ఏర్పడింది. క్షణాల వ్యవధిలోనే అక్కడి ఉష్ణోగ్రత 1000 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగింది. దీంతో బయటపడే అవకాశం లేకుండా పోయింది. మేం పీపీఈ కిట్లు- వేసుకొని ఘటనాస్థలానికి చేరుకున్నా.. వేడి తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. పక్షులు, శునకాలు కూడా పారిపోలేనంత స్థాయిలో ఉష్ణోగ్రత ఉంది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో పలు పక్షులు, శునకాలు కాలిబూడిదయ్యాయి. ఎటుచూసినా శిథిలాలే కన్పించాయి. వాటి కింద తీవ్రంగా కాలిపోయిన ప్రయాణికులను గుర్తించడం సవాల్‌గా మారిందని మరో అధికారి ఆ భయానక దృశ్యాలను గుర్తుచేసుకున్నారు. ఈ ప్రమాదంలో విమానంలోని 241 మందితో పాటు- వైద్యకళాశాల హాస్టల్‌లో ఉన్న 24 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలకు అహ్మదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో శవపరీక్ష నిర్వహించారు. ప్రమాదం ధాటికి చాలా మృతదేహాలు గుర్తుపట్టలేనివిధంగా కాలిపోయాయి. దీంతో డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహించి మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగిస్తున్నారు.

## బోయింగ్ విమానాల్లో భద్రతా తనిఖీలు

**పరిశీలించి సమగ్రనివేదిక ఇవ్వండి**

**ఎయిర్ ఇండియాకు డిజిసిఎ ఆదేశాలు**



**అహ్మదాబాద్,జూన్ 13 :** ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. అన్ని బోయింగ్ 787 విమానాల్లో భద్రతా తనిఖీలు చేపట్టాలని ఎయిరిండియాను ఆదేశించింది. ఈ మేరకు తనిఖీలు చేసి నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అహ్మదాబాద్-గాట్విక్ ఎయిరిండియా విమానం ప్రమాదానికి గురైన దృష్ట్యా.. బోయింగ్ విమానాల్లో మెరుగైన భద్రతా తనిఖీలు చేయాలి. సంబంధిత ప్రాంతీయ డీజీసీఏ కార్యాలయాల సహకారంతో తక్షణమే వీటిని చేపట్టాలని ఎయిరిండియాను డీజీసీఏ ఆదేశించింది. విమానాలు బయలుదేరే ముందు ఇంధనం పర్యవేక్షణ, క్యాబిన్ ఎయిర్ కంప్రెసర్, ఎలక్ట్రానిక్ ఇంజిన్ నియంత్రణ వ్యవస్థ, హైడ్రాలిక్ వ్యవస్థ, టేకాఫ్ ప్రమాణాల పున:పరిశీలన వంటి తనిఖీలు తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేసింది. వీటితోపాటు- ÷-లఫైట్ కంట్రోల్ ఇన్‌స్పెక్షన్‌ను ప్రవేశపెడుతున్నామని, ఇంజిన్ సామర్థ్యాలకు సంబంధించిన తనిఖీలను రెండు వారాల్లో పూర్తిచేయాలని ఎయిరిండియాకు సూచించింది. బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానాల్లో గత పదిహేను రోజుల్లో తరచుగా సంభవించిన సమస్యలను వీలైనంత త్వరగా సమీక్షించుకోవాలని సూచించింది. సమీక్ష తర్వాత నిర్వహణ చర్యలను ముగించాలని తాజా ఆదేశాల్లో పేర్కొంది. సంబంధిత తనిఖీల నివేదికను డీజీసీఏకు అందజేయాలని సూచించింది. గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. బోయింగ్ కంపెనీకి చెందిన 787 డ్రీమ్‌లైనర్ విమానం క్రాష్ అయ్యింది. ఈ ప్రమాదంలో 241 మంది మృతిచెందగా ఒకే ఒక్క ప్రయాణికుడు ప్రాణాలతో బయటపడ్డాడు. విమాన ప్రమాదం వందలాది కుటుంబాల్లో పెను విషాదాన్ని నింపింది. ఈ నేపథ్యంలో భారత పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఎయిర్ ఇండియా సంస్థకు చెందిన బోయింగ్ విమానాలను తనిఖీ చేసి రిపోర్ట్ అందజేయాలని ఆదేశించింది. గత 15 రోజుల్లో బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానాలలో వచ్చిన పునరావృత సాంకేతిక లోపాలు (స్నాగ్‌లు) సమీక్షించాలని, వాటికి సంబంధించిన అన్ని నిర్వహణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కూడా ఆదేశాలు జారీ చేసింది.



**బాధిత కుటుంబాల బాధ భరించలేనిది**

**విమాన ప్రమాద స్థలాన్ని పరిశీలిం చిన మోదీ**

**ఆస్పత్రిలో క్షతగాత్రులకు ప్రధాని పరామర్శ**

**అహ్మదాబాద్ ఎయిర్ పోర్టులో అధికారులతో సమీక్ష**

అహ్మదాబాద్: గుజరాత్ అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన ఊహకందని ఉప్పె నలా పెనువిషాదంగా అవతరించిం దిందని ప్రధాని నరేంద్ర మోదీ అభి వర్ణించారు. బాధిత కుటుంబాల బా ధ భరించలేనిదని విచారం వ్యక్తం చేశారు. శుక్రవారం అహ్మదాబాద్ ప్రమాద ఘటనా స్థలానికి చేరుకుని అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ఎయిర్ పోర్టులో ఉన్నతాధికారుల తో సమీక్ష నిర్వ హించారు. అనంతరం ప్రమాద వివరాలను ఆ ఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత అహ్మదాబాద్ సి విల్ ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామ ర్శించారు. ఘటన జరిగిన తీరు ను అడిగి తెలుసుకున్నారు. గాయప డిన మెడికోలను సైతం పరామర్శిం చారు. ప్రధాని వెంట కేంద్ర పౌర వి మానయాన శాఖ మంత్రి రామ్మో హన్ నాయుడు, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ తదితరులు ఉన్నా రు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ఎయి ర్ ఇండియా ఎండీ, సీఈవో క్యాం ప్బెల్ విల్సన్ కూడా పరిశీలించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామ ర్శించారు. కాగా బ్రిటిష్ హైకమి షన్ అధికారులు నేడు అహ్మదాబాద్కు చేరుకోనున్నారు. ఘటన స్థలంలో ఇంకా సహాయక చర్యలు కొనసాగు తుండగా మృతదేహాల కోసం శిథి లాల కింద జాగిలాలతో గాలిస్తు న్నారు.

**ఇప్పటి వరకు మొత్తంగా 265 మంది....**

ప్రమాదంలో మొత్తం ఇ ప్పటి వరకు 265 మంది చనిపోగా చాలా మంది క్షతగాత్రులు ఆస్పత్రి లో చికిత్స పొందుతున్నారు. విమా నంలో మొత్తం క్రూతో కలిపి 241 మంది చనిపోయారు. రమేశ్ విశ్వా స్ కుమార్ ఒక్కరే ప్రాణాలతో బయ టపడ్డాడు. ఈ ఘటనలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూ డా మృతి చెందారు. అలాగే విమా నం బీజె మెడికల్ కాలేజీ హాస్టల్ భ వనంపై కూలడంతో లంచ్ చేస్తున్న 20 మందికి పైగా విద్యార్థులు చని పోయారు. ఈ ప్రమాదంలో మొత్తం 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటిషర్లు, మిగతావారు వివి ధ దేశాలకు చెందిన వారు ఉన్నా రు. కాగా, మృతదేహాలకు ఆస్ప త్రిలో డిఎన్ఏ పరీక్షల ఆధారంగా పోస్టుమార్టం ప్రక్రియను వైద్యులు పూర్తి చేసి అనంతరం మృతదేహాల ను బంధువులకు అప్పగించారు.

**విషాద సంద్రంలో యావత్ ప్ర పంచం...**

యావద్దేశాన్ని అహ్మ దా బాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం విషా దంలో ముంచెత్తింది. టేకాఫ్ అయి న కొద్ది నిమిషాలపై ఏఐ-171 వి మానం కుప్పకూలడంతో 241 మం ది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. జరిగిందేమిటో తెలుసు కునే లోపు అందరి ప్రాణాలు అనం తవాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడి యాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సం తతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరు డు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్ర స్తుతం ఆసుపత్రులో ఆయన చికి త్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకు పోయి పోలిపోయిందని, సెకండ్లలో నే అంతా జరిగిపోయిందని తెలి పారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగింది. "మొదట నేను చనిపోయానని అనుకున్నాను. ఆ తర్వాత నేను బతికున్నట్టు గ్రహిం చారు. విమాన ప్రధాన శరీర భాగం తెరుచుకోవడంతో పాకుకుంటూ బ యటపడ్డాను. నా చుట్టూ ఉన్న వారు చనిపోవడమో, చావుకు చే రువలో ఉండటమో కనిపించింది' అని చెప్పారు. విమానం నుంచి బ యటపడగానే 'విమానం పేలిపో యింది' అంటూ అరుస్తూ ఆయన బయటకు రావడం వీడియో ఫుటే జ్‌లో కనిపిస్తోంది. విమానం కుప్ప కూలిన తర్వాత రమేష్ దాని నుం చి జంప్ చేయడం, ఆ తర్వాత స్పృహకోల్పోవడం జరిగినట్టు విశ్వేష్ కుమార్ రమేష్ సోదరుడు తెలిపారు.

**ఆసుపత్రిలో రమేష్‌కు మోదీ పరామర్శ...**

అహ్మదాబాద్ ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న క్షత గాత్రులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు. ఈ ప్రమాదం నుంచి బయ టపడిన రమేష్ సైతం కలిశారు. ఘ టనా స్థలిని దర్శించి ప్రమాద ఘట నపై ప్రధాన తీవ్ర ఆవేదన వ్యక్తం చే శారు. ఈ ఘటనను తీవ్రంగా కలిసి వేసిందని, అధికారులు అవిశ్రాంతం గా సహాయక చర్యల్లో పాల్గొంటు న్నారని, ఏమాత్రం ఊహించని ఈ ఘటనతో తమ ప్రియతములను కోల్పోయిన వారి చుట్టూనే తన ఆలోచనను తిరుగుతున్నాయని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు.

**భూమి మీద నూకలుండి బతికిపోయా..**

ఎయిర్ ఇండియా ప్ర మాద ఘటనలో 265 మందిపైగా దు ర్మరణం చెందగా ఒకే ఒక వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డ విషయం తెలిసిందే. ప్రమాదం సమయంలో ఆ ప్రాంతంలో దాదాపు 1000 డిగ్రీ ల వేడి పుట్టినట్లు తెలుస్తోంది. అ యితే 11%నా%లో కూర్చున్న విశ్వాస్ కుమార్ రమేశ్ తాను గాయాలతో ఎలా బయటపడ్డాననే దానిపై ఆస్ప త్రిలో వైద్యులకు వివరించాడు. ప్ర మాద సమయంలో నేను కూడా సీ టు బెల్ట్ ధరించాను. ఫ్లైట్ కూలిన వెంటనే పెద్ద ఎత్తున మంటలు వ్యా పించాయి. విమానం రెండు ముక్కలైంది. ఆ సమయంలో నా సీటు పూర్తిగా విడిపోయి పక్కకు వెళ్లిపో యింది. దీంతోపాటు కొన్ని శిథిలా లు తనకు అడ్డుగా ఉండటంతో మంటల నుంచి తప్పించుకోగలి గాను. నేను విమానం నుంచి దూకే శానని చెబుతున్న మాట నిజం కా దని వెల్లడించాడు.

## మృతుల కుటుంబాలకు తక్షణ పరిహారం

**సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు**

**న్యూఢిల్లీ,జూన్13 :** అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం ప్రమాదానికి సంబంధించి ఇద్దరు వైద్యులు సుప్రీంకోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. తక్షణమే సుమోటోగా విచారణ చేపట్టి, బాధిత కుటుంబాలకు తగిన పరిహారం అందించేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలకు అహ్మదాబాద్‌లోని బిజె మెడికల్ కాలేజీ రెసిడెంట్ వైద్యులతో సహా ఒక్కొక్కరికి రూ.50 లక్షల మధ్యంతర పరిహారాన్ని వెంటనే ప్రకటించాలని, వెంటనే పంపిణీ చేయాలని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తులు, విమానయాన నిపుణులు, ఆర్థికవేత్తలు, బీమా సంస్థల నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు- చేయాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. త్రివేణి కోడ్కనీ వర్సెస్ ఎయిర్ ఇండియా లిమిటెడ్ కేసులో సుప్రీంకోర్టు ఏర్పాటు- చేసిన సూత్రాల ప్రకారం.. బాధిత కుటుంబాలకు తుది పరిహారాన్ని ఈ కమిటీ నిర్ణయించాలని స్పష్టం చేశారు. దీనితో పాటు-, బాధిత కుటుంబాలు సుదీర్ఘ న్యాయ పక్రియ ద్వారా వెళ్ళాల్సిన అవసరం లేకుండా.. పరిహారం క్లెయిమ్‌లను త్వరగా పరిష్కరించడానికి ఎయిర్ ఇండియా లిమిటెడ్‌ను ఆదేశించాలని పిటిషన్ కోరారు. మృతులకు అర్హులైన బంధువులకు పునరావాస సహాయం, ఉపాధి అవకాశాలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వానికి దిశానిర్దేశర చేయాలని పిటిషన్‌లో కోరారు. అలాగే.. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని పిటిషనర్లు సుప్రీంకోర్టును అభ్యర్థించారు.

## అహ్మదాబాద్ ప్రమాదంలో బ్లాక్‌బాక్స్ లభ్యం

**దర్యాప్తులో కీలకం కానున్న డేటా**

**అహ్మదాబాద్,జూన్ 13 :** అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదానికి గురైన ఎయిరిండియా విమానానికి సంబంధించి అత్యంత కీలకమైన బ్లాక్ బాక్స్ లభ్యమైంది. భవన శిథిలాల నుంచి దీన్ని స్వాధీనం చేసుకున్నట్లు- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో వెల్లడించింది. ప్రమాద ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 40 మంది సిబ్బంది పౌరవిమానయాన శాఖ బృందాలతో కలిసి పనిచేస్తున్నట్లు- తెలిపింది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ ప్రమాదానికి గల కారణాలు ఇప్పటివరకు తెలియలేదు. విమానంలో కీలకంగా ఉండే బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని విశ్లేషిస్తే ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునే వీలు కలుగుతుంది. ప్రతి కమర్షియల్ విమానంలో రెండు బాక్స్‌లు ఉంటాయి. అందులో ఒకటి ఫ్లైట్ డేటాను రికార్డ్ చేయగా.. మరొకటి కాక్‌పిట్ వాయిస్ రికార్డుకు ఉపయోగపడుతుంది. విమానాలకు ఏదైనా ముప్పు వాటిల్లినప్పుడు, అత్యవసర పరిస్థితిని తెలియజేస్తూ 'మేడే' అంటూ సమీపంలోని ఏటీసీకి పైలట్ ఓ సందేశాన్ని పంపుతారు. వీటితోపాటు పైలట్-కోపైలట్‌ల సంభాషణలన్నీ

డీఎఫ్‌డీఆర్‌లో రికార్డవుతాయి. ఈ డీఎఫ్‌డీఆర్‌నే బ్లాక్‌బాక్స్‌గా వ్యవహరిస్తారని ఏఏఐబీ తెలిపింది.

## ఇరాన్‌పై ఇజ్రాయిల్ బాంబుల వర్షం

**మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి మృతి**

**ఇరాన్ అణు శాస్త్రవేత్తలు కూడా మరణించినట్లు వెల్లడి**



**టెహ్రాన్,జూన్ 13 :** ఇరాన్ రాజధాని టెహ్రాన్ పై ఇజ్రాయిల్ మెరుపులు దాడులతో విరుచుకుపడింది. శుక్రవారం ఇరాన్ లోని నటాంజ్ యురేనియం కేంద్రంతో సహా కీలకమైన ఇరానియన్ అణు, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ దాడులు చేసింది. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇజ్రాయిల్ జరిపిన ఈ వైమానిక దాడుల్లో ఇరాన్ అత్యున్నత సైనిక అధికారి, సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ మొహమ్మద్ బాఘేరితోపాటు- ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ అధిపతి మేజర్ జనరల్ హోస్సేన్ సలామి, ఇతర సీనియర్ అధికారులు మృతి చెందారు. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. దీంతో ఇరాన్ సైన్యానికి భారీ దెబ్బ తగిలింది. కాగా, ఈ దాడులపై స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ.. ఇజ్రాయిల్ పై ప్రతీకారం తీర్చుకుంటామని.. కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. ఇజ్రాయెల్ శుక్రవారం తెల్లవారుజామున చేసిన దాడులతో ఇరాన్‌కు భారీ ఎదురుదెబ్బలు తగిలాయి. ఆ దేశ మిలిటరీ చీఫ్ మహమ్మద్ బాఘేరి కూడా ఈ దాడిలో మృతి చెందినట్లు- ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది. దీనిని ప్రభుత్వ మీడియా సంస్థ ఐఆర్‌ఎన్‌ఎన్ ధ్రువీకరించింది. ఇక ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటికే ఇరాన్ టాప్ అణుశాస్త్రవేత్తలు కూడా మరణించారు. వీరితోపాటు- సైన్యంలోని సీనియర్ జనరల్స్ కూడా ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఐఆర్‌జీసీ చీఫ్ హొస్సేన్ సలామీ కూడా ప్రాణాలు కోల్పోయారు. బాఘేరి టెహ్రాన్‌లో జన్మించారు. ఆయన ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్‌లో చాలాకాలం పనిచేశారు. 2016లో ఇరాన్ ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా బాధ్యతలు చేపట్టారు. దేశంలో ఇదే అత్యున్నత సైనిక పదవి. మిలిటరీ ఇంటెలిజెన్స్‌లో ఆయన నిపుణుడు. 1980లో ఐఆర్‌జీసీలో చేరి ఇరాన్-ఇరాక్ యుద్ధంలో పోరాడారు. పొలిటికల్ జియోగ్రఫీలో ఆయన పీహెచ్‌డీ చేశారు. బాఘేరి మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడ్డారన్న ఆరోపణలతో అమెరికా, కెనడా, యూకే, ఐరోపా సమాఖ్య ఆయనపై ఆంక్షలను విధించాయి. 2022-23లో మాషా అమిని మృతికి నిరసనగా చేపట్టిన ఆందోళనలను కూడా ఆయనే అణచివేశారు. ఇజ్రాయెల్ చేసిన దాడులకు తాము ప్రతీకారం తీర్చుకొంటామని ఇరాన్ సుప్రీం లీడర్ అయాతుల్లా అలీ ఖమేనీ ప్రకటించారు. -టె-ల్‌అ-వీవ్‌కు తీవ్రమైన శిక్షను విధిస్తామన్నారు. -టె-హ్రాన్‌పై ఇజ్రాయెల్ తొలుత దాడులు చేసింది. ఆ తర్వాత శుక్రవారం ఉదయం రెండో దశ దాడులు ప్రారంభించినట్లు- స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరాన్‌లోని న్యూక్లియర్ ఎ÷-లాంట్, సైనిక స్థావరాలే లక్ష్యంగా టెల్ అవీవ్ విరుచుకుపడుతోంది. ఇప్పటికే ఐదు విడతలుగా దాడులు చేసింది. ఇజ్రాయెల్ దాడుల్లో ఇరాన్‌లోని నతాంజ్ అణుశుద్ధి కేంద్రం ధ్వంసమైందని ఐఏఈఏ (అంతర్జాతీయ అణుశక్తి సంసంథ) ప్రకటించింది. ఈ మేరకు ఆ సంస్థ చీఫ్ గ్రోసీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'ఐఏఈఏ ఈ పరిణామాలపై తీవ్ర ఆందోళన చెందుతూ.. ఇరాన్‌లో పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తోంది. రేడియేషన్ లీకేజీ స్థాయిపై సమాచారం కోసం ఇరాన్ అధికారులను సంప్రదిస్తోంది. ఆ దేశంలో మా పరిశీలకులతో కూడా టచ్‌లో ఉన్నాం' అని పేర్కొన్నారు.

# వచ్చే జూలైలో 'పంచాయతీ'!

## సర్పంచ్ ఎన్నికలపై మంత్రి సీతక్క క్లారిటీ

### త్వరలో నోటిఫికేషన్ జారీ చేస్తాం

### ఎన్నికల ప్రక్రియ ఆలోపే పూర్తి.. ముహూర్తం కూడా ఫిక్స్..

### మహబూబాబాద్ లో వెల్లడి




**నేటి సాక్షి, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి రాజుకుంది.! జూలైలో సర్పంచ్ ఎన్నికలు జరుగుతాయని మంత్రి సీతక్క ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ పంచాయతీలను కైవసం చేసుకోవడానికి సమాయత్తమవు తున్నారు. ఎన్నికల సంఘం కసరత్తులు చేస్తుండగా, పంచాయతీ కార్యదర్శుల సమస్యలు ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగిస్తాయా.? అనేది చూడాలి. ఈ ఎన్నికలు గ్రామీణ రాజకీయాల్లో ఎలాంటి మార్పులు తెస్తాయో వేచి చూడాల్సిందే. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి..

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ వర్గాల్లో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేని ప్రస్తుత పరిస్థితుల్లో.. ఈ ఎన్నికలకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలోనే.. స్థానిక సంస్థల ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహబూబాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామని.. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుందని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని.. అందుకోసం పార్టీలో కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు ఆమె సూచించారు.

### ఎన్నికల సంకేతాలు-మంత్రుల సన్నద్ధత..

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయా జిల్లాల నేతలకు పరోక్షంగా సూచించినట్లు తెలుస్తోంది. జూలైలో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు, అందుకు సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించినట్లు ప్రచారం జరుగుతోంది. అందుకు అనుగుణంగానే గత వారం నుంచి రాష్ట్ర మంత్రులు సైతం స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు వంటి కీలక మంత్రులు పాల్గొంటున్న సమావేశాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్లుగానే, లోకల్ బాడీ ఎన్నికల్లోనూ గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. మంత్రుల నోట ఎన్నికల ప్రస్తావన పెరుగుతుండటంతో, ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ వెలువడనుందనే చర్చ రాష్ట్ర రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది.

### ఎన్నికల సంఘం కసరత్తు..

ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వం తన కసరత్తును వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అధికారులకు ఇప్పటికే ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొంటోంది. కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ, ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షిస్తోంది. పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా సవరణ, ఎన్నికల సిబ్బంది కొరత లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటోంది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని కూడా ఎన్నికల సంఘం అధికారులను ఆదేశిస్తోంది.

### అభివృద్ధిలో 'పంచాయతీ'లదే కీలకపాత్ర

గ్రామ పంచాయతీ ఎన్నికలు గ్రామీణ స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయి. ఈ ఎన్నికల ద్వారా ప్రజలు తమకు నచ్చిన నాయకులను ఎన్నుకొని, గ్రామ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తారు. అయితే.. ఈ ఎన్నికల నిర్వహణలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర చాలా కీలకం. ఇటీవల పంచాయతీ కార్యదర్శులు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం సామూహిక సెలవులకు పిలుపునిచ్చిన నేపథ్యంలో, వారి నిరసన ఎన్నికల ప్రక్రియపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి. ప్రభుత్వం, ఎన్నికల సంఘం ఈ సవాళ్లను అధిగమించి సజావుగా ఎన్నికలు నిర్వహించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ పట్టును నిర్దేశిస్తాయి.



# మితిమీరిన ట్రంపరితనం!


ట్రంప్ కాలుమోపి అప్పుడే ఆరునెలలు కావస్తోంది. ఈ ఆరు నెల్లలో అమెరికా పతననానికి పునాదులు వేశాడనే చెప్పాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదంతో చేస్తున్న చేష్టలు వెగటు పుట్టిస్తున్నాయి. ఎంతగా అంటే అమెరికన్‌లే ట్రంప్‌ను ఏకి పడేస్తున్నారు. అధ్యక్షుడి చర్యలను ఈసడించుకుంటున్నారు. చివరకు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ఇలా లాస్‌ఎంజిల్స్‌లో ఆందోళనలు పరాకాష్టకు చేరిన నిరసనలుగా చూడాలి. వారిపై మిటిటరీని ప్రయోగించడం, విదేశీ హస్తం ఉందని చెప్పడం, ట్రంప్ చేతగాని పాలనకు నిదర్శనంగా చూడాలి. అమెరికాలో ఎప్పటినుంచో వలసవ చ్చి అకడే కూలీనాలీ చేసుకుంటున్న వారిపై దాష్టీకం ప్రదర్శించడం ట్రంప్‌కే చెల్లింది. నిజానికి వారు లేకుంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది. ఇతర దేశాల ప్రజలు చెమటోడ్చి అమెరికా ఆర్థికవ్యవస్థను నిలబెడుతున్నారు. ఇది ట్రంప్ గమనించక పోవడం దౌర్భాగ్యం. ట్రంప్ 'ప్రాజెక్టు 2025' పేరుతో అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల్లో భాగంగా అధికారంలోకి రాగానే అనేక అంశాల్లో వేలు పెడుతూ పోతున్నాడు. తనకు తోచిన నిర్ణయాన్ని ప్రకటి స్తున్నాడు. ఇతర దేశస్తులను పురుగుల్లాగా చూస్తున్నాడు.. అక్రమంగా వలస వచ్చిన వారిని స్వదేశాలకు పంపాలి. లేకపోతే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని ఇచ్చిన ఆదేశాలతో లాస్ ఏంజల్స్ నగరం ఇప్పుడు ఆందోళనలతో అట్టుడుకుతోంది. కొద్ది రోజులుగా అక్రమ వలసదారుల పేరుతో కొంత మందిని అరెస్టు చేసి జైల్లో పెట్టటంతో వారంతా వీధుల్లోకి వస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు ట్రంప్ సర్కార్ మిలిటరీని దింపింది. వలసదారులు శత్రు దేశాల మాదిరి లాస్ ఏంజల్స్‌ను ఆక్రమించుకున్నట్లుగా చిత్రించి నగరాన్ని విముక్తి చేయాలని ట్రంప్ ఆదేశించడం అవివేక చర్య తప్ప మరోటి కాదు. ఆ రాష్ట్ర గవర్నరే దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాడు.. అక్రమ వలసదారులుగా చెబుతున్నవారు అమెరికాలో కోట్లాది మంది ఉన్నారు. అక్కడ తలెత్తిన ఆర్థిక, ఉపాధి సమస్యలను పరిష్కరించటంలో విఫలమైన పాలకులు వలస వచ్చిన వారే అన్నింటి కీ కారణమంటూ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారు. కాకపోతే ఈ విషయంలో ట్రంప్ ముందున్నాడు. అక్రమ వలసదారులను ఏరివేసే పేరుతో ఇమ్మిగ్రేషన్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది నగరమంతటా వందలాది మందిని అరెస్టు చేయటాన్ని జనం నిరసిస్తున్నారు. వీధుల్లోకి వచ్చి ఆందోళనలకు దిగారు. తమ అధికారాన్ని అతిక్రమించి మిలిటరీని దించటాన్ని కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్ న్యూసమ్ కోర్టులో సవాలు చేశాడు. వెనక్కు తగ్గేది లేదని ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ మరింతగా రెచ్చగొడుతూ ప్రకటించాడు. విదేశీ వ్యతిరేకత, ఉన్మాదాలను రెచ్చగొడుతున్నారు. కేవలం నిరసన ప్రదర్శనలు జరిగిన వెంటనే ట్రంప్ తీసుకున్న ఈ అసాధారణ చర్య ఏ పరిణామాలకు దారితీస్తుందో చూడాల్సి ఉంది.ట్రంప్ తీరుతో ప్రస్తుతం లాస్ ఏంజల్స్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. అణచివేత ఏ రూపం తీసుకుంటుందో, దానికి ప్రతిఘటనలో ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. నిజానికి చౌకగా పని చేయించుకొని లాభాలు పొందేందుకు అమెరికా వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, వ్యవసాయ క్షేత్రాల వారు వలసలను ప్రోత్సహించారు. చట్టబద్ధం గా వచ్చిన వారితో పాటు అక్రమంగా వచ్చిన వారిని చూసీచూడనట్లు అధికార యంత్రాంగం వ్యవహరిం చింది. అయి-ంతే వీరంతా చెమటోడ్చడం వల్లనే అక్కడి ప్రగతిరథచక్రాలు కదులుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో వారి పాత్ర తక్కువేమీ కాదు. వ్యవసాయం, సేవారంగం, నిర్మాణ రంగాలలో వారు కీలక పాత్ర పోషిస్తు న్నారు. ఇలాంటి వారివల్ల లాభాలు పొందుతున్న వారు మాత్రంకిమ్మనడం లేదు. వీరు వెళ్లిపోతే ఆయా పనులు చేసేందుకు అమెరికాలో ఒక్కరంటే ఒక్కరుకూడా మిగలరు. కరోనా తరువాత ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు, ద్రవ్యోల్బణం తగ్గటానికి వలస కార్మికులు తోడ్పడ్డారని డాలస్ ఫెడరల్ రిజర్వుబ్యాంకు అధ్యయనం తెలిపింది. అమెరికాలో పుట్టి పెరిగిన వారు ఉద్యోగ విరమణ చేయటం, జననాల రేటు తగ్గిన కారణంగా 2019-21 మధ్య 20 లక్షల మంది కార్మికులు తగ్గినట్లు, రానున్న పది సంవత్సరాలలో వలస కార్మికులు లేకపోతే వివిధ రంగాలలో ముఖ్యంగా వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో ఈ పరిణామం తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరికలు వెలువడ్డాయి. రానున్న సంవత్సరాల్లో వంట, ఇంటి పనివారు, డ్రైవర్లు, ఆరోగ్య, వ్యక్తిగత సంరక్షణ వంటి పనులు చేసేందుకు డిమాండ్ పెరగనుందని చెబుతున్నారు. వలస వచ్చిన వారి కారణంగానే స్థానికులకు అందాల్సిన సౌకర్యాలకు కోత పడుతున్నదని కొందరు సర్వేలు, బడ్జెట్ల పేరుతో రెచ్చగొట్టేందుకు పూనుకున్నారు. వలస వచ్చిన వారి గృహ వసతి కోసం న్యూయార్క్ వంటి నగరాల్లో బడ్జెట్ కేటాయింపులు చేస్తూ ఇతరులకు కోత పెడుతున్నారని చిత్రిస్తున్నారు. నిజానికి పైన చెప్పుకున్నట్లుగా వలస వచ్చిన వారి నుంచి వచ్చే రాబడితో పోల్చుకున్నపుడు ఇవి పెద్ద మొత్తాలేమీ కాదు. వారు పని చేస్తున్న పరిశ్రమలు, వాణిజ్య, వ్యవసాయ రంగాల నుంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం పన్నులు మరొక రూపంలో అదనంగా నిధులు సేకరించటాన్ని ఎవరూ తప్పుపట్టరు. కానీ వారికి నానాటికీ మరిన్ని రాయితీలు ఇస్తున్నారు తప్ప అదనపు రాబడికి పూనుకోవటం లేదు. తక్కువ వేతనాలకు పని చేసే నైపుణ్యం అంతగా అవసరం లేని కార్మికులు ఇప్పుడు అమెరికాకు అవసరమని తెలిసినప్పటికీ ట్రంప్ వారి మీద దాడి ప్రారంభించాడు. లా÷-ఏంజిల్స్ భగ్గుమనడానికి కారణం కూడా ఇదే. ఎప్పుడో ఏళ్ల క్రితం వచ్చి అమెరికానే తమదేశంగా స్థిరపడిపోయిన వారిపై దాడి చేయడం దారుణం కాక మరోటి కాదు. వారు లేకుంటే ఏ పనీ నడవదని ట్రంప్‌కు కూడా తెలుసు. అయితే మూర్ఖుల నిర్ణయాలకు ప్రజలు బలి కావాల్సి ఉంటుంద్న నిజాన్ని ట్రంప్ రుజువు చేస్తున్నారు.

# రెండు ఇంజన్లు ఫెయిల్ కావడం అరుదు

### టేకాఫ్ కాగానే ప్రమాదానికి అదే కారణం

### బ్లాక్‌బాక్స్ ఆధారంగా ప్రమాద కారణాల విశ్లేషణ

**అహ్మదాబాద్,జూన్13 :** గుజరాత్ రాష్ట్రంఅహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలి 241 మంది ప్రాణాలు కోల్పోవడం దేశాన్ని దిగ్భ్రమలో ముంచింది. ఎందుకిలా జరిగిందన్న విశ్లేషణలు మొదలయ్యాయి. విమానానికి ఉన్న రెండు ఇంజన్లు ఫెయిల్ కావడం అన్నది అరుదైన విషయంగా పలువురు నిపుణులు భావిస్తున్నారు. అదికూడా టేకాఫ్ అయిన నిముషాల్లోనే జరగడం వంది అరుదని చెబుతున్నారు. ఇంజన్‌లో సాంకేతిక సమస్య వల్లే అహ్మదాబాద్‌లో విమాన ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. విమానానికి ఉన్న రెండు ఇంజన్లు ఫెయిల్ కావడం వల్ల ప్రమాదం జరిగినట్లు నిర్ధారణకు వచ్చారు.ఒక ఇంజన్‌లో సాంకేతికంగా లోపం వస్తే మరో ఇంజిన్‌తో విమానం నడుస్తుంది. కానీ గురువారం జరిగిన అహ్మదాబాద్ ప్రమాద సంఘటనలో రెండు ఇంజన్లు ఫెయిల్ కావడంతో ప్రమాదం జరిగిందని అంటున్నారు. ఇదో అరుదైన ఘటనగా వారు చెబుతున్నారు. ఇలాంటి సందర్భాలు తక్కువని భావిస్తున్నారు.రెండు ఇంజన్లకు ఇంధనం అందకపోవడం వల్ల ఒక్కసారిగా కుప్పకూలి పోయి ఉంటుందని అన్నారు. టేకాఫ్ అయిన క్షణాల్లోనే విమానానికి సిగ్నల్ వ్యవస్థ కట్ అయిందని... ఇంధనం కూడా అందలేదని అందుకే విమానం కూలిందని అన్నారు. విమాన ప్రమాదాలను మూడు రకాలుగా చూస్తారు. పక్షులు ఢీ కొట్టినా , వాతావరణం ప్రతికూలంగా ఉన్నా, టెక్నికల్ ఎర్రర్ వచ్చినా ప్రమాదాలు జరుగు తుంటాయి. దేశంలో ఇప్పటి వరకు రెండు ఇంజన్లు ఫెయిల్ అయ్యి ప్రమాదం జరగడం ఇదే మొదటిసారి. బ్లాక్ బాక్స్‌ను డీకోడ్ చేస్తే కెప్టెన్, ఫైలెట్ ఏం అలర్ట్ ఇచ్చారో తెలుస్తుంది. కెప్టెన్ మే డే అని అలర్ట్ అయితే ఏటీసీకి అందజేసినట్లు తెలుస్తోంది. రెండు ఇంజన్లు ఫెయిల్ అయినప్పుడు ఏటీసీ కూడా ఏమీ చేయలేదు . ఏటీసీ కేవలం సిగ్నల్ వ్యవస్థతో పాటు అబ్జర్వేషన్‌ను మాత్రమే చేయగలదని చెప్పుకొచ్చారు. 787 డ్రీం లైనర్ విమానం అత్యంత పటిష్టమైనదన్నారు. టెక్నికల్ సమస్యలు తక్కువగా వస్తాయన్నారు. గత 11 ఏళ్లుగా ఈ విమానం సేవలు అందిస్తోంది. కానీ తాజాగా జరిగిన ప్రమాదంలో మాత్రం 787 డ్రీమ్ లైనర్ కూడా ఫెయిల్ అయింది. నిజానికి విమానం బయలుదేరడానికి ముందు టెక్నికల్ సిబ్బంది తనిఖీలు చేస్తారు. వారు ఎలాంటి ఎర్రర్‌ను గుర్తించకపోవడం అన్నది అనుమానాలకు తావిస్తోంది. అందుకే అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై బ్లాక్ బాక్స్ డీకోడ్ చేస్తే అసలు విషయం తెలుస్తుందని నిపుణులు అంటున్నారు. బ్లాక్ బాక్స్‌లో కేవలం పైలట్, కో పైలట్ మాత్రమే వాయిస్ రికార్డు అవుతాయి తప్ప.. ప్రయాణికుల వాయిస్‌లు రికార్డ్ కావు. పైలెట్, కో పైలట్ ప్రయాణికులకు ఏదైనా అలర్ట్ చేసినా, సూచనలు చేసినా అవి రికార్డు అయ్యే ఛాన్స్ ఉంటుది. బ్లాక్ బాక్స్ అనేది మంటల్లో కాలిపోకుండా ఉండే విధంగా దాన్ని రూపొందిస్తారు. ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాలు చూస్తే టేక్ ఆఫ్ అయ్యే సమయంలో మాత్రమే ఎక్కువగా టెక్నికల్ సమస్యలు వచ్చిందన్నారు. ఇప్పటి వరకు టెక్నికల్ సమస్యల ఆధారంగానే ప్రమాద ఘటనపై విచారణ సాగుతోంది. ఇకపోతే ఇందులో విద్రోహానికి సంబంధించిన ఆనవాళ్లు ఉన్నాయా లేవా అన్న కోణంలోనూ దర్యాప్తు చేస్తారు.



# చింత జీవితాన్ని దహిస్తుంది!

(ఆధ్యాత్మికం )

**తిరుమల,జూన్ 13 :** చిత..చింతలో కేవలం సున్నా మాత్రమే తేడా. కానీ చితి మనిషిని దహనం చేస్తే..చింత జీవితాన్ని దహించేస్తుంది. అందువల్ల చింత కలిగివుంటే అది జీవితాన్ని నిలువెల్లా దహిస్తూనే ఉంటుంది. అందుకే ఏ కార్యమైనా సులువుగా పూర్తి కాదు. కార్యాన్ని పూర్తి చేసేందుకు సంకల్పంతో పాటు ఓపికా, లక్ష్యం కూడా అవసరం. పని కాకున్నా చింతించకుండా దానిని సాధించేందుకు దృష్టి పెట్టాలి. భవితకోసం చేసే ఆలోచనలు, కనే కలలు, అభిలాషలు, లక్ష్యాలు, కార్యాచరణ పథకాలు... వేటినైనా ఈ క్షణం నుంచే అమలుపరచాలి. జ్వరానికి ఔషధం ఈ క్షణం నుంచే తీసుకోవాలి. కూతురి పెళ్ళి చేయాలను కొంటే ఆ శుభకార్యానికి అవసరమైన యత్నాలకు ఈ క్షణమే శుభకరం. ఈ క్షణం ఎలా ఉపయోగించు కొన్నామా అన్నదానిపైనే రాబోయే క్షణాల్లో ఫలితాలు ఉంటాయి. నిన్న అన్నది గతం. రేపు అనేది ఎవరూ ఊహించని రహస్యం. ఈ క్షణాలు ఒక బహుమానం. వాటిని ఆస్వాదించాలి. చింతించడం వల్ల నిన్నటి బాధ తీరదు. ఏమవుతుందోననే దిగులువల్ల రేపు సంభవించే సంఘటనలో మార్పు రాదు. గతానికి, భవితకు వారధి ఈ క్షణం. మన వెనక గతం ఉంది. దానినుంచి నేర్చుకోవాలి. మన ముందు భవిష్యత్తు ఉంది. దానికోసం సిద్ధం కావాలి. కానీ ఈ క్షణం మనది... దానిలో జీవించాలి. క్షణాలు గడిచే కొద్దీ గంట గడచి పోతుంది. గంటలు గడచిపోతే రోజులు గతాలవుతాయి. మనం విశ్రాంతి తీసుకోవలసింది ఎప్పుడంటే... అందుకు బొత్తిగా మనకు సమయం లేనప్పుడే! అందువల్ల కార్యం ఏదైనా వెంటనేచేసే అలవాటు చేసుకోవాలి. వాయిదా పద్ధతి సరికాదు. చింతించం కూడా అంతమంచిదీ కాదు.

# మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

పసిడి ప్రియులకు బ్యాడ్ న్యూస్.. రాకెట్ వేగంతో దూసుకుపోతున్న బంగారం ధరలు తాజాగా ఆల్ -టైమ్ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. శుక్రవారం బంగారం ధరలు భారీగా పెరిగాయి. దీంతో తులం బంగారం ధర లక్ష రూపాయలు దాటింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,950 పెరగగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.2,120 పెరిగింది. దీంతో హైదరాబాద్ మార్కెట్ లో బంగారం ధరలు ఇలావున్నాయి. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 92,950 చేరుకోగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,400కు పెరిగింది. దీంతో తొలిసారి గోల్డ్ రేటు- లక్ష రూపాయలకు చేరుకుంది. ఇక ఎపిలోని విజయవాడ, విశాఖపట్నంలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కేజీ వెండి ధరపై 1,100 రూపాయలు పెరిగి.. 1,20,000కు చేరుకుంది.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
6 హైదరాబాద్ శనివారం 14 జూన్ 2025

# జర్నలిస్ట్ ఆత్మహత్యాయత్నం కారకులను అరెస్టు చేయాలి

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జే సురేంద్ర కుమార్



**నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య):** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల 'వార్త' జర్నలిస్టు నాగేశ్వర వరప్రసాద్, ఆత్మహత్య యత్నం విషయం తెలుసుకొని జగిత్యాల లోని ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి జర్నలిస్టు నాగేశ్వరరావుని పరామర్శించారు. వీరి కుటుంబానికి న్యాయం చేస్తామని వీరి కుటుంబానికి జర్నలిస్టు యూనియన్ అండగా ఉంటుందని ధైర్యాన్నిచ్చారు, వరప్రసాద్ ఆత్మహత్యాయత్నానికి కారకులైన వారిపై చట్టారీత్యా చర్యలు తీసుకొని.. నిందితులను అరెస్టు చేయాలని జగిత్యాల జిల్లా జర్నలిస్ట్ యూనియన్ టీయూడబ్ల్యూజే,ఐజేయు పక్షాన జిల్లా పోలీస్ యంత్రాంగానికి జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం అధికారులను కలిసి విన్నవించారు. ఇది జర్నలిస్టు వృత్తిపరంగా జరిగిన సంఘటన కాదు. కానీ.. జర్నలిస్టుగా రెండున్నర దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న వరప్రసాద్‌ను అతడి వ్యాపార పరంగా ఇబ్బందులకు, ఆర్థికంగా నష్టపరుస్తూ తీవ్ర మానసిక వేదనకు గురి చేసిన ఉదంతమిదని అభిప్రాయపడ్డారు.మెట్ పల్లి మండలం చౌవులమద్ది గ్రామ కుల సంఘానికి చెందిన 'భూమి కొనుగోలు' అంశంలో ఆ సంఘంలోని కొందరు పెద్దమనుషుల టార్చర్ భరించలేక ఆర్థికంగా నష్టపోయి జర్నలిస్టు నాగేశ్వర వరప్రసాద్ 10న అదే గ్రామంలో, వేధించిన వారి ఇంటి ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంటూ సూసైడ్ నోట్ లో వారి పేర్లు పేర్కొన్నాడు. ప్రస్తుతం జర్నలిస్టు జగిత్యాల్ ప్రైవేట్ ఆస్పత్రిలో కోలుకుంటున్నాడు.

### ప్రేక్షక పాత్రలో పోలీస్ యంత్రాంగం !

సూసైడ్ నోట్ లో తనను వేధించిన వారి పేర్లు స్పష్టంగా పేర్కొంటూ. నా మరణానంతరం నాకు రావాల్సిన డబ్బులు నా భార్య పిల్లలకు ఇప్పించాల్సిందిగా జిల్లా ఎస్పీ, కలెక్టర్ కు అందులో విజ్ఞప్తి చేశారు.

### 'రాజ్యాంగేతర శక్తులుగా కుల సంఘాలు'

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం కల్పించిన హక్కులు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు సమాజం మనుగడ కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. జిల్లాలో ప్రత్యేకంగా చౌవులమద్ది కుల సంఘ పెద్దలు కొందరు రాజ్యాంగేతర శక్తులుగా తాము చెప్పిందే వేదం, తాము అమలు చేస్తున్నది చట్టంగా కొనసాగుతున్న తీరుదారుణమన్నారు. జర్నలిస్టు నాగేశ్వర వరప్రసాద్, సంఘటన పట్ల జిల్లా సూపరిండిండెంట్ ఆఫ్ పోలీస్ ను కలసి వాస్తవాలు జరిగిన సంఘటన, ఆర్థికంగా నష్టపరిచిన కారకులను వెంటనే అరెస్టు చేయాలని ఎస్పీ కార్యాలయానికి వెళ్ళగా ఎస్పీ అందుబాటులో లేరు. జరిగిన సంఘటన తీరును నిశితంగా పరిశీలిస్తే కుల సంఘ పెద్దలకు మెట్ పల్లి పోలీస్ యంత్రాంగం పరోక్షంగా సహకారం ఇస్తున్నదనే అనుమానాలు ఉన్నాయనని.. జిల్లా జర్నలిస్టు యూనియన్ భావిస్తున్నదని తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి ప్రేరేపితులుగా సూసైడ్ నోట్ లో పేర్లు ఉన్నవారిపై చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

### భవిష్యత్ కార్యాచరణ

జర్నలిస్టుపై జరిగిన అన్యాయానికి రాష్ట్ర యూనియన్ నాయకత్వంతో చర్చించి జర్నలిస్టుకు అతని కుటుంబానికి న్యాయం కోసం త్వరలో జిల్లా కేంద్రంలో కార్యాచరణ ప్రణాళిక చేపట్టనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, పాత్రికేయులు ఏ రాజేందర్ రెడ్డి సిరిసిల్ల వేణుగోపాల్, కే.లక్ష్మారెడ్డి మునిపట్ల.దేవేందర్, గాజుల. మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాస్

**నేటి సాక్షి, కోరుట్ల:** ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వైద్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ అవరణ లో 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పురపాలక శాఖలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులకు,ఎస్ హెచ్ జీ,మహిళలకు అధికారులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు సుమారు 150 మందిని రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో చాలామంది బిజీ అయిపోయి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం లేదన్నారు.. ఫలితంగా తక్కువ వయసులోనే బీపీ, షుగర్, థైరాయిడ్, గుండే, కాలేయం తదితర సంబంధించిన వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునని చెప్పారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ ద్వారా నిర్వహించి వైద్య శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చేడూ అలవాట్లను మానివేయాలని, పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు.పట్టణ పారిశుద్ధ్యంలో పారిశుద్ధ కార్మికులు చేసే సేవలు మరువలేనివని, వీరు పారిశుధ్య విధులు నిర్వహిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారన్నారు. కావున ప్రతి ఒక్కరూ వారి సేవలను గుర్తించి వారిని గౌరవించాలని సూచించారు..మున్సిపల్ శాఖ కార్మికుల కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వైద్య సిబ్బందికి కమీషనర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సమీని, డాక్టర్ శృతిలయ, డాక్టర్ అనిల్, సూపర్వైజర్లు ధనుంజయ, భూషణ్, లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ మల్లికార్జున్, ల్యాబ్ టెక్నీషియన్లు సాజిద్ అలీ,రాము, రియాజ్, ఎస్ టి ఎస్ ఇమ్రాన్, హరీష్, సంతోష్, రమ్య, శంకర్, నాగరాజు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది అశోక్, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# జన ప్రతిధ్వని వేదిక రాష్ట్ర అధ్యక్షునిగా మహేష్ ఏకగ్రీవం



**నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య):** 'జన ప్రతిధ్వని వేదిక' (ఎన్జీఓ) స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర అధ్యక్షునిగా బాస మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన నియామకానికి సహకరించిన సభ్యులకు బాస.మహేష్ కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ సభ్యులు తనపై ఉన్న నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల మహేష్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సంస్థ సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సభ్యుల సలహాలు సూచనలు తీసుకొని సమన్వయముతో సంస్థ బలోపేతానికి ఆశయాల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని బాస మహేష్ ఒక ప్రకటనతో తెలిపారు.

# ట్రైబల్ జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

**నేటి సాక్షి, హనుమకొండ:** హన్మకొండ జిల్లాలో పనిచేస్తున్న ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు వివిధ పత్రికలలో, చానల్స్‌లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి బుధవారం సర్క్యులర్ జారీ చేశారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ,హన్మకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రయివేట్ పాఠశాల లో 50% రాయితీ ఇవ్వాలని కోరుతూ సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం స్పందించిన డిఇఓ వాసంతి ఈమేరకు ఒక సర్క్యులర్ లో ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్బంగా రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వెంకట్ నాయక్ మాట్లాడుతూ.. సమాజం లో బాధ్యతయుతంగా పని చేస్తున్నా జర్నలిస్ట్ ల పిల్లలకు రాష్ట్ర వ్యాప్తంగా రాయితీ కల్పించే దిశగా ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ కృషి చేస్తున్నదని అన్నారు. హన్మకొండ జిల్లా జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పించిన, డీఈవో వాసంతికి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి భానోత్ భాస్కర్ నాయక్, జిల్లా నాయకులు లావుడియా రాజు నాయక్, హన్మకొండ అధ్యక్షులు గూగులోతు హుస్సేన్, హైదరాబాద్ అధ్యక్షులు రామ్ కుమార్, అజ్మీర వెంకట్, లకావత్ సుమన్, భూక్య మోహన్ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# సామాజిక అక్షరాభ్యాసం



నేటి సాక్షి, జగిత్యాల: సామూహిక అక్షర అభ్యాసం లో జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము బడిబాటలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో జరుగుచున్న వివిధ కార్యక్రమాల అమలులో తేదీ 13 నాడు జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలల్లో "సామూహిక అక్షర అభ్యాసం"మరియు ఉన్నత పాఠశాలల్లో "బాలసభలు" నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి కె .రాము గారు మల్లాపూర్ మండలంలోని హుసేన్ నగర్ ప్రాథమిక పాఠశాలలో కొత్తగా నమోదైన(16) మంది విద్యార్థులకు అక్షర అభ్యాసం చేయించి వారందరికీ పలకలు అందజేసినారు. హాజరైన తలిదండ్రుల తో మాట్లాడుతూ ఇట్టి పిల్లలందరినీ క్రమంతప్పకుండా పాఠశాలకు పంపాలని, తప్పనిసరిగా పిల్లలను ఉన్నత స్థాయికి చేరేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. ఒత్తిడి లేని, నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుంది అని వచ్చిన తల్లిదండ్రులకు తెలిపారు. తర్వాత మండలంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించడం జరిగింది నిర్వాహకులకు మెనూ ప్రకారం గా, శిక్షణ తీసుకున్న ప్రకారం విద్యార్థులకు వడ్డించాలి అని సూచించారు. ఉన్నత పాఠశాల మొగిలిపేట లో జాతీయ స్థాయి స్కాలర్ షిప్ ఎంపికైన ఇద్దరు విద్యార్థులను అభినందించారు ,ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఆ సందర్భంలో నమోదు కోసం వచ్చిన విద్యార్థికి అడ్మిషన్ అందించి ఆరోజు, ఈరోజు అని చూడకుండా వెంటనే పాఠశాలల్లో నమోదు చేయునట్లు చూడగలరని ఉపాధ్యాయులకు సూచించారు.వీరి వెంట జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ మహేష్ పాల్గొన్నారు.

# పన్నీర్ బిర్యానీలో 'పన్నీర్'ను ఫీలవ్వాలంతే!



### కోరుట్ల రెస్టారెంట్లలో ఇదో విచిత్రం

**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** 'మైసూర్ బజ్జీ'లో 'మైసూర్' ఉంటుందా? ఉండదూ..! 'బొంబాయి రవ్వ'లో 'బొంబాయి' ఉంటుందా? ఉండదూ.! 'దిల్ పసంద్'లో 'దిల్'ఉంటుందా? ఉండదూ.! 'కలకత్తా పాన్'లో 'కలకత్తా' ఉంటుందా? ఉండదూ.! 'బందరు లడ్డూ'లో 'బందరు' ఉంటుందా.? ఉండదూ!! అట్లనే.. పట్నంల 'పన్నీరు బిర్యానీ'లో అన్నం పోన్కేసుకుంటే 'పల్లీలు'.. 'క్యారెట్ ముక్కలు' ఎట్లైతే ఏరుకుంటమో.. గట్ల 'పన్నీరు ముక్కల్నీ' అక్కడోటి.. ఇక్కడోటి.. లెంకుకుంట దినాలన్నట్టు! నూటిర్వై రూపాయల్వెట్టినా.. 'ఎంటికెమందం' గూడా ఓ రుచీ లేకపాయె.. ఓ పచీ లేకపాయె.. అస్సల్ ముక్కలేకపాయె..'ఛ్ఛా.'! ఇది కోరుట్ల లోని రెస్టారెంట్లలోని వంటకాల పరిస్థితి!

# వేములవాడ ఆలయ రోడ్డు భూ నిర్వాసితులకు పరిహారం పంపిణీ



### 40 మందికి చెక్కుల అందజేత

**నేటి సాక్షి, వేములవాడ:** వేములవాడ పట్టణంలో ఆలయ రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాల సముదాయంలో రాధాబాయి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ అధికారులు చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడలోని 40 మంది భూ నిర్వాసితులకు ఈ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం 14 జూన్ 2025 హైదరాబాద్




# సౌతాఫ్రికా టార్గెట్ 282 పరుగులు

## ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్ లో 207 పరుగులకు ఆలౌట్

క్రికెట్ అభిమానుల ఉత్కంఠను తారాస్థాయికి చేర్చిన ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ (WTC) ఫైనల్ 2025లో, దక్షిణాఫ్రికాకు ఆస్ట్రేలియా 282 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. లార్డ్స్‌లోని బౌలర్‌లకు స్వర్గధామమైన పిచ్‌పై ఈ లక్ష్యం దక్షిణాఫ్రికాకు ఒక సవాలుగా మారనుంది. ఆస్ట్రేలియా తమ రెండవ ఇన్నింగ్స్‌లో 207 పరుగులకు ఆలౌట్ కావడంతో, మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం 74 పరుగులతో కలిపి మొత్తం 281 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించుకుంది.మ్యాచ్ మొదటి రెండు రోజులు బౌలర్లదే ఆధిపత్యం. ఇరు జట్ల బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా శ్రమించారు. దక్షిణాఫ్రికా మొదటి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకు ఆలౌట్ కాగా, ఆస్ట్రేలియా 212 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్‌లో కూడా టాప్ ఆర్డర్ తడబడినప్పటికీ, మిచెల్ స్టార్క్(58), జోష్ హేజెల్ వుడ్(17) చివరి వికెట్‌కు విలువైన భాగస్వామ్యం నెలకొల్పి ఆస్ట్రేలియాను గౌరవప్రదమైన స్థితికి చేర్చారు.లార్డ్స్ లో 250కి పైగా పరుగుల లక్ష్యాన్ని ఛేదించడం టెస్ట్ చరిత్రలో కేవలం మూడు సార్లు మాత్రమే సాధ్యమైంది. 1984లో వెస్టిండీస్ 344 పరుగులను, 2004లో ఇంగ్లాండ్ 282 పరుగులను, 2022లో ఇంగ్లాండ్ 277 పరుగులను విజయవంతంగా ఛేదించాయి. ఈ గణాంకాలు దక్షిణాఫ్రికా ముందున్న సవాలును స్పష్టంగా తెలియజేస్తున్నాయి. అయితే, ఈ డబ్ల్యూటీసీ ఫైనల్‌లో ఏ క్షణంలోనైనా మ్యాచ్ స్వరూపం మారే అవకాశం ఉంది. పిచ్ ఇంకా బౌలర్లకు అనుకూలంగా ఉన్నప్పటికీ, నాలుగవ ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడానికి కొంత తేలికపడే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దక్షిణాఫ్రికా బ్యాటర్లు ఈ కఠినమైన లక్ష్యాన్ని ఛేదించి చరిత్ర సృష్టిస్తారా, లేదా ఆస్ట్రేలియా తమ బౌలింగ్ పదునుతో డబ్ల్యూటీసీ టైటిల్‌ను నిలబెట్టుకుంటుందా అనేది చూడాలి. తొలి రోజు తరహాలోనే రెండోరోజు బౌలర్ల హవానే నడిచింది. మొత్తం 14 వికెట్లు నేలకూలాయి. అంతకుముందు 43/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆట ప్రారంభించిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. డేవిడ్ బెడింగ్‌హమ్(111 బంతుల్లో 6 ఫోర్లతో 45), టెంబా బవుమా(84 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 36) టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కు 64 పరుగులు జోడించారు. ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్(6/28) ఆరు వికెట్లతో సౌతాఫ్రికా పతనాన్ని శాసించాడు. కమిన్స్‌కు తోడుగా మిచెల్ స్టార్క్(2/41) రెండు వికెట్లు తీయగా..జోష్ హాజెల్ వుడ్(1/27)కు ఓ వికెట్ దక్కింది. వర్షం అంతరాయం కలిగించడం సౌతాఫ్రికా కొంపముంచింది. వర్షం అనంతరం పిచ్ కండిషన్స్ బౌలింగ్‌కు అనుకూలంగా మారడంతో సౌతాఫ్రికా బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లోనూ సఫారీ బౌల ర్లు నిప్పులు చెరిగారు. దాంతో ఉస్మాన్ ఖవాజా(6), కామెరూన్ గ్రీన్(0), స్టీవ్ స్మిత్(13), ట్రావిస్ హెడ్(9), బ్యూ వెబ్‌స్టర్(9), ప్యాట్ కమిన్స్(6) తీవ్రంగా నిరాశపరిచారు. మిచెల్ స్టార్క్ సాయంతో అలెక్స్ క్యారీ పోరాడాడు. ఈ జోడీని విడదిసే అవకాశాలను సౌతాఫ్రికా చేజార్చుకుంది. డీఆర్ఎస్‌లను వృథా చేసుకోవడంతో పాటు స్టార్క్ ఇచ్చిన క్యాచ్‌లను అందుకోలేకపోయింది. దాంతో ఆసీస్ గౌరవప్రదమైన స్కోర్ అందుకుంది. సౌతాఫ్రికా విజయం సాధించాలంటే అద్భుతం జరగాలి. తొలి ఇన్నింగ్స్‌లో 200 పరుగులు చేయలేకపోయినా.. సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 200ప్లస్ లక్ష్యాన్ని అందుకోవడం కష్టమనే చెప్పాలి.



# టీ20 ఇన్నింగ్స్‌లో కొత్త ప్రపంచ రికార్డు

### సూర్యవంశీ, గేల్ రికార్డ్‌లను బ్రేక్ చేసిన ఫిన్ అలెన్



మేజర్ లీగ్ క్రికెట్ 2025 సీజన్ అద్భుతమైన ఆరంభాన్ని అందుకుంది. టోర్నమెంట్‌లోని మొదటి మ్యాచ్‌లోనే న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ ఫిన్ అలెన్ సంచలనం సృష్టించాడు. శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ తరపున వాషింగ్టన్ ఫ్రీడమ్ పై అలెన్ కేవలం 51 బంతుల్లో 151 పరుగులు చేసి, టీ20 క్రికెట్ చరిత్రలో పలు రికార్డులను బద్దలు కొట్టాడు. ఈ అసాధారణ ఇన్నింగ్స్‌తో శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ 123 పరుగుల భారీ తేడాతో వాషింగ్టన్ ఫ్రీడమ్‌ను చిత్తు చేసింది.ఫిన్ అలెన్ ఇన్నింగ్స్‌లో అత్యంత ఆకర్షణీయ-ంమైన అంశం అతను బాదిన సిక్సర్ల సంఖ్య. అలెన్ 19 సిక్సర్లు కొట్టి, టీ20 ఇన్నింగ్స్ లో అత్యధిక సిక్సర్లు బాదిన క్రిస్ గేల్ (18 సిక్సర్లు) రికార్డును అధిగమించాడు. 2017లో బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ లో రంగపూర్ రైడర్స్ తరపున క్రిస్ గేల్ ఈ రికార్డును నెలకొల్పగా, ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ కూడా 2024లో 18 సిక్సర్లతో ఈ రికార్డును సమం చేశాడు. ఇప్పుడు ఫిన్ అలెన్ 19 సిక్సర్లతో వారిద్దరినీ అధిగమించి సరికొత్త రికార్డు సృష్టించాడు. అలెన్ తన 150 పరుగులను కేవలం 49 బంతుల్లోనే సాధించి, టీ20 క్రికెట్ లో అత్యంత వేగంగా 150 పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. గతంలో ఈ రికార్డు డెవాల్డ్ బ్రేవస్ (52 బంతులు) పేరిట ఉండేది.ఫిన్ అలెన్ 151 పరుగుల ఇన్నింగ్స్ అత్యధిక వ్యక్తిగత స్కోరుగా నమోదైంది. గతంలో నికోలస్ పూరన్ 2023 ఫైనల్ లో చేసిన 137 పరుగులే అత్యధికం. కేవలం 34 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి, అత్యంత వేగవంతమైన సెంచరీని నమోదు చేశాడు. ఇది టీ20 ఫ్రాంచైజీ లీగ్ లలో క్రిస్ గేల్ (30 బంతులు, ఐపీఎల్ 2013) తర్వాత రెండో అత్యంత వేగవంతమైన సెంచరీ. శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్ అలెన్ విధ్వంసకర బ్యాటింగ్ పుణ్యమా అని 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 269 పరుగులు చేసింది. ఇది చరిత్రలో అత్యధిక టీమ్ స్కోరుగా నిలిచింది. అమెరికా గడ్డపై టీ20 మ్యాచ్ లో 200 పరుగుల మార్కును దాటిన తొలి జట్టుగా యునికార్న్స్ నిలిచింది. 123 పరుగుల తేడాతో గెలిచిన శాన్ ఫ్రాన్సిస్కో యునికార్న్స్, %మీాజ% చరిత్రలో అత్యధిక పరుగుల తేడాతో విజయం సాధించిన జట్టుగా రికార్డు సృష్టించింది. వాషింగ్టన్ ఫ్రీడమ్ కు కెప్టెన్ గా వ్యవహరించిన గ్లెన్ మాక్స్ వెల్, అలెన్ బ్యాటింగ్‌ను అభినందించాడు. పిచ్ బ్యాటింగ్ కు అనుకూలంగా ఉందని, బౌండరీలు చిన్నవిగా ఉన్నాయని, కానీ అలెన్ ఆధిపత్యం తమ ప్రణాళికలను దెబ్బతీసిందని పేర్కొన్నాడు. ఫిన్ అలెన్ ఈ రికార్డు బ్రేకింగ్ ఇన్నింగ్స్ తో మేజర్ లీగ్ క్రికెట్ 2025 సీజన్ కు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. రాబోయే మ్యాచ్ లలో మరిన్ని అద్భుత ప్రదర్శనలను ఆశించవచ్చు.




# అందరి దృష్టి భారత బ్యాటింగ్ లైనప్ పైనే..

### ఇంగ్లాండ్‌తో 20 నుంచి లీడ్స్‌లో తొలి టెస్టు

ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ 2025-27 సైకిల్‌ను ఈసారి విదేశాల్లో భారత్ ప్రారంభించబోతోంది. ఐదు టెస్టుల సిరీస్‌తో ప్రతిష్టాత్మక పోరును మొదలు పెట్టనుంది. ఇంగ్లాండ్‌తో ఈనెల 20 నుంచి లీడ్స్ మైదానంలో జరిగే తొలి టెస్టు ద్వారా చాలెంజింగ్ టెస్ట్ సిరీస్ ప్రారంభమవుతుంది. ఇక ఈ సారి దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లేకుండానే టీమిండియా ఈ టూర్ చేస్తోంది. పేపర్ పై అంత అనుభవం లేకుండా కనిపిస్తున్న భారత జట్టులో ప్రతిభకు కొదువలేదు. ఇప్పటికే దేశవాళీతోపాటు వివిధర రకాల ఎన్నో మ్యాచ్‌ల్లో రాణించిన అనుభవం భారత్ సొంతం. అయితే ఈ సిరీస్ లో అందరి దృష్టి భారత బ్యాటింగ్ లైనప్ పైనే ఉంది. సరికొత్తగా ప్రారంభం కాబోతున్న ఈ లైనప్ లో ఎవరెవరు ఆడాలో, ఇప్పటికే పలువురు దిగ్గజాలు సూచనలు చేశారు. తాజాగా మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప.. ఇంగ్లాండ్ లో బరిలోకి దిగబోయే భారత బ్యాటింగ్ లైనప్ పై వ్యాఖ్యానించాడు. ఒక ఓపెనర్‌గా యశస్వి జైస్వాల్ ఖాయం కాగా, ప్రస్తుత టూర్లో సత్తా చాటిన సీనియర్ బ్యాటర్ లోకేశ్ రాహుల్ ను జైస్వాల్ కు తోడుగా ఓపెనింగ్ చేయించాలని సూచిస్తున్నాడు. ప్రస్తుత టూర్లో ప్రాక్టీస్ మ్యాచ్ ల్లో ఒక సెంచరీ, ఫిఫ్టీతో సత్తా చాటాడు. అలాగే గతంలో ఇంగ్లాండ్ తోపాటు ఆసీస్ లోనూ రాణించిన అనుభవం అతని సొంతమని చెప్పాడు. ఇక నెంబర్ త్రీలో ఐపీఎల్లో విశేషంగా రాణించిన సాయి సుదర్శన్ ను తీసుకోవాలని సూచిస్తున్నాడు. దీంతో టాప్ త్రీ బలంగా ఉంటుందని పేర్కొన్నాడు. ఇక నాలుగో నెంబర్లో కెప్టెన్ శుభమాన్ గిల్, ఐదో స్థానంలో అనుభవం గల కరుణ్ నాయర్ ను ఆడించాలని సూచించాడు. అప్పుడే బ్యాటింగ్ లో స్థిరత్వం ఉంటుందని పేర్కొన్నాడు. ఇక ఆరో నెంబర్లో డాషింగ్ వికెట్ కీపర్ రిషబ్ పంత్ ను బరిలోకి దించాలని పేర్కొన్నాడు. ఇక ఏడో స్థానంలో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డిని ఆడించాలని సూచించాడు. పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్ గా ఆడిస్తే, అటు నాలుగో పేసర్ గానూ, ఇటు బ్యాటింగ్ లోనూ డెప్త్ ఉంటుందని పేర్కొన్నాడు. ఎనిమిదో స్థానంలో వెటరన్ స్పిన్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజాను ఆడించాలని సూచించాడు. దీంతో కుల్దీప్ యాదవ్ ను పక్కన పెట్టాలని పేర్కొన్నాడు. ఇక పేస్ బాధ్యతలను జస్ ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణలకు అప్పగించాలని, వీరికి తోడుగా నాలుగో పేసర్ గా నితీశ్ ఉంటాడని పేర్కొన్నాడు. ఇంగ్లాండ్ పరిస్థితులకు ఇదే బెస్ట్ బ్యాటింగ్ లైనప్ అని విశ్వాసం వ్యక్తం చేశాడు. తాజా లైనప్ తో జట్టు సమతూకంతో ఉందని వ్యాఖ్యానించాడు. ఏదేమైనా అటు కోచ్ గౌతం గంభీర్, ఇటు కెప్టెన్ గిల్ ఆలోచలకు తగిన ప్లేయింగ్ లెవన్ ఏ విధంగా ఉంటుందో తెలియాలంటే మరో వారం రోజులు ఆగక తప్పని పరిస్థితి నెలకొంది.

# ఇంగ్లాండ్ పర్యటన నుంచి మధ్యలోనే వెనుదిరిగిన గంభీర్



టీమ్ఇండియా ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. ఈ టూర్‌లో ప్రత్యర్థి ఇంగ్లాండ్‌తో భారత్ ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. జూన్ 20న తొలి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో భారత జట్టు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. శుక్రవారం ఇంగ్లాండ్‌తో ఇన్‌ట్రా స్క్వాడ్ మ్యాచ్ కూడా ఆడాల్సి ఉంది.ఈ పరిస్థితుల్లో హెడ్ కోచ్ గంభీర్ శుక్రవారం భారత్?కు బయల్దేరాడు. ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా ఇంగ్లాండ్ పర్యటన నుంచి మధ్యలోనే వచ్చేస్తున్నట్లు క్రీడా వర్గాలు తెలిపాయి. 'ఫ్యామిలీ ఎమర్జెన్సీ కారణంగా, భారత్ హెడ్ కోచ్ గంభీర్ ఇంగ్లాండ్ టూర్ నుంచి భారత్‌కు తిరిగి వచ్చేస్తున్నాడు' అని క్రీడా వర్గాలు మీడియాకు వెల్లడించాయి. కాగా, టీమ్ఇండియా ఆటగాళ్లతోపాటు గంభీర్ ఇటీవల ఇంగ్లాండ్‌కు బయల్దేరాడు. షెడ్యూల్ ప్రకారం అతడు సిరీస్ ముగిసే దాకా అక్కడే ఉండాలి. కానీ, వ్యక్తిగత కారణాల వల్ల ఇంతలోనే గంభీర్ తిరుగు ప్రయాణం అయ్యాడు.అయితే రోహిత్, విరాట్ రిటైర్మెంట్ అవ్వడం వల్ల సీనియర్లు లేకుండానే యువ కెప్టెన్ గిల్ సారథ్యంలో భారత్ ఈ సిరీస్ ఆడనుంది. ఈ నేపథ్యంలో గంభీర్ కూడా తిరిగి వస్తుండడం జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపే ఛాన్స్ ఉంది.

**భారత టెస్టు జట్టు :** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్

**భారత్‌తో తొలి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు :** షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్సే, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జామీ ఓవర్‌టన్, ఆలీ పోప్, జో రూట్, జామీ స్మిత్ (వికెట్), బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోష్ టోక్స్, క్రిస్

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...




## రామ్‌చరణ్‌తో త్రివిక్రమ్ మూవీ లేనట్లేనా?

రామ్ చరణ్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఒక సినిమా రూపొందే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. నిజానికి అదేమీ లేదని అర్థమయ్యేలా త్రివిక్రమ్ తరపున నిర్మాత నాగ వంశీ ఒక ట్వీట్ వేశాడు. ప్రస్తుతానికి వెంకటేష్, జూనియర్ ఎన్టీఆర్ సినిమాలను మాత్రమే త్రివిక్రమ్ ఫైనల్ చేశారని, ఆయనకు సంబంధించిన ఏ అప్‌డేట్ అయినా తాను సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తానని చెప్పాడు. అయితే, రామ్ చరణ్‌తో సినిమా ఉంటుందా, ఉండదా అనే చర్చపై అనేక వార్తలు వస్తున్నాయి. కానీ, ఇప్పట్లో రామ్ చరణ్ త్రివిక్రమ్‌తో సినిమా చేసే అవకాశం లేదు. ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా పూర్తయిన వెంటనే సుకుమార్ దర్శకత్వంలో మరో సినిమా సైన్ చేశాడు. ఆ సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా చేయాలనుకున్నాడు, కానీ కొన్ని అంతర్గత కారణాల వల్ల ఆ సినిమాను పక్కన పెట్టేశాడు. తాజా సమాచారం ప్రకారం, రామ్ చరణ్ సుకుమార్ సినిమా పూర్తయిన వెంటనే సందీప్ రెడ్డి వంగాతో సినిమా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ సినిమా దాదాపు ఫైనల్ అయినప్పటికీ, అధికారికంగా అనౌన్స్ చేయకపోతే నిజమని చెప్పలేం.





## రాజాసాబ్ టీజర్ విజువల్స్ లీక్

### షేర్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' జూన్ 16న ఈ సినిమా టీజర్ విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దీనికి లీకుల బెడద మొదలైంది. టీజర్ విజువల్ వీడియోలు కొన్ని నెట్టింట లీక్ అయ్యాయి. దీనిపై టీమ్ స్పందించింది. లీక్ కంటెంట్‌ను షేర్ చేసేవాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఎవరైనా 'రాజాసాబ్' కంటెంట్‌కు సంబంధించిన అనధికారక వీడియోలు, ఫొటోలు షేర్ చేస్తే వారి సోషల్ మీడియా అకౌంట్‌ను తక్షణమే నిలిపివేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొంది. సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు చిత్రబృందం ఎంతో కష్టపడుతోందని దానికి అందరూ సహకరించాలని కోరింది. ప్రభాస్ మొదటిసారి హారర్ నేపథ్యంలో ఉన్న కథలో నటిస్తుండటంతో అందరి దృష్టి 'ది రాజాసాబ్' పైనే ఉంది. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా ఇది విడుదల కానుంది. దీని టీజర్ జూన్ 16న రిలీజ్ చేయనున్నట్లు టీ-మ్ ఇప్పటికే ప్రకటించింది. ఈ టీజర్ రిలీజ్ కోసం ఓ భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేసినట్లు- వార్తలు వస్తున్నాయి. దీనికోసం జాతీయ మీడియాకు కూడా ఆహ్వానాలు అందినట్లు- సమాచారం. ఈ ఈవెంట్‌లో 'రాజాసాబ్' కోసం వేసిన భారీ సెట్‌ను కూడా చూపించనున్నట్లు- తెలుస్తోంది. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్, సంజయ్‌దత్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## కుబేరా ప్రీఈవెంట్ వాయిదా.. 15కు రీషెడ్యూల్

ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల రూపొందించిన చిత్రం 'కుబేర ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా పడింది. అహ్మదాబాద్ విమానప్రమాదం కారణంగా వాయిదా వేశారు. ధనుష్, రష్మిక ,నాగార్జున కీలక పాత్రలో నటించారు. త్వరలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్న నేపథ్యంలో శుక్రవారం 'కుబేర' ఈవెంట్ నిర్వహించాలని టీమ్ భావించింది. గురువారం జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం దృష్ట్యా ఆ ఈవెంట్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను తిరిగి జూన్ 15న ఆదివారం సాయంత్రం నిర్వహించనున్నట్లు చెప్పింది. ముందు అనుకున్నవిధంగానే హైదరాబాద్‌లోనే ఈ కార్యక్రమం జరగనుందని తెలిపింది. సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్‌మోహన్‌రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన వ్యక్తికి.. వీధుల్లో జీవించే ఓ అతి పేదవాడికి మధ్య జరిగే సంఘర్షణే ఈ చిత్ర ప్రధాన ఇతివృత్తం. ఇందులో హవాలా, మనీలాండరింగ్ తదితర అంశాలు మిళితమై ఉంటాయి. దీంట్లో నటులు ఎక్కడా కనిపించరు. కేవలం పాత్రలు మాత్రమే కనిపిస్తాయని పుస్కుర్ రామ్‌మోహన్‌రావు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో దీనిని విడుదల చేయనున్నట్లు- చెప్పారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన 'కుబేర' ఈనెల 20న విడుదల కానుంది.




## ఇండస్ట్రీలో శంకర్ కుమార్తె పుంజుకునేదెప్పుడు?

ఇండస్ట్రీలో స్టార్ డైరెక్టర్ శంకర్ కుమార్తె జర్నీ ఎలా సాగుతుంది? అదితి శంకర్ స్టార్ లీగ్ లో చేరడానికి ఇంకా ఎంత సమయం పడుతుంది? నాలుగేళ్ల ప్రయాణంలో నటిగా ఎంతవరకూ సక్సెస్ అయింది? అమ్మడి సక్సెస్ గ్రాఫ్ ఎలా ఉంది? అంటే చాలా సంగతులు చర్చించాలి. సినిమా అంటే ఓ కల. ఈ రంగంలో స్టార్ హీరోయిన్ గా ఎదగాలని అందరికీ ఉంటుంది. కానీ సక్సెస్ అయ్యేది కొందరే. అందుకు అదృష్టం కూడా కలిసి రావాలి. మరి ఈ దశలో అదితి శంకర్ జర్నీ ఎలా ఉందో చూద్దాం. 'వీరుమాన్' తో అదితి శంకర్ సినిమా ప్రయాణం మొదలైన సంగతి తెలిసిందే. కోలీవుడ్ లో ఆ సినిమా మంచి విజయం సాధించింది. అటుపై 'మావీరన్' లో ఛాన్స్ అందుకుంది. ఈసినిమా కూడా బాగానే ఆడింది. ఈ రెండు ఏడాది గ్యాప్ లోనే రిలీజ్ అయ్యాయి. అటుపై తమిళ్ లోనే 'నేసిప్పాయ' అనే సినిమాలో నటించింది. ఇది మాత్రం ఆశించిన ఫలితాన్ని సాధించలేదు. సరిగ్గా ఇదే సమయంలో టాలీవుడ్ లో ఛాన్స్ వచ్చింది. అదే 'భైరవం'. అదితి హీరోయిన్ గా నటించిన తెలుగు సినిమా ఇటీవలే రిలీజ్ అయింది. కానీ టాలీవుడ్ డెబ్యూ మాత్రం నిరాశనమే మిగిల్చింది. ఇందులో అదితి నటనపై విమర్శలే వ్యక్తమయ్యాయి. ఆ పాత్రకు ఏమాత్రం సూట్ కాలేదని రివ్యూల్లో తేలిపోయింది. అందులో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కు పెయిర్ గా సెట్ అవ్వలేదని విమర్శలొచ్చాయి.




## ఆల్ఫా సర్ ప్రైజ్ కోసం అలియా ఫుల్ హార్డ్ వర్క్.. బ్లాక్ బస్టరేనా?

బాలీవుడ్ భామలు ఆలియా భట్, శార్వరీ వాఘ్.. లీడ్ రోల్స్ లో ఆల్ఫా మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. శివ్ రావేల్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను బాలీవుడ్ అగ్ర నిర్మాణసంస్థ యశ్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది. అయితే ఆ సంస్థకు చెందిన స్పై యూనివర్స్‌లో రాబోతున్న మొదటి మహిళా స్పై మూవీ కావడంతో భారీ అంచనాలున్నాయి. అనిల్ కపూర్, బాబీదేవోల్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. హృతిక్ రోషన్ క్యామియో రోల్ లో కనిపించనున్నారు. అయితే ఆల్ఫా మూవీలో నెవ్వర్ బిఫోర్ అనేలా యాక్షన్ సీన్స్ ఉండనున్నట్లు ఇప్పటికే టాక్ వినిపించింది. హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్ సమక్షంలో యుద్ధపోరాట సన్నివేశాలను తీస్తున్నట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఆల్ఫా మూవీలో స్పెషల్ సాంగ్ ఉన్నట్లు తెలుస్తోంది. హై-ఆక్టేన్, గ్లామరస్ ఎక్స్ ట్రా వాగాన్ గా సాంగ్ ఉండనున్నట్లు సమాచారం. ఆ పాటలో ఆలియా భట్, శార్వరీ వాఘ్ కనిపించనున్నారట. వారిద్దరూ సాంగ్ లో ముందెన్నడూ చూడని అవతార్ లో కనిపిస్తారని టాక్. ఇప్పటికే సాంగ్ కోసం స్టూడియోలో ప్రాక్టీస్ చేస్తున్నారని తెలుస్తోంది. గంటల తరబడి రిహార్సల్స్ లో నిమగ్నమై ఉన్నారని సమాచారం. సినిమా కోసం హార్డ్ వర్క్ చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. సాంగ్ అదిరిపోయేలా ఉండేందుకు కష్టపడుతున్నారని వినికిడి. సాంగ్ కోసం జిమ్ సెషన్స్ కు వెళ్తున్నారని టాక్ వినిపిస్తోంది.



## జూలై 18న లాక్ చేసిన హరిహరవీరమల్లు?

ఎన్నో వాయిదాల తర్వాత హరిహర వీరమల్లు సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందని అందరూ భావించిన తరుణంలో, సిజీ వర్క్స్ పూర్తి కాకపోవడంతో సినిమాను నిరవధికంగా వాయిదా వేశారు. నిజానికి, ఈ సినిమా 12న రిలీజ్ కావాల్సి ఉంది. విజువల ఎఫెక్ట్స్ కోసం రిలీజ్ చేయడం లేదని అనౌన్స్ చేశారు. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను వచ్చే నెల 18వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాను డైరెక్టర్ క్రిష్ మొదలుపెట్టారు, కానీ బడ్జెట్ సమస్యల కారణంగా ఆయన తప్పుకోవడంతో, నిర్మాత ఏ.ఎమ్. రత్నం కుమారుడు జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించి సినిమాను పూర్తి చేశాడు. ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందుతోంది. మొదటి భాగం ఇప్పుడు రిలీజ్‌కు సిద్ధమవుతోంది. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా వచ్చే నెల రిలీజ్ అయితే, ఈ నెల మొత్తం బాక్స్ ఆఫీస్ కాస్త డల్‌గానే ఉండే అవకాశం కనిపిస్తుంది. తెలంగాణ రాబిన్ హుడ్‌గా పేరున్న పండుగ సాయన్న బయోపిక్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు- గతంలో ప్రచారం జరిగింది. మొగల్ కాలంలో వారిని ఎదిరించి, దోచి, పేదలకు పంచిపెట్టాడని ప్రచారం ఉంది. ఈ పాత్రలో పవన్ కళ్యాణ్ ఒదిగిపోయాడని అంటు-న్నారు. మొత్తానికి, ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అధికారికంగా ప్రకటించే వరకు నమ్మలేం. అధికారికంగా ప్రకటించినా, సినిమా రిలీజ్ అయ్యే వరకు వస్తుందా లేదా అనేది చెప్పలేని పరిస్థితి.




Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



శనివారం
14 జూన్ 2025

## మంత్రి శ్రీహరిని కలిసిన సీతా దయాకర్ రెడ్డి



**నేటి సాక్షి,నారాయణపేట , జూన్ 13 :**పేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వాటికి శ్రీహరి మంత్రి గా ఎంపిక పట్ల శుక్రవారం నాడు బాలల హక్కుల కమిషన్ చైర్మన్ శ్రీమతి కొత్తకోట సీతాదాయకర్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. క్రమంలో నాయకులతోపాటు వారి తనయుడు కార్తిక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేటలో నేడు విద్యుత్ అంతరాయం



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 13 :**నారాయణపేట పట్టణంలో 33/11 కె.వి. ఉప విద్యుత్ కేంద్రంలో శనివారం ఫీడర్స్ పునరుద్ధరణ పనుల కారణంగా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ. మహేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు . కావున నారాయణపేట విద్యుత్ వినియోగదారులు , రైతులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు. ఈ ఉప విద్యుత్ కేంద్రంలో ఉన్న ఫీడర్స్ వైజేఆర్ ఫీడర్, చిల్డ్రన్ ఆసుపత్రి, సివిల్ -1, సివిల్ -2, జిలాల్ పూర్, సత్యసాయి ఫీడర్ లకు విద్యుత్ సరఫరా ఉందని వీటి పరిధిలో ఉన్న కాలనీల్లో సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. అలాగే నారాయణపేట మండలం సింగారం ఫీడర్ పంప్ హౌస్ ఫీడర్ సైతం ఉదయం 8 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

## నారాయణపేట మండలంలో తపస్ బడిబాట విస్తృత ప్రచారం



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 13 :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రచార రథం ద్వారా నారాయణపేట మండలంలోని కోటకొండ తిరుమలాపురం, అభంగాపురం, బండగొండ విస్తృతంగా బడిబాట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటకొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ మన అందరి లక్ష్యం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచడమే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల గౌరవ అధ్యక్షులు శంకర్ నాయక్, తపస్ నాయకులు శ్రీనివాస్,రమణ, అంబర్నాథ్, చంద్రకాంత్, సాయి కిరణ్,,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విమాన ప్రమాదం జరగడం దురదృష్టకరం

**కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు ముస్కు ఉపేందర్ రెడ్డి**



**నేటి సాక్షి, గన్నేరవరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ అహ్మదాబాద్ లో జరిగిన ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విమాన ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరం బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి వేగంగా సమర్థవంతంగా సహాయక చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## మసీదు చైర్మన్ గా ఎన్నికైన మస్తాన్



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :**కోనరావుపేట్ మండలం నిజామాబాద్ గ్రామం చాందినగర్ నూర్ మజీద్ కమిటీ చైర్మన్ గా సయ్యద్ మస్తాన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ తనకు వీలైనంతవరకు మసీదును ముందుకు తీసుకెళ్తానని నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షేక్ బడే మియా,మొగల్ ,బడే మియా బడే సబ్, కరీం చంద్, సర్జ మదర్, ఇమామ్ సలీం గౌస్ భాష, మదర్ పెద్దమోతి,యాకూబ్ హుస్సేన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# ప్రైవేటు పాఠశాలల ఫీజు లు నియంత్రించాలీ

**పేట జిల్లా కలెక్టరేట్ ఏఓకు వినతి పత్రం అందజేసిన ప్రజాసంఘాల నేతలు**



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 13 :**నారాయణపేట జిల్లా కేంద్రంతోపాటు మరికల్, కోస్గి ,మద్దూర్, మక్తల్ తదితర పట్టణాలలో ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం తమ ఇష్టానుసారంగా ఫీజులు నిర్ణయించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు బాలప్ప ,ఉడ్మల్ గిద్ద గోపాల్ సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం కలెక్టర్ రేట్ ఏవో జయసుధ గారికి శుక్రవారం రోజు వినతి పత్రం అందజేశారు .ప్రైవేటు పాఠశాలల సరిపడు గదులు, మైదానము కనీస వసతులు కొరవడినవని తెలిపారు .అధిక బస్సు ఛార్జ్ వసులు చేస్తున్నారన్నారు టెక్స్ట్ బుక్స్, యూనిఫామ్స్ , షూస్ టై బెల్టు ప్రైవేట్ అందిస్తూ ప్రభుత్వ నిబంధనాలను అతిక్రమిస్తున్నాయని ఇలాంటి పాఠశాలలపైన చట్టపరమైన చర్యలు తీసుకో వాలన్నారు .జిల్లాలో కొన్ని పాఠశాలల ను యజమానులు విద్యాశాఖ అనుమతి లేకుండా నడుపుతున్నారని ఇట్టి పాఠశాలల యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఈ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శివకుమార్ దామోదర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# సామూహిక అక్షర అభ్యాసన కార్యక్రమం

**పేట జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవింద్ రాజ్**



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 13 :**ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ మరియు ప్రాథమిక పాఠశాల జాజాపూర్ లో సందర్శించి ప్రాథమిక పాఠశాల జాజాపూర్ సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులను పాఠశాలలో అధిక సంఖ్యలో అడ్మిషన్ చేయించాలని పాఠశాలలో అన్ని వసతులు ఉంటాయని వాటిని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఆశిస్తున్న ఆంగ్ల మాధ్యమ బోధన ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత చక్కగా కొనసాగుతున్నదని తెలియజేశారు ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ఏకరూప దుస్తులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందించడం జరుగుతుందని మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది కార్యక్రమంలో ఉన్నత పాఠశాల జాజాపూర్ ప్రధానోపాధ్యాయురాలు భారతి మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పద్మజ మరియు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బాలమణి జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ నరసింహ నరసింహులు లక్ష్మణ్ ప్రతాప్ రఘురాం రెడ్డి మధుసూదన్ రావు బాలకృష్ణ గీత రజిత అంగన్వాడి టీచర్ కమలాబాయి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలి

**హెచ్.ఎం సునీత**



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** కమ్మకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, ప్రధానోపాధ్యాయురాలుగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సునీతను ఆ పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శుక్రవారం దుశ్శా లువా కప్పి, పండ్లు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సన్మానించి స్వాగతాభినందనలు పలికారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని, బోధనలో సులభతరమైన మెలకువలు ప్రదర్శిస్తూ నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. అదేవిధంగా క్రమశిక్షణతో కూడిన ఎదుగుదల, సంస్కారం నేర్పించేందుకు సన్నద్ధం కావాలని కోరారు మండలంలోని పాఠశాలల్లో మన పాఠశాల ఆదర్శం కావాలని అన్నారు కార్యక్రమంలో ఎస్.ఎల్.టి. ఏ జిల్లా అధ్యక్షులు దొడ్డ ఉమామహేశ్వర్, ఐ.వెంకటరామయ్య, కృష్ణార్జున రెడ్డి, దిలీప్ కుమార్, బ్రహ్మం ,శ్రీరాములు, కోటేశ్వర బాబు, ముని రాజ, విశ్వనాథం, సుబ్రహ్మణ్యం ,జ్యోతి ,శాంతి, భార్గవి , లీలారాణి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# చిన్న హాస్పిటల్స్ ను అడ్డుకోవడం సరైన పద్ధతి కాదు

- అప్నా వైద్యులకు అండగా ఉంటుంది
- హాస్పిటల్స్ స్థాపనను అడ్డుకుంటే ఊరుకోం
- అప్నా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఏ.వి సుబ్బారెడ్డి
- కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన అప్నా నేతలు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ప్రజలకు అత్యంత చేరువలో ఉండే చిన్న హాస్పిటల్స్ ను అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని,అత్యవసర సమయంలో మొదట చిన్న హాస్పిటల్సే ఉపయోగపడతాయన్న విషయాన్ని ప్రజలు ఆలోచించి చిన్న హాస్పిటల్స్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హెూమ్స్ అసోసియేషన్(అప్నా) రాష్ట్ర అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పిటల్ అండ్ నర్సింగ్ హెూమ్స్ ఆఫ్ ఇండియా ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ డాక్టర్ ఏ.వి సుబ్బారెడ్డి కోరారు. జూన్ 9వ తేదీ సోమవారం తిరుపతిలోని ఓ 20 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని ఆపాలని వచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం అప్నా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సుబ్బారెడ్డి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డాక్టర్ జనార్దన్,తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రవిరాజు, కార్యదర్శి డాక్టర్ మారుతి కృష్ణ, కోశాధికారి డాక్టర్ దామోదర్ తో కలిసి నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ హాస్పిటల్స్, వైద్యులు ఉన్నది ప్రజల ప్రాణాలను కాపాడేందుకే తప్ప,వారిని ఇబ్బంది పెట్టేందుకు కాదని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించి వైద్యులకు అండగా ఉండాలన్నారు. నియమ నిబంధనల ప్రకారం నిర్మిస్తున్న 20 పడకల ఆసుపత్రిని అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొంతమంది స్వలాభాల కోసం హాస్పిటల్స్ ను అడ్డుకోవడం వలన రానున్న రోజులలో రాష్ట్రలోనే కాదు దేశాలలో కూడ చిన్న ఆసుపత్రులు అనేవి లేకుండా కనుమరుగై పోతాయని గుర్తు చేశారు. మన పరిసర ప్రాంతాలలో చిన్న ఆసుపత్రిలు ఉండడం వలన అత్యవసర సమయంలో అవసరమైన వైద్యం అందించడమే కాక పెద్ద ఆసుపత్రికి వెళ్లే లోపు రోగికి కావలసిన కనీస వైద్యాన్ని పొందగలమన్న విషయాన్ని గ్రహించాలన్నారు. ఈ రోజుల్లో రూరల్,ఏరియాలలో,తాలూకా హెడ్ క్వార్టర్లలో కానీ,చిన్న చిన్న పట్టణాలలో కానీ వైద్యం అందరికీ అందుబాటులో ఉండేది ఒక గవర్నమెంట్ హాస్పిటల్ మరియు ఈ చిన్న హాస్పిటల్స్ అన్నారు. డాక్టర్లకి ఏమీ వాళ్లు ఎంతో బాగా సంపాదిస్తానన్నారు అన్నది ఒకప్పటి మాట,ప్రస్తుతం దాదాపు 50 శాతం హాస్పిటల్స్ నష్టాల్లోనే నడుస్తున్నాయని,తాము చేసిన వృత్తికి న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే ఎంతోమంది వైద్యులు వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,అలా కాదని హాస్పిటల్ స్థాపనను వ్యతిరేకిస్తే నష్టపోయేది మనమే అన్న విషయాన్ని గ్రహించాలన్నారు. అలా చేస్తే అప్నా చూస్తూ ఊరుకోదని,వైద్యులకు అప్నా ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇస్తున్నామన్నారు. అదేవిధంగా దేనిని కమర్షియల్ చేయాలి,దేనిని నాన్ కమర్షియల్ చేయాలి అన్న విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టి 20 బెడ్లు,20 కంటే తక్కువగా ఉన్న బెడ్లకు రూల్స్ సరళతరం చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. వచ్చిన ఫిర్యాదు పై వెంటనే స్పందించి దాని నియమ నిబంధనలు తెలుసుకొని సమస్య పరిష్కరించిన కమిషనర్ కు ఈ సందర్భంగా అప్నా తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన తెలియజేశారు. అనంతరం అప్నా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రవిరాజు,డాక్టర్ మారుతి కృష్ణ మాట్లాడుతూ మన కాలనీలో హాస్పిటల్ వస్తే మనకే మంచిది అన్న విషయం ప్రజలు గ్రహించాలన్నారు. స్కూల్స్, అపార్ట్మెంట్స్,షాపింగ్ కాంప్లెక్సు లాంటి వాటికి లేని అభ్యంతరాలు మన ప్రాణాలను కాపాడే హాస్పిటల్స్ కు వచ్చిందా అని ఆవేదన వ్యక్తం చేశారు. మన ప్రాంతంలో హాస్పిటల్స్ కావాలి అని అడగాలి తప్ప వద్దు అనడం సరైన పద్ధతి కాదని,హాస్పిటల్స్,వైద్యుల సమస్యలపై తాము ప్రభుత్వంతో కూడా ఫైట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం అనుమతులు ఉన్నాయి- కమిషనర్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదు మేరకు హాస్పిటల్ స్థాపనకు కావలసిన నియమ నిబంధనలన్నీ ఎంక్వయిరీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం అన్ని అనుమతులు ఉండడంతో హాస్పిటల్ నిర్మాణం కొనసాగించేందుకు పర్మిషన్ ఇవ్వడం జరిగిందని కమిషనర్ మౌర్య తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
14 జూన్ 2025


# ధన్వాడలో అక్రమంగా ఉండు మట్టి వ్యాపారం

## టిఆర్ఎస్ ధన్వాడ మండల మద్దిలేటి వెంకటరెడ్డి తాసిల్దార్, పోలీస్ స్టేషన్లో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 13 :** నారాయణ పేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని పెద్ద చెరువు నుండి ఉండు మట్టి తరలించి వ్యాపారం చేస్తున్నారని టిఆర్ఎస్ ధన్వాడ మండలం అధ్యక్షులు మదిలేటి వెంకట్రెడ్డి ఆరోపించారు. శుక్రవారం జిల్లాలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వండ్రు మట్టి తిప్పర్లపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం చేశారు. టిప్పర్లు స్పీడు వేగాన్ని త్రించే చర్యలు తీసుకోవాలంటూ ధన్వాడ ఎస్సై రాజేంద్ర కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. నామమాత్రంగా 50 ట్రిప్పులు టాక్స్ చెల్లించి వెయ్యి ట్రిప్పులు అక్రమంగా వ్యాపారాన్ని చేసి సొమ్ము చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. అక్రమంగా పొందు మట్టి వ్యాపారాన్ని అరికట్టాలని లేనిచో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన, రాస్తారోకో కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. వండు మట్టి రైతు పొలాలకు అందాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సుధీర్ కుమార్, జుట్ల సత్యనారాయణ గౌడ్, బి. మల్లేష్ గౌడ్, మహమ్మద్ నాజర్ అహ్మద్, ఇర్ఫాన్, లక్ష్మారెడ్డి, మంది పల్లి సురేందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్, గోవిందు, రాజేందర్ రెడ్డి, వెంకటప్ప, సమీర్, చిట్టెం శివారెడ్డి, ఏ. బాలరాజ్, జి నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# చిత్తూరు, బెంగళూరు రహదారిలో ఘోర రోడ్డుప్రమాదం

## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**నేటి సాక్షి, ,చిత్తూరు :**చిత్తూరు, బెంగళూరు జాతీయ రహదారిలో జరిగిన ఘోర రోడ్డుప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. విజయవాడలో ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ. గంగాధర నెల్లూరు తెలుగు దేశం పార్టీ నాయకుల ద్వారా దుర్ఘటనకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకున్నారు. మరీ ముఖ్యంగా జీడి నెల్లూరు నియోజకవర్గానికి చెందిన తెలుగు తమ్ముళ్ళు మృత్యువాత పడటం పట్ల ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఇలాంటి ఘటనలు జరగడం విచారకరమన్నారు. ఈ ఘటనలో వెదురుకుప్పం మండలం, ఆళ్లమడుగు చెందిన టీడీపీ నాయకులు కేశవులు రెడ్డి, ఎస్ఆర్ పురం మండలం, పుల్లూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రమేష్ కుమార్తె, బి. టెక్ చదువుతున్న తులసి మృతిచెందడం దురదృష్టకరమన్నారు. మృతులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ..., గాయాలపాలైన వారికి అత్యవసర సేవలు అందించాలని ఆయన వైద్యులకు సూచించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం..., పార్టీ అండగా నిలుస్తుందని భరోసానిచ్చారు.



# మున్సిపాలిటీ అభివృద్ధికి నిధుల మంజూరు హర్షనీయం



## సిఎం, మంత్రి లక్ష్మన్కుమార్, మాజీ మంత్రి జీవన్రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం

**నేటిసాక్షి, రాయికల్ :**రాయికల్ మున్సిపాలిటీ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 15 కోట్ల నిధులను మంజూరు చేయడం హర్షనీయమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని అంగడి బజార్లో మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఏర్పడ్డ 18 మున్సిపాలిటీల అభివృద్ధికి అర్బన్ లోకల్ బాడీ పథకం కింద రూ. 270 కోట్లు నిధులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించారని అన్నారు. కాగా రాయికల్ మున్సిపాలిటీకి రూ. 15 కోట్ల నిధులను మంజూరు చేశారన్నారు. గత ప్రభుత్వం రాయికల్ మున్సిపాలిటీ కేటాయించిన రూ. 25 కోట్ల నిధులను ప్రణాళిక లేకుండా పనులు చేపట్టారని విమర్శించారు. ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలే తప్ప అవసరంలేని పనులు చేపట్టడంతో నిధులు దుర్వినియోగమయ్యాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 15 కోట్ల నిధులను ప్రజా అభిప్రాయం మేరకు అభివృద్ధికి కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మహిళ అధ్యక్షురాలు తాటిపాముల మమత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ, షర్మిల, లత, నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి, బాపురపు నర్సయ్య, ఎద్దండి దివాకర్, బత్తిని భూమయ్య, వాసం దిలీప్, షాకీర్, కడకుంట్ల నరేష్, మున్ను, షంషీర్, అశోక్, మోబిన్, రాకేష్ నాయక్, రాజేష్, సంతోష్, నరసింహారెడ్డి, రాజారెడ్డి, ఆనందం, లక్ష్మీనారాయణ, రవి, తదితరులు పాల్గొన్నారు.


# క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వం లభిస్తుంది

## ప్రతి మండలానికి ఒక క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధృఢత్వం లభిస్తుందనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో నిర్వహించిన మూడపల్లి ప్రీమియం లీగ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా విలేజ్ టూ విలేజ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. వారు మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందనీ తెలిపారు. మన ప్రాంతంలో అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు. గతంలో విద్యార్థి దశలో ఉన్న సమయంలో కోర్టు లైన్ పోసే వాడినని అప్పటి రోజులను గుర్తు చేసుకున్నారు. ఎల్లప్పుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహారాలు ఉ ంటాయని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డి పోటీలు జిల్లా పరిదిలో తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాలకు పెద్ద పీట వేస్తున్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు జీవితంలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనే ధైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు. సిరిసిల్ల ప్రాంతంలో మంత్రుల చేతుల మీదుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగి%శీ%దన్నారు మన ప్రాంతంలో కోరుట్ల, సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో క్రీడాకారులకు నూతన స్టేడియం లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే సిరిసిల్ల పట్టణంలో బతుకమ్మ తెప్ప వద్ద క్రీడా ప్రాంగణాన్ని చూడటం జరిగిందనీ తెలిపారు.. గ్రామీణ ప్రాంతాల్లోనీ క్రీడాకారులను వేలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు.



# రెవెన్యూ సదస్సుకు మంచి స్పందన



**నేటిసాక్షి, రాయికల్ :** రెవెన్యూ సదస్సులకు మంచి స్పందన లభిస్తుందని రాయికల్ తహసీల్దార్ నాగార్జున తెలిపారు. రాయికల్ పట్టణంలోని గుడెటి రెడ్డి సంఘంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రైతుల సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. రైతులు రెవెన్యూ సదస్సులను చక్కగా వినియోగించుకుంటున్నారని రైతుల భూ సమస్యలను సాధ్యమైనంతా త్వరగా పరిష్కరిసాతమని తెలిపారు. కాగ రాయికల్, మూటపెల్లి గ్రామాల్లో రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి వినతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ దేవదాస్, సింగిల్విండో అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, కొయ్యడి మహిపాల్రెడ్డి, గోపి రాజరెడ్డి, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికురాలికి టీచర్ల ఆర్థిక సహాయం



**నేటిసాక్షి, రాయికల్ :**క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మధ్యాహ్న భోజన కార్మికురాలికి టీచర్లు ఆర్థిక సాయం చేసిన సంఘటన రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో శు క్రవారం జరిగింది. రాయికల్ మండలం ఇటిక్యాల ఉన్నత పాఠశాల లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికురాలు పడాల శాంతమ్మ (50) క్యాన్సర్ వ్యాధి బారినపడడంతో ఇటిక్యాల ఉన్నత పాఠశాల ప్రస్తుత, పూర్వ ఉపాధ్యాయులు, కొందరు గ్రామపెద్దలు కలిసి రూ. 21వేల సాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, ఆర్,యు.పి.పి. రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, పి.ఆర్.టి.యు రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం, ఎద్దండి రమేష్, స్వర్ణలత, శ్రీలత, నీరజ, నాగలక్ష్మి ఉపాధ్యాయ బృందం పేషెంట్ కు అందజేశారు.

# విమాన ప్రమాద ఘటనపై మైనార్టీ నాయకుల సంతాపం



**నేటిసాక్షి, రాయికల్ :** అహ్మదాబాద్ లో చోటుచేసుకున్న విమాన ప్రమాద ఘటనలో ఆశువులు బాసిన ప్రయాణీకుల మృతిపై రాయికల్ పట్టణ మైనార్టీ నాయకులు శు క్రవారం సంతాపం తెలిపారు. గుజరాత్ లోని అహ్మదాబాద్ నుండి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 విమానంకూలిపోయిన దుర్ఘటన అత్యంత బాధకరమన్నారు. ఈ ప్రమాదంలో 268 మంది తమ ప్రాణాలను కోల్పోయారని. వారి ఆత్మ శాంతి కలిగేలా మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లింమైనార్టీ ఉపాధ్యక్షుడు షాకీర్, నాయకులు మహమ్మద్ అబ్దుల్ అస్లం మొహమ్మద్ సాబీర్, మదిన మసీద్ ఆఫీస్ సబ్ సద్దాం హుస్సేన్, ఇర్ఫాన్ అలీ, మహమ్మద్ షాకీర్, ఆమీర్, అల్మాస్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ నాయకుడి కూతురికి నూతన వస్త్రాలంకారం



**నేటి సాక్షి, గన్నేరవరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన చంద్రశేఖర్ పుష్ప, కూతురు రష్మిక నూతన వస్త్రలంకరణ వేడుకల్లో గన్నేరువరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి, హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ, అధ్యక్షులు చింతల శ్రీధర్ రెడ్డి, కూన పెద్ద యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ సంపత్, తిరుపతి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...
11 శనివారం 14 జూన్ 2025

# ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టండి

## బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ : తిరుమలగిరి అశోక్




**నేటిసాక్షి, మిర్యాలగూడ:** పట్టణంలో ప్రైవేటు పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని బీసీ భవన్ లో శుక్రవారం బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ, మిర్యాలగూడ పట్టణంలో పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన ప్రైవేటు పాఠశాలలు%ఉ% కార్పొరేట్ పాఠశాలలో, విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి అడ్మిషన్ ఫీజు పేరిట రూ. 5వేలు ఫీజు వసూళ్లు చేస్తున్న, కూడా ప్రభుత్వ యంత్రాంగం ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు పాఠశాలలో పిల్లల్ని చదివించాలంటే విద్యార్థుల తల్లిదండ్రులకు కత్తి మీద స్వాముల మారిందని పాఠశాలలోని లక్షల రూపాయల ఫీజులు ఎలా కట్టాలో అని ఆందోళనకరంగా ఉన్నారని, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అండగా ఉండవలసిన ప్రభుత్వం, పాఠశాలల యాజమాన్యాలకు తొత్తుగా మారి, విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక శోభకు గురిచేస్తున్నారని, జిల్లా విద్యాశాఖ అధికారులు యాజమాన్యాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వాళ్లు నిర్ణయించిన ఫీజుకే విద్యార్థులను చదివించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని, మిర్యాలగూడలో విద్యా వ్యాపారం కొనసాగుతున్నప్పటికీ కూడా, అరికట్టవలసినటువంటి ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని ఆయన హెచ్చరించారు. పేద విద్యార్థులు ప్రైవేటు పాఠశాల లో చదువుకునే దుస్థితి లేకుండా పోయిందని, వెంటనే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి, ప్రైవేటు పాఠశాలలపై ఒక కమిటీని నిర్ణయించి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టకపోతే, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలతో ఉమ్మడి కార్యాచరణకు సిద్ధమవుతున్నామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాసరాజు జయరాజ్, సిద్ధం రాజు, నాయిని భాస్కర్, అంజి గౌడ్, గంగాధర్, ఉపేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్ పేయి

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా చాహత్ బాజ్ పయ్ శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తానని,



కరీంనగర్ లో మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన అనుభవం ఉందని మున్సిపల్ సర్వీసుల పై అవగాహన ఉందని స్పష్టం చేసిన కమిషనర్. సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి నగర పరిశుభ్రతకు తోడ్పడడంతో పాటు వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే లక్ష్యం, భవన నిర్మాణ అనుమతులకు జారీ చేసే విధానాన్ని, శానిటేషన్ విభాగంలో విధులు నిర్వహించే సిబ్బంది సంఖ్య, చెత్త తరలింపు జరిపే వాహనాలకు జీపి ఎస్ అనుసంధానం తదితర అంశాలను సంబంధిత విభాగాల అధికారులకు అడిగి తెలుసుకున్నారు. అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సహకారంతో నగర అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. అనంతరం బల్దియాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు సిబ్బంది కమిషనర్ కు పుష్ప గుచ్ఛాలు, పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రామాపురం మండలం తాసిల్దార్ ను కలిసిన ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్:** రామాపురం మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ వెంకటేశ్వర్లును గురువారం సరస్వతి పల్లి టిడిపి నాయకులు పిల్లిండ్ల లక్షుమయ్య సాగినాల లక్ష్మీనారాయణ ఎంపీపీ పాఠశాల చైర్మన్ లుశాలవ కప్పి అభినందించారు. ఈ సందర్భంగా మండలంలోని భూ సమస్యలు పైన వారు చర్చించారు .భూ సమస్యల పైన ప్రత్యేక దృష్టి పెట్టి చూడాలని పరిష్కరించి మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహకరిస్తానని తాసిల్దారు వారికి తెలిపారు

# రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి కి పుష్పగుచ్ఛాం ఇచ్చి స్వాగతం పలికిన సరితమ్మ



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగే సీడ్ పత్తి రైతుల సమావేశానికి విచ్చేసినరైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి,వ్యవసాయ కమీషన్ మెంబర్ భవానిరెడ్డి లకు ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ లతో కలిసి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పి పుటాన్ పల్లి స్టేజి వద్ద స్వాగతం పలికారు..అనంతరం కమిషన్ సభ్యులతో కలిసి పూటాన్ పల్లి గ్రామ శివారులో పత్తి పొలాలను సందర్శించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు... ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

# రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలి

## ఆర్ డి ఓ రమేష్ రాథోడ్, తహశీల్దార్ చల్ల ప్రసాద్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు):** తెలంగాణ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హన్మకొండ ఆర్ డి ఓ రమేష్ రాథోడ్, హసన్ పర్తి తహశీల్దార్ చల్ల ప్రసాద్ కోరారు. శుక్రవారం హసన్ పర్తి మండలం లోని పెగడపల్లి గ్రామం లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఇందులో మొత్తం 362 అప్లికేషన్స్ వచ్చాయని, అందులో ఎక్కువగా సాధాబైనామా అప్లికేషన్స్ రావడం జరిగిందని తహశీల్దార్ చల్ల ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, మండల డిప్యూటీ తహశీల్దార్ రహీం పాషా, ఆర్ ఐ లు ఫాజిల్, రాజేంద్ర ప్రసాద్, జూ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్ గౌస్, సతీష్, వి ఆర్ ఏ లు అనిల్, సన్న, సమ్మయ్య, పున్నం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డబ్బు కోసం మేనత్తను హతమార్చిన మేనల్లుడు అరెస్టు




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** మద్యానికి అలవాటు పడి, జల్సాలకు అవసరమైన డబ్బు కోసం మేనత్తను అతి దారుణం హత్యచేసి ఒంటి మీద వున్న నగలను చోరీ చేసిన మేనల్లుడి గీసుగొండ పోలీసులు శుక్రవారం అరెస్టు చేసారు. నిందితుడి నుండి పోలీసులు 18 లక్షల విలువగల సుమారు 170 గ్రాముల బంగారు, 34 గ్రాముల వెండి అభరణాలతో పాటు పదివేల రూపాయల నగదు, ద్విచక్రవాహనం, ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు రేకులపెల్లి ప్రణయ్ వయస్సు 23, రాజీవ్‌కాలనీ, మట్వాడా, వరంగల్ జిల్లాకు చెందిన వాడిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్ వివరాలను వెల్లడిస్తూ, ఈ నెల 7వ తారీఖున గీసుగొండ మండలం, స్తంభంపల్లి గ్రామానికి చెందిన కొచన స్వరూప వయస్సు 70 సంవత్సరాల వృద్ధురాలిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసినట్లుగా మృతురాలి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అదేశాల మేరకు ఈస్ట్‌జోన్ డిసిపి అధ్వర్యంలో దర్యాప్తు చేపట్టిన గీసుగొండ పోలీసులు ప్రస్తుతం పోలీసుల వద్ద వున్న టెక్నాలజీని వినియోగించుకోని వృద్ధురాలిని దారుణంగా హత్య చేసింది మృతురాలి మేనల్లుడు వరంగల్ మట్టెవాడ ప్రాంతం, రాజీవ్ కాలనీలో నివాసం వుండే రేకులపెల్లి ప్రణయ్ పోలీసుల దర్యాప్తులో నిర్థారణ కావడంతో పోలీసులు నిందితుడిని శుక్రవారం ఉదయం అరెస్టు చేసి గీసుగొండ పోలీస్ స్టేషన్ తరలించి విచారించగా పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు ప్రైవెయిట్ ఉద్యోగాన్ని చేస్తూ వచ్చిన జీతంతో మద్యం సేవిస్తూ జల్సాలు చేసేవాడు. అలాగే తన జల్సాలతో పాటు ద్విచక్ర వాహనం కొనుగోలు చేసేందుకు ఇతరుల వద్ద నుండి పెద్ద మొత్తం అప్పులు చేసాడు. డబ్బులు తిరిగి ఇవాల్సిందిగా అప్పు ఇచ్చిన వాళ్ళు నిందితుడుపై ఒత్తిడి తీసుకరావడంతో, నిందితుడు సులభంగా డబ్బు సంపాదించేందుకు తాళం వేసిన ఇండ్లల్లో చోరీలకు పాల్పడ్డాడు. ఇందులో గీసుగొండ, మట్టెవాడ పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండు చొప్పున మొత్తం నాలుగు చోరీలకు పాల్పడ్డాడు. అయిన నిందితుడి అప్పులు తీరక పోవడంతో పాటు జల్సాలు మరింత చేయసాగాడు. ఈ క్రమంలో గీసుగొండ స్తంభంపల్లి గ్రామంలో ఒంటరిగా నివాసం వుంటున్న తన మృతురాలైన తన మేనత్తపై నిందితుడి దృష్టి పడింది. ఆమె వద్ద పెద్ద మొత్తం డబ్బు వుంటుంది ఆమెను చంపి డబ్బు, బంగారం దోచుకోవచ్చని ఆలోచనతో ఈ నెల 7న తన మేనత్త వద్దకు వస్తున్నట్లుగా సమచారం ఇచ్చాడు స్తంభంపల్లి వెళ్ళే మార్గం మద్యం దుకాణంలో రెండు బీరు సీసాలను కొనుగోలు చేసి తన మేనత్త ఇంటికి చేరుకున్నాడు. మేనత్త తో కలిసి మద్యం సేవించిన అనంతరం మృతురాలి ఇంటిలోనే నిద్రించాడు. మృతురాలైన మేనత్త గాడ నిద్రపోతున్నది అని నిర్ధారించుకున్న నిందితుడు వ్యాయామం సామగ్రి అయిన డంబెల్‌తో మేనత్త తలపై కొట్టడంతో మృతురాలు స్వరూప సంఘటన స్థలంలోనే మరణించింది. తన మేనత్త మరణించినట్లుగా నిర్థారించుకోని నిందితుడు ప్రవీణ్ తన మృతురాలి ఒంటిపై వున్న బంగారు అభరణాలతో పాటు ఇంటిలోని వెండి సామానును, కొంత డబ్బును దోచుకొని వెళ్ళాడు. అనంతరం నిందితుడు హత్య చేసే క్రమంలో తన చేతిని గాయం కావడంతో వరంగల్ లోని తన ఇంటికి తిరిగి వచ్చి తన ఒంటిపై వున్న రక్తపు మరకలతో కూడిన బట్టలను తన ఇంటిపై విప్పి అనంతరం స్థానిక యం.జీ.యం వెళ్ళి చేతికి చికిత్స చేయించుకున్నట్లుగా నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించాడు. నిందితుడిని పట్టుకోవడం ప్రతిభ కనభరిచిన గీసుగొండ్ పోలీస్ స్టేషన్, టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బందిని డిసిపి అభినందించారు.

# భూభారతిచట్టం ద్వారా- రైతులకు మేలు

- రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం
- మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య




**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిలి.శ్రీకాంత్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము మహేశ్వరం మండలం లో భూభారతి రెవెన్యూ చట్టం సదస్సు కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ తాసిల్దార్ నవత ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మహేశ్వరం నియోజకవర్గమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ మహేశ్వరం (పోరండ్ల గ్రామం): మరియు రావిరాల గ్రామంలో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి రెవెన్యూ చట్టం 2025 తీసుకువచ్చిందని, ఇందులో భాగంగానే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతు భూ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తెలియజేశారు. మహేశ్వరం మండలం పోరండ్ల గ్రామం లో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఈ సందర్భంగా అధికారులు పూర్తి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన చట్టాన్ని తీసుకువచ్చిందని. వాలకాలంగా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భూముల సమస్యలు ఉదాహరణకు పట్టాదారు పాసుపుస్తకంలో పేర్లు తప్పుగా నమోదు కావడం, భూ విస్తీర్ణంలో తప్పుగా నమోదు కావడం లాంటి సమస్యలతో పాటు మరెన్నో పరిష్కరించేందుకు నూతన చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో భూమి సంబంధిత సమస్యల ఆర్జీలను తీసుకుని అధికారులు అక్కడే పరిశీలించి పరిష్కరిస్తారని . రెవెన్యూ సదస్సులను రైతులు భూ యజమానులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సభ్యులు మదిలాపురం పాండు పోరండ్ల గ్రామ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు, బుడుగు రాఘవేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు, తావేటి పాపయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పెంజర్ల యాదయ్య, మహేశ్వరం మండలం ఎస్సి సెల్ జనరల్ సెక్రెటరీ, సర్పగుంట రాజు పంచాయతి సెక్రెటరీ, అల్వాల మల్లేష్ ఇంద్రమ్మ కమిటీ మెంబర్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది, డిప్యూటీ తాసిల్దార్ నవత, ఆర్ ఐ స్వర్ణకుమారి, ,తదితరులు పాల్గొన్నారు

# పత్తి పంట విత్తనోత్పత్తి సాగు సమస్యలపై సమీక్ష



**నేటి సాక్షిప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ లోని ఐ డి ఓ సి మీటింగ్ హాల్ లో వ్యవసాయ రైతులతో రైతు సంక్షేమ శాఖ సమీక్ష.. జిల్లా కలెక్టర్ మరియు తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, మరియు కమిటీ సభ్యుల సమావేశం. శుక్రవారం ఉదయం 9:30 గంటలకు పుటన్‌పల్లి గ్రామంలో సాగు పత్తి విత్తనాల పంటలపై ఉత్పత్తి సంబంధిత క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించి,రైతుల నుంచి వారి సమస్యలను నేరుగా తెలుసుకున్న చైర్మెన్ మరియు జిల్లా కలెక్టర్ మరియు వ్యవసాయ అధికారులు.తదనంతరం శుక్రవారం ఉదయం 11:30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో విత్తన పత్తి పంటకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి,వాటికి పరిష్కారానికి సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఏఐసిసి కార్యదర్శి,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా అక్కడి రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన రైతుల కోసం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కార దిశగా రైతు కమిషన్ చైర్మెన్ మరియు సభ్యులను పంపి నేరుగా వ్యవసాయ రైతులతో మాట్లాడం తో రైతులకు న్యాయం చేకూరుతుంది అనే నమ్మకం ఉంది అన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
14 జూన్ 2025


# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :**వర్షాకాలం జిల్లాలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ (సీజనల్ వ్యాధులు) ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల పై పీపీటీ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సన్నద్ధం కావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపల్ వార్డులో మీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇండ్లలో ఉన్న నీటి నిల్వలను గుర్తించి మాపింగ్ చేసి, నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. ప్రతి మంగళ, శుక్ర వారాలలో డ్రైడే కార్యక్రమం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. వాటర్ లాగిన్ పాయింట్ల ఆయిల్ బాల్, గంబుషియా చేపలు వేయాలన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అధికంగా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఆరోగ్యం, పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల పై గ్రామ సభలలో సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితి గతులను తెలుసుకొవాలని, ముఖ్యంగా పిల్లలు, 60 ఏళ్ల పైబడిన వృద్ధుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి అనుమానితుల నుండి రక్తనమూనాలు సేకరించి పరీక్షల నిమిత్తం పంపించాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ రాపిడ్ టెస్టులు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా కూలిపోయే స్థితిలో ఉన్న పాడైపోయిన భవనాలు, పాతబడిన భవనాలను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, డిఆర్డీఓ కౌసల్య దేవి , జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా మలేరియా అధికారి రజిని, డిబిసిడిఓ పుష్పలత, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, వైద్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :**వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎంల) ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శుక్రవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టు దిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఐ ఎన్ సి నుండి రాజేష్, టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

## మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కేటి దొడ్డి ఎంపీహెచ్ఎస్, యు పిఎస్ గువ్వల దిన్నె వాగుల తండా నందిన్నె పలు పాఠశాలలో కేటి దొడ్డి మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు కేటి దొడ్డి ప్రధానో పాధ్యాయులు మురళి ఆయా పాఠశాల ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమం సందర్భంగా 1 తరగతి చిన్నారుల కు పలకలపై అక్షరాలు రాయించి స్థానిక మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు అక్షరాభ్యాసం చేయించారు ఈ సందర్భంగా కేటిదొడ్డి మండల విద్యాశాఖ లిఅధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యా అర్హతలు సుశిక్షితులైన ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తారని తెలియజేస్తూ తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు అదే విదంగా ఆయ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు బట్టలు పంపిణీ చేశారు అదే విదంగా మహిళా సమైక్య ఆఫీస్ యందు స్టిచ్చింగ్ చేసిన బట్టలను పరిశీలించి త్వరగా ఆయా పాఠశాలలకు పంపిణీ చేయాలని ఆదేశించారు అదే విధంగా పై తరగతులకు ఆయ పాఠశాలలో అడ్మిషన్స్ తీసుకున్నారు....ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సి ఆర్ పి లు పాపయ్య, యుగేందర్, శివరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కంపెనీలు, ఆర్గనైజర్లు చేస్తున్న మోసాలను అరికట్టాలి

## రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి రైతులతో కలిసి వినతిపత్రం అందజేసిన ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల: జిల్లాలో తన పత్తి రైతులపై జరుగుతున్న అక్రమాలు మరియు దోపిడీలపై చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి గారికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ రైతులతో కలిసి వినతిపత్రం అందజేసి రైతుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు 40వేల మంది రైతులు, 30వేల ఎకరాలకు పైగా, విత్తన పత్తిని సాగుచేస్తూ రాష్ట్రంలోనే గద్వాల ప్రాంతం విత్తన భాండాగారంగా ప్రసిద్ధి చెందిన కేంద్రమని అన్నారు. సుమారు 20 కు పైగా కంపెనీలు రైతులతో విత్తనపత్తిని సాగు చేయిస్తున్నాయి. అయితే సదరు కంపెనీలు ఫౌండేషన్ సీడు ను నేరుగా రైతులకు ఇచ్చి సాగు చేయించకుండా మధ్యవర్తులను (ఆర్గనైజర్లు) ను నియమించుకుని వారి ద్వారా రైతులతో విత్తనపత్తిని పండిస్తున్నాయని, ఈ క్రమంలోనే ఆర్గనైజర్లుగా పిలవబడే మధ్యవర్తులు రైతులను పలు రకాలుగా అన్యాయంగా దోపిడీకి గురి చేస్తూ పలు రకాల మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్యాకెట్ పై ఇచ్చిన రేటు నుండి కమిషన్ పేరిట, తరుగుదల పేరిట, వడ్డీల రూపంగా, %+ూ% (గ్రో అవుట్ టెస్ట్) పేరిట రైతులను దోపిడీకి గురి చేస్తూ,పంట కాలం కలుపుకొని సుమారు 16 నెలల వరకు రైతులకు విత్తనపత్తిపై అమౌంటు ఇవ్వకుండా అప్పటిదాకా పంటపై ఇచ్చిన అడ్వాన్స్ కు వడ్డీలను రైతుల నుండి ముక్కు పిండి వసూలు చేయడం అన్యాయమన్నారు. రైతులు ఆయా కంపెనీల ఫౌండేషన్ సీడ్ ను ఆర్గనైజర్ల ద్వారా తీసుకుని జూన్ మొదటి వారంలో పంటను వేస్తే సుమారు ఆరు నెలల తర్వాత డిసెంబర్లో చేతికి వచ్చిన పంటను నేరుగా కంపెనీలకు కాకుండా ఆర్గనైజర్ల చేతిలోకి అనగా సీడ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలో అప్పచెబుతున్నారు.అక్కడ జిన్నింగ్ ప్రక్రియ నిర్వహించి కేజీ విత్తనాలను పాకెట్లు గా చేసి కంపెనీలకు పంపగా ఆయా కంపెనీలు %+ూ% (గ్రో అవుట్ టెస్ట్) ప్రక్రియను నిర్వహించి %+ూ% ఫలితాల్లో ఆయా కంపెనీల నిర్దేశిత ఉత్తీర్ణత శాతం ప్రకారం పాస్ అయినా రైతులకు పేమెంట్ ఇవ్వకుండా మోసం చేస్తున్నారని, వాస్తవానికి %+ూ% పరీక్షను నిర్వహించడానికి సుమారు రెండు నెలల కంటే ఎక్కువ సమయం పట్టదు,కానీ ఆర్గనైజర్లు %+ూ% ఫలితాలను వెల్లడించకుండా,వచ్చే పంటకాలం జూన్ వరకు అమౌంట్ ఇవ్వకుండా, అప్పటిదాకా పంటపై ఇచ్చిన అడ్వాన్స్ కు వడ్డీల రూపంలో వసూలు చేస్తూ రైతులను అనేక రకాలుగా దోపిడీ చేసి మోసానికి గురి చేస్తున్నారని తెలిపారు. రైతులను అనేక రకాలుగా ఇబ్బందుల గురిచేసి భూములను బలవంతంగా లాక్కొని వారి పేరిట రిజిస్ట్రేషన్లు చేసుకుని దౌర్జన్యం చేస్తున్నారని అన్నారు. కాన వెంటనే కంపెనీ మరియు ఆర్గనైజర్లు చేస్తున్న దోపిడీ మోసాలపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న,జిల్లా నాయకులు రంగస్వామి, ధరూర్,మల్దకల్, గట్టు మండలాల అధ్యక్షులు నెట్టెంపాడు గోవిందు, విష్ణు,బలరాం నాయుడు, మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, నజుముల్లా, అడివి ఆంజనేయులు, మునెప్ప, దయాకర్, కార్యదర్శులు కృష్ణ,రాము, నాయకులు మీసాల కిస్టన్న,అవనిశ్రీ, చిన్న రాముడు, అమరెష్, గోపాల్, జమ్మన్న, భూపతి నాయుడు, రఘుపతి, వెంకటేష్, ఆశన్న, అంజి, కె.పి. రామకృష్ణ, సామియేల్, గజేంద్ర, వీరితో పాటుగా రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రౌడీ షిటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హనుమకొండ పిఎస్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లందరినీ పోలీస్ స్టేషన్ కి పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇస్తూ శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించిన ఊరుకునేది లేదని, భూ..తగాదాలకు తల దూర్చవద్దని సరైన నడవడికతో ఉండాలని కౌన్సిలింగ్ ఇచ్చారు కౌన్సిలింగ్ కి రాని రౌడీషీటర్ల పేర్లు ఐడెంటిఫై చేసుకొని మరోకసారి కౌన్సెలింగ్ ఇస్తామని తెలిపారు.

# హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా స్నేహ శబరీష్ శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పూల మొక్కలు, పుష్ప గుచ్చాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.


# లోటస్ హాస్పిటల్ ను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :**పట్టణంలోని సంతోష్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "లోటస్ ఆసుపత్రి"ని శుక్రవారం మాజీ సిఎల్పీ నేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలో అత్యాధునిక పరికరాలతో, ప్రముఖ డాక్టర్లచే స్థాపించబడిన లోటస్ హాస్పిటల్, పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్ నాయక్, లోటస్ హాస్పిటల్ యాజమాన్యం రాంబాబు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కోడెలను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..



**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల: ( కోక్కుల వంశీ ) :**కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,కోడెలను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 50 జతల కోడెలను 100 జీవాలను అధికారులు రైతులకు పంపిణీ చేశారు. ఇప్పటిదాకా మొత్తం 375 జతలు..750 జీవాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ మాట్లాడుతూ... గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కృష్ణ రెడ్డి, పశు వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు


**అనంతగిరి ఎస్ఐ నవీన్ కుమార్**



**నేటి సాక్షి కోదాడ (అనంతగిరి) :** ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను గురువారం అనంతగిరి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గొండ్రియాలా గ్రామ శివారులో గురువారం రాత్రి సమయంలో పాలేరు వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ పైడపల్లి అశోక్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ రవాణా సాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# లాస్యకు న్యాయం చేయాలని యూనియన్ అధ్యక్షుడు సూర్య వేణు డిమాండ్

**గుంటూరులో డాన్స్ మాస్టర్స్ అండ్ డ్యాన్సర్స్ భారీ ర్యాలీ**




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** గుంటూరుకు చెందిన ప్రముఖ కొరియోగ్రాఫర్ కుమార్తె లాస్య అనుమానాస్పద మృతికి కారణమైన లలిత హాస్పిటల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ అండ్ టీవీ డాన్స్ మాస్టర్స్ అండ్ డాన్సర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ మేరకు యూనియన్ అధ్యక్షుడు సూర్య వేణు తిరుపతిలో ఓ ప్రకటన విడుదల చేశారు. జూన్ 16 సోమవారం ఉదయం 9 గంటలకు గుంటూరు కలెక్టరేట్ వద్ద డాన్స్ మాస్టర్స్ మరియు డాన్సర్లు భారీగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ లక్ష్మీకాంత్, సెక్రటరీ అరుణ్ కుమార్, ట్రెజరర్ మున్నా, వైస్ ప్రెసిడెంట్లు భాస్కర్, నాని, రామకృష్ణ, సభ్యులు రాము, సతీష్, బాబు, గౌతం, నాగార్జున, గంగాధర్, కోటి తదితరులు పాల్గొననున్నారు.వైద్య సేవలు అందించే ఆసుపత్రిలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే లాస్య ప్రాణాలు కోల్పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడి తరువాత కనిపించే దేవుడిగా భావించే డాక్టర్లు బాధితుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి. లాస్య మరణంపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని వారు ప్రభుత్వాన్ని కోరారు. కూటమి ప్రభుత్వం బాధ్యులపై చర్యలు తీసుకొని న్యాయం చేస్తుందని నమ్మకముందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హెూం మంత్రి అనిత స్పందించాలని యూనియన్ విజ్ఞప్తి చేసింది.

# ఆత్మహత్య చేసుకున్న వలస జీవి



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి మండలం లోని బతికేపల్లి గ్రామానికి చెందిన పూదూరు లచ్చన్న 46 బతుకుదెరువుకోసం దుబాయ్ వెళ్ళాడు అక్కడ కూడా అచించినంతగా పనికి సరిపడా జీతం రాకపోవడం తో చేసిన అప్పులు తీర్చలేక కుటుంబాన్ని పోషించడం కష్టం గా మారి జీవితం పైన విరక్తి చెంది నిన్న రాత్రి తను ఉంటున్న గదిలో ఊరివేసుకొని చనిపోయాడు, గత రెండు నెలల క్రితమే లచ్చన్న తండ్రి అనారోగ్యం తో మరణించాడు మృతునికి భార్య ఇద్దరు కుమారులు వున్నారు కాగా మృతదేహన్ని తొందరగా ఇక్కడికి రప్పించాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకొంటున్నారు

# కోడలుపై మామ గొడ్డలితో దాడి

**భూ వివాదాలే ప్రధాన కారణమా..?**



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** భూవివాదంలో కోడలు కొరకరాని కొయ్యగా మారిందనే నెపంతో మామ విచక్షణ రహితంగా కోడలుపై గొడ్డలితో దాడి చేసిన సంఘటన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామ శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.జగిత్యాల జిల్లా గొల్లపల్లి అగ్గిమల్ల గ్రామనికి చెందిన సట్ట రాజయ్య కు నాలుగురు కుమారులు(సట్ట మల్లయ్య, సట్ట భూమన్న, సట్ట నారాయణ, సట్ట శ్రీనివాస్ ) కాగా అన్నదమ్ములలో సట్ట నారాయణ మూడో కుమారుడు. మిగిలిన ముగ్గురు మృతి చెందడంతో భూమికి వారసులు లేకపోగా మల్లయ్య కుమారుడు సత్తయ్య కోడలు లత భూమికి వారసులుగా ఉంటారని గ్రహించిన నారాయణ కొడుకు దుబాయ్ జీవనోపాధికై వలస వెళ్లడంతో అదును చూసి కోడలుపై దాడికి దిగినట్లు స్థానికులు తెలిపారు. ఇప్పటికే ఇల్లు, భూమి కోర్టు తగాదాలతో గత 5సంవత్సరాలనుండి కోర్టులో ఉండగా, సట్ట నారాయణ అదును చూసి తన ట్రాక్టర్ తో పొలాన్ని చదును చేసే క్రమానికి పూనుకున్నాడు. సంఘటన స్థలంలో ట్రాక్టర్ తో చదును చేస్తుండగా కోడలు సట్ట లత వచ్చి ఇదేంటని ప్రశ్నించగా గొడ్డలితో విచక్షణారహితంగా దాడి చేశాడు. కాగా తీవ్ర గాయాలైన కోడల్ని స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

**పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పిఎంఎస్ఎఫ్ కార్యకర్తల సమావేశం**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు 13.6. 2025. రంగారెడ్డి జిల్లా మహేశ్వర మండల కేంద్రంలో రఘుపతి కాంప్లెక్స్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ . అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండలం ఇన్చార్జి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణం జెండా గజ్జల నిర్మాణం పూర్తిచేయడం జులై 7న ఎమ్మార్పీఎస్31 ఆవిర్భావ దినోత్సవాల వేడుకలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారుఅలాగే మన ఉద్యమానికి సహకరించిన గ్రామాల్లో ఉన్న అన్ని కుల పెద్దలను పార్టీల కతీతంగా ఆహ్వానించి సత్కరించడం చేయాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ మాజీ అధ్యక్షులు జంగన్న మాదిగ శేఖర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ మండల ఉపాధ్యక్షులు మల్లేష్ మాదిగ ఎర్ర రాజు మాదిగ రాములు మాదిగ స్వర్ణ గంటి ఆకాష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేయాలి

**సిపిఐ(యమ్.యల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బంగారు రావు గారు**



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** ఆపరేషన్ కగారు పేరుతో బూటకపు ఎన్కౌంటర్లను వెంటనే ఆపేయాలి అని సిపిఐ(యమ్.యల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బి బంగారరావ్ డిమాండ్ చేశారు. సీపీఐ(యఎమ్.యల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కమిటీ సమావేశం రాయచోటి టౌన్ లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి బంగార్రావు, రాష్ట్ర స్టాండింగ్ కమిటీ సభ్యులు, అన్నమయ్య జిల్లా ఇన్చార్జి ఉదయ్ కిరణ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కామ్రేడ్ బంగార్రావు గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను ముందస్తుగా కస్టడీలోకి తీసుకుని, విచారణ న్యాయ ప్రక్రియ పాటించకుండా అతికిరాతకంగా చంపుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని అన్నారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించినా కూడా కనీసం చర్చలకు పూనుకోకుండా బూటకపు ఎన్కౌంటర్ కు పాల్పడటం చాలా దారుణం అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి దాడులను నిలిపివేసి ఈ హత్యలపై న్యాయ విచారణ చేపట్టాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు పరచడంలో ఘోరంగా విఫలం అయి కూడా గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్ )లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్, జిల్లా కమిటీ సభ్యులు సిగి చెన్నయ్య పి రమణ సుజాత సుబ్బయ్య జయసింహ ఆంజనేయులు లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హిందువులపై బనాయించిన అక్రమ కేసులను ఖండిస్తున్నాం

**బాధిత కుటుంబాలకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది - శ్రీరాములు అందెల**



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని లక్ష్మీగూడా ప్రాంతంలో బక్రీద్ మరుసటి రోజు ఆదివారం నాడు రాత్రి సమయంలో గోమాత కళేబరాలను అక్రమంగా తరలిస్తున్న డీసీఎం వాహనాన్ని అడ్డుకున్న సంఘటనకు సంబంధించి, మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి లో నివసిస్తున్న అమాయక హిందువులపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేసి, వారిని చంచలగూడ జైలుకు రిమాండ్‌కు పంపిన నేపథ్యంలో ఈరోజు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు , జల్ పల్లి గ్రామంలో బాధితుల కుటుంబాలను పరామర్శించేందుకు నివాసానికి వెళ్లి అరెస్ట్ అయిన హిందూ యువకుల కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యాన్ని అందించారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, న్యాయపరమైన సహాయంతోపాటు భారతీయ జనతా పార్టీ వెంట నిలుస్తుందని హామీ ఇచ్చారు.అమాయకులను లక్ష్యంగా చేసుకుని వత్తిడి చర్యలు కొనసాగితే, కాషాయ దళం మౌనంగా ఉండదని, ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని పోలీస్ శాఖను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మనోజ్, బిజెపి సీనియర్ నాయకులు గొరిగే మల్లేష్, శాంత కుమార్, నర్సింగ్ గౌడ్, సంతోష్, గొరిగే శ్రీకాంత్, శివ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, షేర్ సింగ్, హరికృష్ణ, శివ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నివారనే లక్ష్యంగా పని చేయండి

- **వార్షిక తనిఖీ లో భాగంగా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ**
- **సారంగాపూర్ పోలీస్ స్టేషన్ అధికారులు , సిబ్బంది పనితీరు భేష్-జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్**



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. శుక్రవారం రోజున వార్షిక తనిఖీ లో భాగంగా సారంగాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చని అన్నారు. నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు.ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ0లో 5s అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5S విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ. పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. ముందుగా1993 సంవత్సరంలో సారంగాపూర్ మండలం బట్టపల్లి పోతారం, నేరెళ్ల మధ్యదారిలో రోడ్డు పై మావోయిస్టులు అమర్చిన మందు పాత్రర పేలి అమరుడైన కానిస్టేబుల్ రాజయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు ఘటించారు.ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ సారంగాపూర్ ఎస్.ఐ దత్తాద్రి, ఎస్. ఐ లు సదకర్, కుమారస్వామి, సుధీర్ రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
14 జూన్ 2025


# సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండలం వివిధ గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.తెలుగు చిన్న గోకారి s/o ఈరన్న కు (చికిత్స) నిమిత్తం 58,000 రూపాయల చెక్కును.మహాలక్ష్మి w/o రామ్ కు (చికిత్స) నిమిత్తం 44,000 రూపాయల చెక్కును.టి నితిన్ కుమార్ s/o టి నర్సింహులు కు (చికిత్స) నిమిత్తం 34,000 రూపాయల చెక్కును. హరిజన్న ఉల్చల భాగ్యమ్మ w/o రంజిత్ కు (చికిత్స) నిమిత్తం 24,000 రూపాయల చెక్కును.బీబీజే గంజి మహేశ్వరి W/o రాముడు కు (చికిత్స) నిమిత్తం 18,000 రూపాయల చెక్కును. సంధ్య లావణ్య w/o సంధ్య తిప్పన్న కు (చికిత్స) నిమిత్తం 18,000 రూపాయల చెక్కును.రాముడు s/o తిప్పన్న కు (చికిత్స) నిమిత్తం 14,000 రూపాయల చెక్కును. ఎల్లప్ప s/o గోవిందు కు (చికిత్స) నిమిత్తం 12,000 రూపాయల చెక్కును.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్ జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి రమేష్ నాయుడు జి వేణుగోపాల,మాజీ




వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు , మాజీ కౌన్సిలర్స్ నరహరి శ్రీనివాసులు , దౌలు, నరహరి గౌడ్ నాయకులు వాసు, నీలేశ్వర్ రెడ్డి , గోపాల్, లక్ష్మణ్, నాగన్న, మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ , దౌలన్న,ధర్మ నాయుడు,వీరేష్ ప్రవీణ్, మొహిద్దీన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ఫీజుల దోపిడి పై ఎంఈఓ కు ఫిర్యాదు

## ప్రవేట్ స్కూల్స్ కు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగా రెడ్డి జిల్లా: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో ప్రవేట్ పాఠశాలలో జరుగుతున్న అధిక ఫీజు దోపిడిని అరికట్టాలంటూ బాలాపూర్ ఎంఈఓ కృష్ణకు వినతి పత్రం అందజేసిన బీజెపి నేతలు.బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని అక్షర ఇంటర్నేషనల్ స్కూల్,లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, శ్రీ చైతన్య స్కూల్,గాయత్రి స్కూల్,లాంటి అనేక ప్రైవేట్ పాఠశాల లో దోపిడి కొనసాగుతుందని బీజేపీ బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణా రెడ్డి తెలిపారు.ప్రవేట్ పాఠశాలలకు అడ్డు అదుపు లేకుండా ఇష్టం వచ్చినట్టు పేద ప్రజల దోచుక తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోవడం తో పుట్టగొడుగుల ప్రవేట్ స్కూల్ పుట్టుక వస్తున్నాయని అధికారులకు ఫిర్యాదులు వచ్చిన చూసి చూడనట్టు ఇస్తున్నారని మండిపడ్డారు ప్రభుత్వ నిబంధనను విరుద్ధంగా వైన్స్ పక్కన ఓ ప్రైవేటు పాఠశాల వెలిసిందని దీని పై చర్యలు తీసుకోవాలని అనేక సార్లు ఫిర్యాదు చేసిన అధికారు లు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నోటీసుల పేరు తో కాలయాపన



చేస్తున్నారు తప్ప చర్యలు ఎక్కడ తీసుకోవడం లేదని అన్నారు. బాలాపూర్ మండలం లో ఒక వర్గానికి చెందిన వ్యక్తులు పాఠశాలల వద్ద హిందూ అమ్మాయిని టార్గెట్స్ గా చేసుకొని వేధింపులకు గురి చేస్తున్నారని వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం బీజేపీ సీనియర్ నాయకులు, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్ నవారు శ్రీనివాస్ రెడ్డి వరికుప్పల వెంకటేష్ బ్యాంకు డైరెక్టర్ కళ్లెం లక్ష్మారెడ్డి మంగపతి నాయక్ అంతడుపుల మహేందర్ క్యారగారి అరవింద్ స్వీకృత్ రెడ్డి తోట రవీందర్ రెడ్డి బంగారు సుమన్ చైతన్య శివారెడ్డి కిరణ్ రాజ్ ప్రవీణ్ గౌడ్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ఎం ఉద్యోగులకు పెండింగ్ వేతనం చెల్లించాలి

## ఎన్ హెచ్ ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సండెల రాజు) :** నేషనల్ హెల్త్ మిషన్ లో భాగంగా పని చేస్తున్న కాంట్రాక్ట్ అండ్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు రావాల్సిన 2025 మే నెల వేతనంతో పాటు పెండింగ్లో ఉన్న 7 నెలల పీ.ఆర్.సీ. ఎరియర్స్ వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మరియు జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. శుక్రవారం ఉద్యోగులతో కలిసి హనుమకొండ జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్. అల్లం. అప్పయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్ స్కీంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వం క్యాడర్లను ఏర్పాటు చేయడం జరిగినదని, పనికి తగిన క్యాడర్ నిర్ణయించి దానికి సమానమైన మూల వేతనాన్ని అమలు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డ్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ఉద్యోగికి వారి ఇంటిలో కుటుంబ



సభ్యులందరికి వర్తించే విధంగా ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ప్రతి నెల 1వ తేదీన వేతనం ఇవ్వాలని కోరారు. ఉద్యోగుల సమస్యల వెంటనే పరిష్కారం చేయాలని డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య ను రాష్ట్ర నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆచంటి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్ ను ఆకస్మిక తనికి చేసిన జిఎం

## హాస్పిటల్ లో సరిపడా మందులు అందుబాటులో ఉన్నాయి.

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** ఈ రోజు ఆర్.జి 1 ఏరియా జిఎం లలిత్ కుమార్, ఏరియా హాస్పిటల్ ఆకస్మిక తనికి చేయటం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ లో మందుల స్టోరేజ్ యొక్క స్థితి పేషెంట్ లకు అందిస్తున్న మందుల యొక్క వివరాలను నేరుగా ఫార్మసి కౌంటర్ వద్ద ఉద్యోగులను అందుతున్న మెడిసిన్ వివరాలను నేరుగా అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిఎం తెలియజేస్తూ రామగుండం ఏరియా 1 లోని సింగరేణి ఏరియా హాస్పిటల్ ప్రతిరోజు రిటైర్ అయిన ఉద్యోగుల కుటుంబాలకు వైద్య సేవలు అందిస్తుంది. ప్రతిరోజు దాదాపుగా ఏరియా హాస్పిటల్ మరియు డిస్పెన్సరీలు కలుపుకొని 2500 మందికి ఓపి సేవలు అందించబడుతున్నాయి. ఉద్యోగుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ఏరియా హాస్పిటల్ లో వైద్య సేవలు కార్పొరేట్ హాస్పిటల్స్ లో రిఫరల్ పంపించి కంపెనీ యాజమాన్యం అన్ని విధాల తోడ్పడుతుంది.ఉద్యోగులకు 700 రకాల మందులు మన ఏరియా హాస్పిటల్ లో అందుబాటులో ప్రతి సంవత్సరం ఉంటాయి. ఏప్రిల్ 2025 నుండి ఈ గత రెండు నెలల్లో దాదాపుగా 15 లక్షల ఖర్చు పెట్టి మన దగ్గర అందుబాటులో లేని మందులు కూడా లోకల్ పర్చేస్ ద్వారా తెప్పించి ఉద్యోగులకు మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోబడ్డాయి ప్రస్తుతానికి 700 రకాల మందులలో 525 రకాల మందులు మన ఏరియా హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయి మిగతా 175



రకాల మందులు ఈ నెల ఆఖరుకు అందుబాటులోకి వచ్చేస్తాయి గడిచిన ఆరు నెలలలో మన రామగుండం ఏరియా హాస్పిటల్ లో దాదాపుగా కోటి 50 లక్షలు వ్యయంతో మందులు ఉద్యోగులకు సరఫరా చేయబడ్డాయి.ప్రతి రెండు సంవత్సరాలకు టెండర్ ల ప్రక్రియ ద్వారా మందుల కంపెనీలు మారుతుంటాయి కావున ఉద్యోగి కి అవసరం ఉన్న మందులు అదే మెడిసిన్ కానీ, వేరే వేరే కంపెనీలో ఇవ్వడం జరుగుతుంది. మందులకోసం హాస్పటల్ కు వచ్చు ఉద్యోగులు, పేషెంట్ లు ఎలాంటి అపోహలకు పోవద్దని సింగరేణి కంపెని ఎల్లప్పుడూ ఉద్యోగుల సంక్షేమం కోసం పాటు పడుతుందని, కార్మికుల కోసం అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలని చేపడుతుందని ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. ఇట్టి విషయమై ఉద్యోగులు కుటుంబ సభ్యులు కంపెనీకి సహకరించగలరని జిఎం విజ్ఞప్తి చేశారు.జిఎం తో పాటు డివైసిఎంఓ డాక్టర్ అంబిక, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడ్డి ఏరియా హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నోట్ బుక్స్ బ్యాగులు పంపిణీ

## నోట్బుక్స్ బ్యాగులు పంపిణీ చేసిన శివగల లావణ్య జగన్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మంకల్ గ్రామంలో.. ఉన్నటువంటి ప్రైమరీ స్కూల్లో బిఆర్ఎస్పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళ విభాగం జనరల్ సెక్రటరీ శివగల లావణ్య జగన్ విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్కులు మరియు బ్యాగులు పంపిణీ చేసిన అనంతరం చిన్నారులతో అక్షరాలు రాయించడం మరియు తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన ప్రభుత్వం చే నియమించబడ్డ మంచి టీచర్లతో విద్య బోధన అందించడం జరుగుతుంది కాబట్టి మీ పిల్లలని తప్పనిసరి స్కూలుకు పంపాల్సిందిగా శివగల లావణ్య జగన్ తల్లిదండ్రులకు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు టీచర్లు పాల్గొనడం జరిగింది

# ప్రజా వైద్యం కోసం పేట ప్రజల పోరాటం

## పేటలో బీజేపీ భారీ నిరసన ర్యాలీ....



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 13 :** నారాయణపేట జిల్లా ప్రజల వైద్యం కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 24 గంటల నిరవదిక నిరాహార దీక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నాడు చేపట్టారు. ఈ నిరసన ర్యాలీ కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు నామాజీ నామాజీ మాట్లాడుతూ పేటలో ఏరియా ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య చికిత్స నిమిత్తం కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్సు, అంబులెన్స్ ఉచిత సౌకర్యాలు ఉండాలని ఆయన కోరారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రజలకు అవసరమయ్యే వంద పడకల ఆసుపత్రిని నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి జిల్లా స్థాయి మండల స్థాయి గ్రామస్థాయి కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరు కావడం జరిగింది.

# రాజన్న దర్శించుకున్న నూతన ఆలయ ఇంచార్జి

## బదిలీపై వెళ్లిన కె. వినోద్ రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** రాజన్న ఆలయ ఈఓ కె వినోద్ రెడ్డి ని బదిలీ చేసిన నేపథ్యంలో వేములవాడ ఆర్ డి ఓ గా విధులు నిర్వహిస్తున్న రాధభాయ్ ని రాజన్న ఆలయ ఇంచార్జి ఈఓ గా ప్రభుత్వం నియమించిన నేపథ్యంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్వామి వారిని దర్శించుకుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వాచనం చేసినారు. ఆలయ ఏ ఈ ఓ బి.శ్రీనివాస్ ఆర్ డిఓ రాధభాయ్ కి శేషవస్త్రం అందజేసి లడ్డు ప్రసాదం ఇచ్చారు.కాగా, రాజన్న ఆలయ ఈవోగా విధులు నిర్వర్తించి దేవాదాయ శాఖ రాష్ట్ర కార్యాలయంలో మల్టీ జోన్ 2 డీసీగా బదిలీపై వెళ్లిన కె. వినోద్ రెడ్డి కూడా తన కుటుంబ సభ్యులతో కలిసి రాజన్నను దర్శించుకున్నారు. స్వామివారి కల్యాణ మండపంలో అర్చకులు వారికి వేదోక్త ఆశీర్వాదం ఇవ్వగా, డీఈ రాంకిషన్ రావు, మహిపాల్ రెడ్డి శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు.

# భూ నిర్వాసితులకు పరిహారం పంపిణీ



**నేటి సాక్షి ప్రతినిధి,వేములవాడ : ( కోక్కుల వంశీ ) :**వేములవాడ పట్టణంలో ఆలయ రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాల సముదాయంలో శ్రీమతి రాధాబాయి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ అధికారులు చెక్కులు పంపిణీ చేశారు వేములవాడలోని 40 మంది భూ నిర్వాసితులకు చెక్కులు అందజేశారు.కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
15
శనివారం
14 జూన్ 2025


# ప్రభుత్వానికి గులంగిరి చేస్తున్న సింగరేణి యాజమాన్యం

**కార్మికులను అవమాన పరుస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి గులంగిరి చేస్తున్న సింగరేణి యాజమాన్యం**




**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** సింగరేణి లో కార్మికులను, గుర్తింపు కార్మిక సంఘాన్ని అవమాన పరు- స్తూ సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి గులాంగిరి చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆరోపించారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... సింగరేణి లో ఏఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పలు డిమాండ్ లను యాజమాన్యం ముందు పెట్టడం జరిగిందని అందులో భాగంగా సింగరేణి కార్మికుల పిల్లలు సింగరేణి లో ఉన్న స్కూల్లో విద్యా సౌకర్యాలు బాగా లేదని, లక్షల రూపాయలు వెచ్చించి హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ నగరాల్లో ప్రైవేటు స్కూల్స్ లో చదివిస్తున్నారని, దీని వల్ల చిన్న పిల్లలు కుటుంబాలకు దూరంగా ఉ ంటున్నారని కార్మికులు మా దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఆలోచన మేరకు సింగరేణి యాజమాన్యం తో జరిగిన స్ట్రక్చర్ సమావేశం లో సిబిఎస్ఇ సిలబస్ ను సింగరేణి లో ప్రవేశ పెట్టాలని ఏఐటియుసి డిమాండ్ చేసిందని పేర్కొన్నారు. ఏఐటియుసి చేసిన డిమాండ్ యాజమాన్యం సింగరేణి లో రామగుండం, బెల్లంపల్లి రీజియన్ లలో సిబిఎస్ఇ సిలబస్ ను ప్రవేశపెడుతామని అంగీకరించి, దానికి సంబంధించిన అన్ని అనుమతులు యాజమాన్యం తీసుకోవడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా రామగుండం రీజియన్ పరిధిలోని సెక్టార్ త్రీ లో ఉన్న సింగరేణి స్కూల్ నందు శుక్రవారం సిబిఎస్ఇ సిలబస్ ను ప్రారంభించేందుకు యాజమాన్యం ఏర్పాట్లు చేసిందని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి యాజమాన్యం ప్రచురించిన ఆహ్వాన పత్రిక లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పేర్లు పైన పెట్టారని, కింద చిన్నగా సి అండ్ ఎండి, డైరెక్టర్ ల పేర్లు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల పేర్లు ముద్రించి కార్మికుల ను, గుర్తింపు సంఘాన్ని అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్న తీరు యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి గులాం గిరి చేస్తుందని ఆరోపించారు. సిబిఎస్ఇ సిలబస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం కు ఏం సంబంధం అని ప్రశ్నించారు, సింగరేణి సొమ్ము తో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అవసరం ఏమిటని యాజమాన్యాన్ని ప్రశ్నించారు. సింగరేణి లో ఉన్నతాధికారులు తమ స్వార్థం కోసం, పదవులు కాపాడు కునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కు ఊడిగం చేస్తూ సింగరేణి సంస్థ ను నష్టం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, అధికారులు తమ విధానాలను మానుకోవాలని, లేకుంటే కార్మికుల్లో వ్యతిరేకత ఏర్పడుతుందని హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, ఆర్జీ టూ కార్యదర్శి జీగురు రవిందర్, శ్రీరాంపూర్ బ్రాంచి కార్యదర్శి బాజిసైదా, నాయకులు రంగు శ్రీను, సిర్ర మల్లికార్జున్, కారంపూడి వెంకన్న, ఆకునూరి శంకరయ్య, సూర్య, దాసరి శ్రీనివాస్, బలుసు రవి, ఎం.ఎ.గౌస్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి**



**నేటి సాక్షి, నారాయణపేట,జూన్ 13 :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతున్నాయని ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు బేస్మెంట్ లపై భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హౌ సింగ్ డిఈ శంకర్ ,చిట్టెం మాధవరెడ్డి లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు, షూస్ పుస్తకాలు పంపిణీ



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** రామచంద్రపురం మండలం సొరకా యలపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు కూటమి ప్రభుత్వం ప్రారంభించిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ ను విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,రాత పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజు నుంచే యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశామని తెలిపారు. ఒక పక్క సంక్షేమం..మరో వైపు అభివృద్ధి గాడిన పెడుతూ తల్లికి వందనం పథకం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారన్నారు. ఒకే కుటుంబం లో ఎంత మంది పిల్లలు చదువుతున్న అందరికీ తల్లుల ఖాతాలో 13 వేలు రూపాయిలు జమ అయిందని ఆయన తెలియజేశారు. ఈ ఆర్థిక సహాయంతో విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధికి నగదు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు హరి శంకర్,పూర్వ విద్యార్థులు చెంగయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ చంద్రబాబు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గా ఆదిమల్ల యల్లయ్య ఎంపిక



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూన్ 13:** తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నిడమనూరు గ్రామానికి చెందిన ఆదిమల్ల య ల్లయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక మిర్యాలగూడలోని ఉద్యమ కళాకారుల సంఘం కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ కళాకారులు రాష్ట్ర నాయకులు సైదులు కాటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో రేయనక పగలనకా పాల్గొని అహర్నిశలు కష్టపడి తెలంగాణ ఉద్యమంలో ముందుకు సాగడం జరిగిందని కొంతమంది కళాకారులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు లభించి అనేకమంది అసలైన కళాకారులు ఉద్యోగం రాక నిరాశ ని స్పృహలో ఉన్నారని ఈనాడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉద్యమ కళాకారులను గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు ఆర్. శ్రీనివాస్, నల్ల శ్రీనివాస్, కందుకూరి సుదర్శన్ కోటేష్, ఎస్ సత్యనారాయణ, వేణు, కే సైదులు,లత, విజయ తదితరులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన చిన్నారి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** బెంగళూరు సమీపంలోని ఒసు కోట వద్ద గురువారం రాత్రి జరిగిన బస్సు ప్రమాదంలో తిమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన ఒంటెల హరిబాబు కుమార్తెలు ప్రణతి ఐదు సంవత్సరాలు మృతి చెందగా రెండవ కుమార్తె కామక్షికి తీవ్ర గాయాలయ్యాయి. దీనితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికులు వివరాల మేరకు ఒంటెల హరిబాబు బెంగళూరులో ఆర్మీలో ఉద్యోగం చేస్తున్నాడు అక్కడే నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో మంగళవారం జరిగిన కుంభాలు స్వగ్రామానికి వచ్చారు. గంగమ్మకు కుంభాలు కార్యక్రమం ముగించుకుని గురువారం రాత్రి హరిబాబు భార్య రోహిణి తమ ముగ్గురు పిల్లలతో కలిసి తిరిగి బెంగళూరుకి బయలుదేరారు హొస్కోట వద్ద బస్సును టిప్పర్ ఢీకొనడంతో చిన్న కుమార్తె ప్రణతి అక్కడికక్కడే మృతి చెందగా పెద్ద కుమార్తె కామక్షికి తీవ్ర గాయాలు తగలడంతో కుటుంబ సభ్యులు, బంధువులు స్నేహితులు రోదనలు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# పొన్నగుట్ట మల్లికార్జున డైరీ ప్రారంభోత్సవం

**పాల్గొన్న ఉదయ్ భాస్కర్నాబార్డ్ జనరల్ మేనేజర్**



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలోని రాజారాంపలి గ్రామంలోని పొన్నగుట్ట మల్లికార్జున స్వామి డైరీ ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ నాబార్డ్ తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ ఉ దయ భాస్కర్ పొన్నగుట్ట డైరీ పాలకేంద్రను ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా నాబార్డ్ సీజీఎం ఉదయ భాస్కర్ మాట్లాడుతూ రైతులు సమిష్టి కృషితో ఏ పని చేసినా అది సద్వినియోగం అవుతుందని తెలిపారు పొన్నగుట్ట ఏపీఓలో 641 మంది సభ్యులు సభ్యత్వాలను తీసుకోవడం జరిగింది ప్రతి ఒక్క సభ్యుడు 2000 రూపాయల చొప్పున వాటాధనాన్ని చెల్లించడం జరిగింది ఈ చెల్లించిన వాటాధనంతో పొన్నగుట్ట డైరీ ఎపిఒ వారు పాల సేకరణ కేంద్రం ను మరియు దాన కేంద్రంను దీనితోపాటు రైతులకు విస్తృతమైన సేవలు అందించడం కోసం ఇన్పుట్ షాప్ ఏర్పాటు చేయడం జరిగింది అలాగే ఈ 12 లక్షల 82 వేల రూపాయలకు సమానమైన ఈక్విటీ గ్రాంటును నాబార్డు ద్వారా బిజినెస్ డెవలప్మెంట్ అసిస్టెన్స్ కొరకు వ్యాపార అభివృద్ధి కొరకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈరోజు సుమారు 70 మందితో పాల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ఈ పాలసేకరణ కేంద్రంలో 641 మంది కూడా రానున్న రోజుల్లో పాలను పోయడం జరుగుతుంది ఈ పోషణ పాలతో విలువ ఆధారిత ఉత్పత్తులుగా తయారుచేసి పొన్నగుట్ట మల్లికార్జున స్వామి డైరీ బ్రాండింగ్ పేరుమీద మార్కెటింగ్ చేయడం జరుగుతుంది అలాగే వాటి విలువ ఆధారిత ఉత్పత్తులు పాలు పెరుగు నెయ్యి పన్నీరు లస్సి వీటితోపాటు ప్యాకింగ్ మిషన్ బల్క్ కూలింగ్ సెంటర్ ను మరియు కోల్డ్ స్టోరేజ్ ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది వీటికి సంబంధించిన పిఎం ఎఫ్ఎంఈ సబ్సిడీ స్కీములను ఎపిఒ ఉ పయోగించుకోవాలని సూచించారు అలాగే పశువుల దాన కొరకు డిఎంఆర్ టోటల్ మిక్చర్ కలిగిన శైలెజు మొదలైన దానాలు నాబార్డ్ జనరల్ మేనేజర్ గణపతి మాట్లాడుతూ ఏపీవో ద్వారా కూడా ఎపిఒ బిజినెస్ ఫ్యూచర్ ప్లాన్లు టిఎంఆర్ మిక్సర్ ప్లాంట్ మరియు ప్యాకరైజ్ ప్యాకేజింగ్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని ఆదాయాన్ని పెంచుకోవాలని తెలిపారు మరియు పొందుపరచడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎంలు ఎస్ జయ ప్రకాష్ ఎం దిలీప్ చంద్ర వీరితోపాటు ఎపిఒ చైర్మన్ మల్లేశం మరియు డైరెక్టర్లు మరియు ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ప్రమోషన్ ఇన్స్టిట్యూషన్ సీఈవో సంపత్ కుమార్ జనవికాస కోఆర్డినేటర్ రాజు మరియు వాటర్ కూడా ఎపిఒ సీఈఓ రమ్య పొన్నగుట్ట పిఒ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు

# ఖనిలో సీఎం పీఎఫ్ జాయింట్ వర్క్ షాప్



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్):** రామగుండం ఏరియా-1 సమావేశ హాల్ నందు ఆర్జీ 1,2,3 ఏరియాలకు సంబంధించిన "సిఎంపిఎఫ్ జాయింట్ వర్క్ షాప్" మీటింగ్ నిర్వహించటం జరిగింది. ప్రావిడెంట్ ఫండ్ & పెన్షన్ సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సమీక్ష సమావేశం నిర్వహించటం జరిగింది. ఇట్టి సమీక్ష సమావేశం నిర్వహించటం జరిగింది. ఇట్టి సమీక్షా సమావేశంలో రీజియనల్ కమిషనర్ సిఎంపిఎఫ్, గోదావరిఖని శ్రీ హరి పచౌరి రీజియనల్ కమిషనర్ సిఎంపిఎఫ్ గోవర్ధన్. ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. ఈ సమావేశంలో ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ & పెన్షన్ సంబంధించిన సమస్యల పరిష్కార మార్గం, పెన్షన్ చెల్లింపు, పెన్షన్ సెటిల్మెంట్ పెన్షన్ సవరణ, ప్రావిడెంట్ ఫండ్ ఉద్యోగుల పెన్షన్ తదితర విషయాల గురించి రీజియనల్ కమిషనర్ సిఎంపిఎఫ్, గోదావరిఖని వివరించటం జరిగింది. ఎస్.ఓ.టు జిఎం మాట్లాడుతూ... ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం ప్రావిడెంట్ ఫండ్ & పెన్షన్ నిధి అందటంలో ఆలస్యం కాకుండా చూడాలని, పదవీ విరమణ అయిన వెంటనే సిఎంపిఎఫ్ నిధి ఉద్యోగికి త్వరిత గతిన అందేలా చూడాలని అన్నారు. పెండింగ్ సమస్యలను త్వరిత పరిష్కారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంత రావు, ఫిరోజ్ ఖాన్, రవీందర్ గనుల సంక్షేమ అధికారులు, క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి హై స్కూల్ సెక్టర్ 2 సందర్శించిన జీఎం గుండా శ్రీనివాస్



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్):** సింగరేణి ఎడ్యుకేషనల్ సెక్రటరీ, జీఎం ఎడ్యుకేషన్ (కార్పొరేట్) శ్రీ గుండా శ్రీనివాస్ శుక్రవారం సింగరేణి హైస్కూల్ సెక్టార్-2, పాఠశాలను సందర్శించారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైన సందర్భంగా ఉపాధ్యాయులను కలిసి పదవతరగతిలో మంచి మార్కులు సాధించినందుకులకు అభినందించారు. ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి వారి యొక్క సమస్యలను మరియు స్కూల్ కు కావలసిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జీఎం ఎడ్యుకేషన్ (కార్పొరేట్) గుండా శ్రీనివాస్, మాట్లాడుతూ... సింగరేణి పాఠశాలల ప్రగతి కోసం సంస్థ సి.ఎం.డి.ఎన్. బలరాం ఐ.ఆర్.ఎస్ చేస్తున్న కృషిని అభినందించారు. సింగరేణి పాఠశాలల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందంటూ. ఈ విషయాన్ని తన హృదయపు లోతుల్లో నుండి చెపుతున్నానంటూ కొనియాడారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కరస్పాండెంట్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ %డ% పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యాసంవత్సర మంచి ఫలితాలు సాధించాలని దానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి కుడా ఒక లక్ష్యం పెట్టుకొని లక్ష్య సాధనకోసం అహర్నిశలు కష్ట పడాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సంతోష్ సి.సి.సి పాఠశాలలో అందించిన సేవలకు అభినందిస్తూ ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
14 జూన్ 2025


# మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలలో జిడిపి 4వ స్థానం

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో మహేశ్వరం మండల అధ్యక్షులు టి యాదిష్ అధ్యక్షతన మండల కార్యశాల 13 జూన్ 25 శుక్రవారం రోజున పెద్దపులి నాగారం గ్రామంలో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కన్వీనర్ బిజెపి మండల మహేశ్వరం ఇంచార్జ్ బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ... భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి అయినందున దేశంలో మేకింగ్ ఇండియా స్వచ్ఛభారత్ రైతులకు పేదలకు గ్రామ పంచాయతీ లకు నిధులు అందించడమే కాకుండా మన భారతదేశాన్ని ప్రపంచ అగ్రదేశాలలోనే జిడిపి 11వ స్థానం నుంచి 4వ స్థానానికి తేవడం జరిగింది మరో రెండు మూడు సంవత్సరాలలో అగ్రరాజంగా మన భారతదేశం అంటూ రైతులకు ఎరువులు ఈ కార్యక్రమంలో భాగంగా.. ముక్క నరసింహ రెడ్డి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు, పాపయ్య గౌడ్ బిజే కెఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే జంగయ్య యాదవ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎం సుదర్శన్ రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన



కార్యదర్శి, అనంతయ్య గౌడ్ బిజెపి చేవెళ్ల సహా కన్వీనర్, యాదయ్య గౌడ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, మాధవాచారి బిజెపి జిల్లా కౌసిల్ నెంబర్, కుండే వెంకటేష్ బీజేవైఎం పార్లమెంట్ కన్వీనర్, కుండే కుమార్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, సుదర్శన్ యాదవ్ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, దేశ నాయక్ రాష్ట్ర నాయకులు బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# ఏపీలో శాంతిభద్రతలు దిగజారాయి

## తిరుపతి ఎంపీ గురుమూర్తి

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** కూటమి ప్రభుత్వం ఏర్పడింది మొదలు రాష్ట్రంలో శాంతిభద్రతలు దిగజారాయని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మండిపడ్డారు. అనంతపురం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులపై టిడిపి నేతలు అత్యాచారానికి పాల్పడ్డ ఘటన గూర్చి అరకు ఎంపీ గుమ్మా తనూజ రాణితో కలిసి ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేశారు. అత్యాచారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ ని కోరినట్లు ఎంపీ తెలిపారు. రాష్ట్రంలో అరాచకపాలన కొనసాగుతుందని, వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు, సాక్షి జర్నలిస్ట్ లపై పోలీసు వ్యవస్థని కేంద్రీకరించడం వలన నిఘా కొరవడి రాష్ట్రంలో అరాచకాశక్తులు పెట్రేగి పోయారని మహిళల పై, బాలికలపై అత్యాచారాలు పెరిగాయని విచారం వ్యక్తం చేశారు. ఇటీవల సత్యసాయి, ఆనంతపురం జిల్లాలలో జరిగిన అత్యాచార ఘటనల గూర్చి ప్రస్థావిస్తూ కూటమి అరాచకాలను ఎండగట్టారు. ఈ ఘటనల గూర్చి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున జాతీయ మహిళా కమిషన్, జాతీయ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేశామని తెలిపారు.



ఇంతక మునుపు ఫిర్యాదు అయిన హరికృష్ణ పై దాడి పై జాతీయ మానవ హక్కుల సంఘం స్పందించి రెండు వారాలలో నివేదిక పంపాలని ఏపీ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఎన్ని కేసులు పెట్టిన ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామన్నారు.

# ప్రభుత్వ భూములను పరిశీలించిన ఆర్ డి ఓ

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :**65 డివిజన్ ఎల్లాపూర్ లో గల ప్రభుత్వ భూములు సర్వే నంబర్ 246 లో గల చేపల ఉత్పత్తి కేంద్రానికి సంబంధించిన గోదాం కలిగిరి బంగ్లా హౌస్ లు చేపల బావి దీనికి సంబంధించి మండ రాజయ్య జెసిబి లతో కూల్చిన శిధిలాలను గ్రామ-స్తులు పూర్తి స్థాయిలో వివరించారు మరియు 316 అంగడి స్థలంలో గల పశు వైద్యశాల డాక్టర్ శారద ఆర్డీవో వివరాలు తెలుసుకొని అంగడి స్థలం పరిశీలించడం జరిగింది పూర్తి వివరాలను మండల సర్వేయర్ సుజాత యం ఆర్ ఐ ఫజిల్ సర్వే వివరాలు తెలియ జేయాలని ఆర్డీవో ఆదేశించారు. త్వరలోనే హద్దులు నిర్ణయిస్తామని పేర్కొన్నారు ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా గ్రామ-స్తులతో పాటు అధికారులు కూడా పని చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ పరిశీలనలో గ్రామస్తులు అన్ని పార్టీల సంఘాల నాయకులు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ సిపిఐ నాయకులు మోతి లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నేదునూరి సునీల్ భాష



బోయిన కుమారస్వామి బన్నీ బిజెపి నాయకులు గోపన బొయిన రవీందర్ బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు దోమల శ్రీనివాస్ అంబేద్కర్ సంఘ నాయకులు రేణు కుంట్ల చిరంజీవి వీరబోయిన తిరుపతి గోపరాజు కుమార్ స్వామి మహిళ నాయకులు పాల్గొన్నారు.

# పలువురి గుర్తింపు పత్రాలతో మోసాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్




- **అమాయక ప్రజలే అతని పెట్టుబడి**
- **10 లక్షల విలువ చేసే పది ద్విచక్ర వాహనాల స్వాధీనం**

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** సులభంగా డబ్బు సంపాదించాలని ఉద్దేశంతో పలువురు తెలిసిన అమాయక ప్రజల గుర్తింపు పత్రాలతో మోసాలకు పాల్పడ్డ వ్యక్తిని అరెస్టు చేసిన ఘటన శుక్రవారం మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలలోకెళితే నగరంలోని కొత్తవాడ ప్రాంతానికి బిట్ల సందీప్ (30) కొంత కాలం క్రితం రెడీమేడ్ వస్త్ర దుకాణం తెరిచాడు. అది సరిగా నడవక పోవడంతో ఎలాగైనా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో తనకు తెలిసిన అమాయక ప్రజల నుండి వారి యొక్క ఆధార్ కార్డ్ లు, పాన్ కార్డ్ లు తీసుకొని షో రూమ్ లో కొత్త ద్విచక్ర వాహనం కొంటున్నాను దానికి సాక్ష్యం గురించి మీ గుర్తింపు పత్రాలు అవసరం అని చెప్పేవాడు. ఇలా పలువురి వద్ద నుండి ఆధార్ కార్డ్ లు, పాన్ కార్డ్ లు సేకరించి ఆటో మొబైల్ షో రూమ్ ల నుండి వారి పేర్లపై పది కొత్త హెూండా యాక్టివా వాహనాలను వివిధ ఫైనాన్స్ కంపెనీల ద్వారా తీసుకొన్నాడు. ఆధార్ కార్డ్ లు ఇచ్చిన వారికి వారి పేరుపై ఫైనాన్స్ తీసుకున్న విషయం చెప్పకుండా అట్టి వాహనాలను సదరు బిట్ల సందీప్ కొంతమందికి ఇట్టి వాహనాలు దసరా ఆఫర్ కి చెందినవని, దళిత బందు కి చెందినవని, ఈ ఆఫర్ ల గురించి షో రూమ్ వారికి మాత్రమే తెలుసంటూ అమ్మేవాడు. ఇలా అట్టి పది వాహనాలను కొంతమంది దగ్గర రూ.70 వేలు తీసుకొని ఒక్కొక్క వాహనాన్ని అమ్మి రిజిస్ట్రేషన్ కూడా చేపిస్తానని మోసపూరిత మాటలు చెప్పేవాడు. తీసుకున్న వాహనాలకు నెలవారి వాయిదాలు కట్టక పోవడంతో ఫైనాన్స్ కంపెనీ వాహనాల యొక్క రిజిస్ట్రేషన్ దారులకు మెసేజ్ లు పంపగా ఇట్టి విషయం బహిర్గతం అయినది. దీంతో మోసపోయిన బాధితులు మట్వాడ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. విచారణ చేసిన పోలీసులు నిందితుణ్ణి అరెస్ట్ చేసి అట్టి పది వాహనాలను సీజ్ చేయనైనది. అందులో తొమ్మిది ఆక్టివా వాహనాలు, ఒక టీవీఎస్ జూపిటర్ వాహనం కలదు. వీటి విలువ పది లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. కేసును చేదించిన మట్వాడ పోలీసులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, డీసీపీ సలీమా, వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ అభినందించారు.

## వడ్లూరులో కేంద్ర బృందం సందర్శన



**నేటి సాక్షి, బెజ్జంకి:** ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన పథకంలో భాగంగా మిడ్ మానేరు కుడికాలువ, ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ పనుల పురోగతిని పరిశీలించేందుకు కేంద్ర బృందం శుక్రవారం బెజ్జంకి మండలంలోని వడ్లూరు గ్రామాన్ని సందర్శించారు.ఈ బృందంలో సిడబ్ల్యూసి ఈఈ ధీరజ్ సింగల్, గ్రౌండ్ వాటర్ బోర్డు సైంటిస్ట్ ఎం. సుధీర్ కుమార్ ఉన్నారు. జిల్లాలోని నీటి వనరుల వాడకంపై సమీక్షించడంతో పాటు పంట కాలం ముందు శాశ్వత పరిష్కారాలపై చర్చించారు. సిద్దిపేట జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ సుమతి దేవి, హుస్నాబాద్ డివిజనల్ అధికారి రామమూర్తి, తహసీల్దార్ చంద్రశేఖర్,మండల గిర్ధవర్, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :**హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ స్నేహ శబరీష్ భద్రకాళి అమ్మవారిని శుక్రవారం దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శనం చేసుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు, వేద పండితులు ఆశీర్వచనాలను అందించారు

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి




**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూన్ 13 :**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి పథకం రాష్ట్రంలోని రైతులందరి కష్టాలు తీర్చడానికి పనిచేస్తుందని, ధరణిలో ఉన్నటువంటి సమస్యలన్నింటికీ పరిష్కారం భూభారతి చట్టంలో లభిస్తుందని నలగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ పోలగాని వెంకటేష్ గౌడ్ అన్నారు శుక్రవారం మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామంలో భూభారతి రెవిన్యూ సదస్సు లో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చల్ల రాముల యాదవ్ కాంగ్రెస్ నాయకులు రాగిరెడ్డి ఉపేందర్ రెడ్డి రాగిరెడ్డి మోహన్ రెడ్డి ఏర్పుల వెంకన్న రెవెన్యూ డిపార్ట్మెంట్ గ్రామ రైతులు పాల్గొన్నారు

## విద్యుత్ సరఫరా నిలిపివేత

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :**హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం చింతగట్టు, జయగిరి, నాగారం, ముచ్చర్ల, ప్రాంతాలలో సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతున్నందున వినియోగదారులు సహకరించాలని ఏ డీ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## భూ భారతిలో ఏండ్ల నాటి సమస్య.

**నేటి సాక్షి, కోటపల్లి :**కోటపల్లి మండల సర్వాయిపేట గ్రామ రైతుల ఆవేదన గత యాభై ఏళ్లుగా ఎదురుచూస్తున్న భూమి సమస్య దాదాపు మూడు వందల ఎకరాలు భూభారతి లో పరిష్కారం కొరకు గ్రామ ప్రజలందరూ గ్రామసభలో రెవెన్యూ శాఖ వారికి దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఇంతవరకు రైతు బంధు రైతు బీమా రాలేదు బ్యాంకులో లోను కాస్తు లో ఉండి 2018 వరకు 2019 వరకు తీసుకున్నారు 2020 సంవత్సరం నుండి ఆ లోను కూడా ఇవ్వడం లేదు ఆ లోన్లకు వడ్డీలు కట్టి రెన్యువల్ చేసుకునే అవకాశం లేక నానా అవస్థలు పడుతున్న సర్వాయిపేట రైతుల గోస ఈ భూభారతిలో తీరేనా కోటపల్లి మండల తహసిల్దార్ తీర్పు రైతులకు అనుకూలంగా ఇచ్చిన ఆర్డీవో కోర్టులో ఉండగా అప్పటి గవర్నమెంటు ధరణి నీ తెచ్చుట వలన ఆర్డీవో కోర్టులో తీర్పు ఇయ్యలేక అప్పటి కలెక్టర్ గారి ట్రిబ్యునల్ కు రావడం జరిగింది. నా దగ్గరికి ఈ భూమి సమస్య వచ్చే వరకు లేట్ అయింది నేను ఏమి చేయలేను హైకోర్టుకు వెళ్లాలని సూచించిన అప్పటి కలెక్టర్ రైతుల వద్ద డబ్బులు లేక హైకోర్టుకు వెళ్లలేక సమస్య పరిష్కారం గాక మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూభారతిలో నైనా సర్వాయిపేట రైతుల కష్టాలు తీరుతాయని గంపెడాశతో ఈరోజు ప్రజలందరూ కలిసి దరఖాస్తు చేశారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్, ఆర్డిఓ కి ఈ సమస్యపై స్పష్టమైన అవగాహన ఉన్నందున పరిష్కారమైతదని, తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు.